# విషయ సూచిక


సంపాదకీయం 1

పవిత్ర ఖుర్ఆన్ 2

హదీస్ 4

ఉపదేశములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 5

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రసంగం. 7

ఉహద్ యుద్ధము: హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) పుస్తకము నబీయోంక సర్దార్‌ను అనుసరించి 14

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత. 18
జల్సా సాలాన ఉసన్యాసం :
ఉపన్యాసకులు గౌరవనీయులైన ముహమ్మద్ ఇనాం ఘోరి గారు. నాజీర్ ఆలా అమీర్ మఖామి ఖాదిమాన్.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్ట సుగుణాలు. 24
హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగాల ఆధారముగా.


**అల్లాహ్, అతని దూతలు దైవ ప్రవక్తను దీవిస్తున్నారు. (కావున) ఓ విశ్వాసులారా! మీరు కూడ అతను శాంతి, సౌభాగ్యములతో వర్ధిల్లాలి అని (దైవాన్ని) ప్రార్థించండి.**

అందరిలో అత్యున్నతుడు, సర్వ మానవాళికి శ్రేష్టుడు, అందరి కన్న ఉత్తముడైన దైవ జ్ఞానినని మనము పొందితిమి. వారి నామమే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం. అల్లాహ్, అతని దూతలు దైవ ప్రవక్తను దీవిస్తున్నారు. (కావున) ఓ విశ్వాసులారా! మీరు కూడ అతను శాంతి, సౌభాగ్యములతో వర్ధిల్లాలి అని (దైవాన్ని) ప్రార్థించండి. పవిత్ర ఖుర్ఆన్ విపులీకరించి వివరించని జాతుల ప్రముఖుల చర్చను వీడి కేవలం పవిత్ర ఖుర్ఆన్‌లో చర్చించబడిన ప్రవక్తలను గూర్చి వేేము అభిప్రాయములను తెల్పుచున్నాము. అనగా హజ్రత్ మూసా, హజ్రత్ దావూద్, హజ్రత్ ఈసా అలైహిస్సలాతు వస్సలాం మరియు ఇతర ప్రవక్తలు. నేను అల్లాహ్ ప్రమాణా పూర్తిగా తెల్పునది ఏమనగా:- ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రపంచములో ఆవిర్భవించనిచో మరియు పవిత్ర ఖుర్ఆన్ అవతరించనిచో ఏ శుభములను మేము తిలకించితిమో వాటిని మేము స్వయముగా తిలకించలేక పోవుదుము. అంతేగాకా గతించిన ప్రవక్తల సత్యము కూడ మనపై సందేహస్పదముగానే యుండేది. ఎందులకనగా కేవలం కథనాల ఆధారముగా వారి యదార్థము తెలియదు. అంతేగాకా ఆ కథనాలన్నియు కల్పితములై యుండవచ్చును. అదే విధముగా వారికి సంబంధించిన మహిమలన్నియు అతిశయోక్తులై ఉండవచ్చును. ఎందులకనగా వాటి ఆనవాళ్ళు నేడు లభించుట లేదు. అంతేగాకా ప్రాచీన గ్రంథముల నుండి అల్లాహ్ చిరునామ కూడ లభించుట లేదు. అదే విధముగా అల్లాహ్ తాలా మానవులతో సంభాషించునను విషయం ఖచ్చితముగా నిర్థారించుకోకుంటిమి. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆవిర్భావంతో ఆ కథనాలన్నియు యదార్థ రూపమును దాల్చినవి. కావున నేడు అల్లాహ్ సంభాషణ అనగానేమి?, అల్లావ్ సంకేతములు ఏ విధముగా బహిర్గతమగును?, దుఆలు ఏ విధముగా స్వీకరించబడుతాయి? అను విషయాలను మేము మాటల ద్వారనే గాకా స్వీయ అనుభవముతో బాగుగా తెలుసుకొంటిమి. మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని అనుసరించడం వలనే ఈ విషయములను తెలుసుకుంటిమి. అంతేగాకా ఇతర జాతుల వారు కథనాలుగా పేర్కొనువాటిని మేము పరీక్షించితిమి. మొత్తమునకు మేము అల్లాహ్‌ను తలపించు ఒక దూత దరి చేరితిమి. ఒకరు ఇట్లు వ్రాసిరి:

ముహమ్మదే అరబి ఇరులోకములకు చక్రవర్తి!
వారి లోకమునకు ద్వారపాలకులుగా దైవదూతలుండిరి!!
వారిని దైవమని సంభోదించలేము గాని!
వారి స్వరూపములో దైవరూపమున్నదని సంభోదించగలము !!

దేహములకు సూర్యుని వలే, సజ్జనుల జీవనములకు కాంతిని ప్రసాదించే మహా ప్రవక్త అనుసరణ భాగ్యము మనకు నొసంగిన అల్లాహ్‌కు ఏ వచనములతో మనము కృతజ్ఞతలు తెలుపగలము. వారు అంధాకారములో ప్రత్యక్షమై తమ కాంతి కిరణాలతో ప్రపంచమును ప్రకాశింపజేసిరి. అరబ్బు ప్రాంతము నుండి విగ్రహారధనను వైదొలగించు నంత వరకు వారు (స) అలసి పోలేదు, విసిగి పోలేదు. తమ సత్యమునకు తామే ఒక ప్రమాణికం. ఒక స్వచ్ఛమైన, నిర్మలమైన నది మలిన వస్త్రములను శుభ్రపర్చినట్లు వారి సత్య అనుసరణ మానవునిని పరిశుద్ధ పరుచును. నిర్మల హృదయంతో మా వద్దకు వచ్చిన వారిలో ఈ కాంతిని తిలకించనిదెవరు?, సదుద్దేశముతో ఈ ద్వారమును తట్టిన వారిలో వారి కొరకు ఈ ద్వారము తెరువబడని వారెవ్వరు?. కాని విచారము! మానవులందరు నీచమైన జీవితమును ఆకాంక్షించే వారే తప్ప తమలో ఈ కాంతిని లీనం చేసుకోవాలని ఎవరు కోరుకోవడం లేదు. (చశ్మయే మాఅరిఫత్, రూహానీ ఖజాయిన్ సంపుటి 23, పుట 301-303)

"నన్ను తిరస్కరించడం, నన్ను తిరస్కరించినట్లు కాదు. నిజానికి అది అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించినట్లగుదురు. ఎందుకనగా నన్ను తిరస్కరించు వారు నాన్ను తిరస్కరించుటకు ముందుగా మఅజల్లాహ్ అల్లాహ్‌ను అసత్యడని బావించినట్లగును. (సమాప్తం).

ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థానం ప్రవక్తలందరి స్థానం కంటే ఉన్నతమైనది అనునదే ఖత్మేనబువ్వత్ యొక్క అర్థం. హుజూర్ (స) ధృవీకరణ లేకుండా, వారి బోధనల సాక్ష్యము లేకుండా ఏ వ్యక్తి కూడ ప్రవక్తృత్వము, సిద్ధత్వపు స్థాయిలకు చేరుకోలేడు. **(పవిత్ర ఖుర్ఆన్ వెలుగులో.....)**

★ وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوْلٌ ۚ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِ الرُّسُلُ ؕ اَفَاۡئِنْ مَّاتَ اَوْ قُتِلَ انْقَلَبْتُمْ عَلٰٓى اَعْقَابِكُمْ ؕ وَمَنْ يَّنْقَلِبْ عَلٰى عَقِبَيْهِ فَلَنْ يَّضُرَّ اللّٰهَ شَيْـًٔا ؕ وَسَيَجْزِى اللّٰهُ الشّٰكِرِيْنَ ○ (آل عمران:145)

**అనువాదం:** ముహమ్మద్ కేవలం ఒక ప్రవక్త. నిశ్చయముగా ప్రవక్తలందరు అతని కంటే పూర్వమే మరణించిరి. అతడు మరణించినను లేక నిహతుడైనను మీరు మీ కాలికి బుద్ధి చెప్పి వెనకకు మరలుదురా? వెనకకు మరలినవాడు అల్లాహ్‌కు ఎన్నడునూ ఎట్టి నష్టము కలిగించలేడు. కృతజ్ఞతా బద్ధులైన వారికి అల్లాహ్ నిశ్చయముగా తగిన ప్రతి ఫలమును ప్రసాదించును.

(ఆలే ఇమ్రాన్:145)

**సయ్యిదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మాహుల్లాహు తాలా ఇలా పేర్కొనిరి:** " ఈ సూక్తిలో హజ్రత్ ఈసా అలైహిస్సలాం మరణించారని ఖచ్చితముగా ప్రకటించడం జరిగింది. ఈ సూక్తిలో తెలుపబడిన దేమనగా ముహమ్మద్ (స) కూడ అల్లాహ్ సందేశహరులు. సందేశహరులను మించి మరేమి కారు. హుజూర్ (స) కంటే పూర్వము ఉన్న ప్రవక్తలందరు మరణించారు. خَلَا అనే పదం ఎవరిని గూర్చైన పరిపూర్ణముగా తెలుపుచున్నచో దాని అర్థం ప్రయాణికుల వలే వారు వెళ్ళిపోయారని కాకుండా శాశ్వతముగా వెళ్ళిపోయారని అర్థం. అనగా మరణించడం. కావున ఒకవేళ ఈసా అలైహిస్సలాంను అల్లాహ్ ప్రవక్తగా స్వీకరించినచో వారు తప్పకుండా మరణించారనే విషయాన్ని కూడ స్వీకరించవలెను. **(తర్జుమతుల్ ఖుర్ఆన్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ హుర్రాబెహ్ (రహ్మ) పుట 108, ఎడిషన్ ఖాదియాన్ 2014)**

★ مَا كَانَ مُحَمَّدٌ اَبَآ اَحَدٍ مِّنْ رِّجَالِكُمْ وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ ؕ (الاحزاب:41)

**అనువాదం:** " ముహమ్మద్ మీ (వలెనున్న) పురుషులలో ఎవరికి తండ్రి కాడు. అతడు అల్లాహ్ ప్రవక్త, సందేశహరుల నందరిని ధృవ పరచునట్టి వాడు. (అల్ అహ్‌జాబ్: 41).

**సయ్యిదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెల్పిరి:** '' مَا كَانَ مُحَمَّدٌ اَبَآ اَحَدٍ అనే పదాలు పవిత్ర ఖుర్ఆన్‌లో గలవు. అరబి భాష వ్యాకారణం ప్రకారము كَانَ అనే పదం అవిచ్ఛిన్నత అర్థమునిచ్చును. కావున మేము ఈ సూక్తిని ఇస్తమ్‌రార్ (అవిచ్ఛిన్నత) ను అనుసరించి " ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఎవరికి (గతంలో ఏ పురుషునికి) తండ్రిగా లేరు, ప్రస్తుతం లేరు, రాబోవు కాలంలో కూడ ఉండరు." అని అనువాదం చేశాము."

**ప్రవక్తల ముద్ర (ధృవీకరణ) ను గూర్చి వారు (రజి) మరల ఇలా తెల్పిరి:** అనగా హుజూర్ (స) ధృవీకరణ లేకుండా, వారి బోధనల సాక్ష్యము లేకుండా ఏ వ్యక్తి కూడ ప్రవక్తృత్వము, సిద్ధత్వపు స్థాయిలకు చేరుకోలేడు. ప్రజలు ప్రవక్తృత్వపు ముద్రకు బదులు అంతిమ ప్రవక్త అనే అర్థమును వాడుకలోకి తెచ్చారు. అయినా కూడ మనం పేర్కొన్న స్థాయిలో ఎలాంటి మార్పు కలుగదు. ఎందుకనగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవదర్శన యాత్రను దృష్టియందుంచుకున్నచో ముసన్నిద్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మ) పేర్కొన్న ప్రకారం ప్రవక్తల స్థానవృక్షం ఈ విధముగా ఉండును.

| | | |
|---|---|---|
| దైవ లోకం | : | ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం. |
| 7వ ఆకాశం | : | హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం. |
| 6వ ఆకాశం | : | హజ్రత్ మూసా అలైహిస్సలాం. |
| 5వ ఆకాశం | : | హజ్రత్ హారూన్ అలైహిస్సలాం. |
| 4వ ఆకాశం | : | హజ్రత్ ఇద్రీస్ అలైహిస్సలాం. |
| 3వ ఆకాశం | : | హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలాం. |
| 2వ ఆకాశం | : | హజ్రత్ ఈసా మరియు హజ్రత్ యహయా అలైహి హుమాస్సలాం |
| 1వ ఆకాశం | : | హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం. |
| | | భూమండల వాసులు. |

ఈ పట్టికను పరిశీలించినచో భూమండలంపై ఒక వ్యక్తి నిలబడినచో అతని దృష్టి మొదట హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాంపై పడుతుంది. అందరి కంటే చివరిగా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై పడుతుంది. ఈ విధముగా అతడు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను అందరిలో చివరి ప్రవక్తగా భావించుకొనును. ఇవియే గాకుండా ఒకవేళ మనం " ఆదమ్ ఇంకా సృష్టించబడక ముందే నేను ఖాతమున్నబియ్యీన్‌ను" అనే హదీస్‌ను పరిగణలోకి తీసుకున్నను దాని ప్రకారం కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రవక్తృత్వ వృక్షంలో పై స్థానమే లభించును. కావున రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దైవ దర్శన యాత్రలో అందరి కంటే ఉన్నత స్థాయికి చేరుకున్నచో ముహమ్మద్ (స) స్థానం ప్రవక్తృత్వపు అంతిమ స్థానమనబడును. ఈ విధముగా కూడ మేము చేప్పిన అర్థం సరైనదగును. అనగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థానం ప్రవక్తలందరి స్థానం కంటే ఉన్నతమైనది అనునదే ఖత్మేనబువ్వత్ యొక్క అర్థం. (తఫ్సీరే సఘీర్ పుట 695).

★ اَلَّذِيْنَ كَفَرُوْا وَصَدُّوْا عَنْ سَبِيْلِ اللّٰهِ اَضَلَّ اَعْمَالَهُمْ ① وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَاٰمَنُوْا بِمَا نُزِّلَ عَلٰى مُحَمَّدٍ وَّهُوَ الْحَقُّ مِنْ رَّبِّهِمْ ۙ كَفَّرَ عَنْهُمْ سَيِّاٰتِهِمْ وَاَصْلَحَ بَالَهُمْ ② (سورہ محمد:2-3)

**అనువాదం:** అవిశ్వాసమునవలంభించి, అల్లాహ్ మార్గము నుండి ఆపిన వారి కర్మలను అతడు వ్యర్థపరచెను. ం విశ్వాసమునలంభించి, సత్కార్యములొనరించి, ముహమ్మద్ పై అవతరింప జేసిన దానిని విశ్వసించిన వారికి వారి ప్రభువు వైపు నుండి అదే సంపూర్ణ సత్యము, వారి దోషములను అతడు దూరము చేయును. వారి స్థితి గతులను చక్కదిద్దును.

(ముహమ్మద్ : 2-3)

★ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ ؕ وَالَّذِيْنَ مَعَهٗۤ اَشِدَّآءُ عَلَى الْكُفَّارِ رُحَمَآءُ بَيْنَهُمْ تَرٰىهُمْ رُكَّعًا سُجَّدًا يَّبْتَغُوْنَ فَضْلًا مِّنَ اللّٰهِ وَرِضْوَانًا ۫ سِيْمَاهُمْ فِيْ وُجُوْهِهِمْ مِّنْ اَثَرِ السُّجُوْدِ ؕ ذٰلِكَ مَثَلُهُمْ فِي التَّوْرٰىةِ ۖۛ وَمَثَلُهُمْ فِي الْاِنْجِيْلِ ۚۛ كَزَرْعٍ اَخْرَجَ شَطْـَٔهٗ فَاٰزَرَهٗ فَاسْتَغْلَظَ فَاسْتَوٰى عَلٰى سُوْقِهٖ يُعْجِبُ الزُّرَّاعَ لِيَغِيْظَ بِهِمُ الْكُفَّارَ ؕ وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ مِنْهُمْ مَّغْفِرَةً وَّاَجْرًا عَظِيْمًا ۝۲۹ (الفتح:30)

ముహమ్మద్ రసూలుల్లాహ్ అతనితో నున్న వారు అవిశ్వాసుల పట్ల చాలా కఠినులు, పరస్పరము అపార దయామయులు, వారిని నీవు రుకూ చేయుచు, సాష్టాంగము చేయుచుండగా చూచెదవు. వారు అల్లాహ్‌తోనే అనుగ్రహము, ప్రీతిని యాచింతురు. సాష్టాంగముల ప్రభావము వలన వారి ముఖములపై వాటి గుర్తులుండును. తౌరాత్‌లో నున్న వారి ఉదాహరణ ఇది. బైబిల్‌లో వారి ఉదాహరణ ఇట్లు వివరించబడినది. వారు ఒక పంట చేను వలె నుందురు. అది చిగురించును. తరువాత దానిని గట్టి పరుచును. తరువాత అది లావగును. తనకాడపై నిలబడును. వీటి వలన అవిశ్వాసులకు అగ్రహము తెప్పించుటకు వ్యవసాయదారులను సంతోష పెట్టును. వారిలో విశ్వసించి, సత్కర్మలు చేసిన వారితో అల్లాహ్ క్షమాపణ, గొప్ప ప్రతిఫల వాగ్దానము చేసివున్నాడు. (ఫతహ్: 30)

ఈ సూక్తిని వివరిస్తూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా ఇలా తెల్పినారు.

ఈ సూక్తిలో తెలుపబడినటువంటి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాలను వారు కేవలం తమ ఉనికికే పరిమితం చేసుకోకుండా, وَالَّذِيْنَ مَعَهٗ కు కూడ అనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు కూడ అలవర్చుకొనునట్లు చేసినారు. వారి విశిష్ట లక్షణాలలో అన్నిటికన్న ముఖ్యమైనది اَشِدَّآءُ عَلَى الْكُفَّارِ అని తెలుపడం జరిగింది. అంతమాత్రమున వారు అవిశ్వాసుల పట్ల పాశవికముగా వ్యవహరిస్తారని ఏ మాత్రం ఇక్కడ అర్థం కాదు. ఇక్కడ దీని అర్థం కేవలం అవిశ్వాసం పట్ల వారికి ఉన్నటువంటి ద్వేషం వలన వారు అవిశ్వాసుల ప్రభావాన్ని ఏ మాత్రం స్వీకరించుటకు అనుకూలముగా ఉండరు. ఈ విషయంలో వారు కఠినముగా ఉంటారు. కాని వాస్తవానికి వారి హృదయాలు కరుణతో నిండి యున్నవి. అందుకోసమే విశ్వాసులు పరస్పరం ప్రేమానురాగాలతో వ్యవహరించుకొనుచున్నారు. వారు కేవలం దేవుని ప్రీతిని పొందుటకు అతని ఆదేశాను సారమే జిహాద్ చేయుచున్నారు తప్ప వారు ప్రాపంచిక సంపదను పొందుటకు జిహాద్ చేయడం లేదు. ఈ క్రమములోనే వారు అల్లాహ్ సన్నిదిలో రుకూ చేస్తారు, సజ్దా చేస్తారు, మోకరిల్లుతారు, మరియు అతనిని అతని అనుగ్రహమును యాచించెదరు, అనగా వారు ఈ ప్రపంచములో జీవించుటకు ప్రపంచ సంపదను కూడ అతని ప్రీతికి అనుగుణముగా అనుగ్రహించమని వేడుకొందురు. వారు చేయునట్టి జిహాద్‌కు ఇదే సరైన అర్థం. ఈ భావమే తౌరాత్‌లో కూడ పేర్కొనబడింది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజంలో చివరి కాలంలో వచ్చునట్టి మసీహ్ సమాజంను గూర్చి ఎంతో స్పష్టముగా ఇంజీల్‌లో కూడ పేర్కొనడం జరిగింది. ఆ సమాజంను గూర్చి ఈ విధముగా తెలుపడమైనది. అది క్రమక్రమముగా పెరుగుతూ ఉంటుంది. తమ కాళ్ళపై తాను స్థిరత్వమును కల్గి యుంటుంది. దానిని సాగుచేయువారు అనగా ఆ సమజానికి సేవ చేయువారు ఈ అభివృద్ధిని చూసి ఎంతో సంతోషించెదరు. ఫలితముగా వారిపై అవిశ్వాసులకు ఇంకా కోపము పెరుగును. కాని అల్లాహ్‌తాలా పట్ల స్వచ్ఛమైన విశ్వాసమును కల్గి యున్నవారికి, అతనితో క్షమాపణలు యాచించువారికి అతడు గొప్ప ప్రతిఫలమును అందించును. మరియు వారికి క్షమాపణలకు చెందిన శుభవార్తను కూడ అందించును.

(తర్జుమతుల్ ఖుర్ఆన్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ (రహ్మ) పుట 928)

సయ్యదిన్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అనుహు ఈ సూక్తిని గూర్చి తెల్పుచూ ఇలా వివరించినారు.

ఈ సూక్తిలో క్రైస్తవులకు భిన్నముగా ఇస్లామీయ భాగమును గూర్చి ప్రస్తావించడం జరిగింది. ఆ భాగం ముహమ్మదీయ్య మసీహ్ సమాజం.

ఈ సూక్తిలో ఈ విషయమును గూర్చి భవిష్యవాణి చేయడం జరిగింది. ఈ భవిష్యవాణి ఇంజీల్‌లోని మతయ్య బాగం13, సూక్తులు 3-9 వరకులలో తెలుపడం జరిగింది. “ విత్తనాలు జల్లువాడు విత్తనాలు జల్లుట ప్రారంభించెను, అతడు విత్తనాలను జల్లునప్పుడు కొన్ని గింజలు దారి అంచులలో పడిపోయెను, పక్షులు వచ్చి వాటిని ఎరుకొని తిన్నవి. కొన్ని బండరాళ్ళ భూమిపై పడినవి. అక్కడ వాటికి సరిపడునంత మట్టి దొరకలేదు, అధికమైన మట్టి లభించనందున అవి వెంటనే మొలకెత్తాయి, కాని సూర్యుని వేడి తట్టుకోలేక వెంటనే మాడిపోయాయి. మరి కొన్ని చెట్లలో పడినవి. ఆ చెట్లు పెద్దవిగా ఎదిగి ఈ మొక్కలను అణిచివేశాయి. కాని కొన్ని మాత్రం సారవంతమైన నేలలో పడడం వలన అవి మెలకెత్తాయి, ఫలాలను ఇచ్చాయి. అందులో కొన్ని 100 రెట్లు, మరి కొన్ని 60 రెట్లు, మరి కొన్ని 30 రెట్లు అధిక దిగుబడినిచ్చాయి. ”

పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఈ సూక్తిలో తెలుపబడిని మరో విషయమేమనగా, ముహమ్మదియ్య సమాజంలో వచ్చునట్టి మసీహ్ అనుచరులు కూడ సారవంతమైన నేలలో విత్తబడిన విత్తానల వంటి వారు. అల్లాహ్ తాలా వాటిలో ఎంతటి శుభములను కల్పించుననగా ఒక్కొక్కరి వలన 60 నుండి 100 రెట్ల వరకు ఫలితాలు వెలువడును. కాని ఆ ఫలితాలు త్వరగా వెలువడవు, అవి క్రమక్రమముగా వెలుడును. (తస్ఫీరే సఘీర్ పుట 855)

**ఉప శాఖల వార్షిక సమావేశాలు, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భారత్ దేశపు ఉపశాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమా అల్లాహ్) కొరకు జాతీయ స్థాయిలలో సమావేశాలు జరుపుకొనుటకు దివి, 18, 19, 20 అక్టోబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి,

కావునా ఉపశాఖల సభ్యులు, సభ్యురాల్లు ఖాదియాన్‌లో నిర్వహించ బడుచున్న ఈ ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనుటకు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! జజాకుముల్లాహ్.

ఒకవేళ నీవు మనస్పూర్తిగా అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల స్వచ్ఛమైన అభిమానంను కల్గియుండి, అల్లాహ్ మరియు అతని ప్రవక్త కూడ మిమ్ములను ప్రేమించాలని ఆశించుచున్నచో అందుకు మీరు ఎల్లప్పుడు సత్యమును పలుకవలెను. మీ వద్ద న్యాసములను దాచినప్పుడు వాటిని మింగివేయాలని చూడకుము, మీ పొరుగు వారితో ఎల్లప్పుడు ఉత్తమముగా వ్యవహరించుము.

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమూల్యమైన ప్రవచనాలు:-**

★ اِنَّمَا الْاَعْمَالُ بِالنِّیَّاتِ، وَاِنَّمَا لِکُلِّ امْرِیٍٔ مَّا نَوٰی

**అనువాదం:-** కర్మల ప్రతిఫలములన్నియు వాటి సంకల్పముపై ఆధారపడి యుండును. ప్రతి మానవుడికి అతడి సంకల్పమును దృష్ట్యయే ప్రతిఫలము లభించును.

(బుఖారి, బాబ్ కైఫ కాన బదుల్ వహి, ఇలా రసూలుల్లాహ్).

★ اِنَّ اللّٰہَ لَا یَنْظُرُ اِلٰی اَجْسَامِکُمْ وَلَا اِلٰی صُوَرِکُمْ وَلٰکِنْ یَنْظُرُ اِلٰی قُلُوْبِکُمْ ۔(مسلم کتاب البر والصلۃ باب تحریم ظلم المسلم)

**అనువాదం:-** అల్లాహ్ తాలా మీ శరీరాకృతిని చూడడు. మీ రూపు రేఖలను చూడడు. (అనగా అందముగా ఉన్నారా? లేదా అందహీనముగా ఉన్నారా? అని చూడడు.) అతడు కేవలం మీ హృదాయలను మాత్రమే చూచును. (అందులో ఎంత మేరకు స్వచ్ఛత, విశ్వాసం ఉన్నవో చూడును.) (ముస్లిం కితాబుల్ బిర్రు).

★ اِنَّمَا الْاَعْمَالُ کَالْوِعَاءِ اِذَا طَابَ اَسْفَلُہٗ طَابَ اَعْلَاہُ وَاِذَا فَسَدَ اَسْفَلُہٗ فَسَدَ اَعْلَاہُ ۔(ابن ماجہ ابواب الزھد باب التوقی علی العمل)

**అనువాదం:-** కర్మల అనేవి ఒక పాత్రలో పోసిన పదార్థము లాంటివి. వాటిని ఆ పాత్రలో పోషినప్పుడు ఒకవేళ ఆ పాత్ర యొక్క అడుగు భాగం శుభ్రముగా ఉన్నచో దానిలో పోసిన పదార్థము పై భాగము కూడ శుభ్రముగా కనిపించును, ఒకవేళ ఆ పాత్రలోని క్రింది భాగము మలినముగా ఉన్నచో ఆ పాత్రలో పోసిన పదార్థపు పై భాగము కూడ మలినముగానే కనిపించును. (కర్మల పరిస్థితి కూడ ఈ విధముగానే ఉండును.)

★ اِنَّ اللّٰہَ کَتَبَ الْحَسَنَاتِ وَالسَّیِّاٰتِ ثُمَّ بَیَّنَ ذٰلِکَ: فَمَنْ ھَمَّ بِحَسَنَۃٍ فَلَمْ یَعْمَلْھَا کَتَبَھَا اللّٰہُ تَبَارَکَ وَتَعَالٰی عِنْدَہٗ حَسَنَۃً کَامِلَۃً، وَاِنْ ھَمَّ بِھَا فَعَمِلَھَا کَتَبَھَا اللّٰہُ عَزَّوَجَلَّ عِنْدَہٗ عَشْرَ حَسَنَاتٍ اِلٰی سَبْعِ مِائَۃِ ضِعْفٍ اِلٰی اَضْعَافٍ کَثِیْرَۃٍ، وَاِنْ ھَمَّ بِسَیِّئَۃٍ فَلَمْ یَعْمَلْھَا کَتَبَھَا اللّٰہُ تَعَالٰی عِنْدَہٗ حَسَنَۃً کَامِلَۃً، وَاِنْ ھَمَّ فَعَمِلَھَا کَتَبَھَا اللّٰہُ سَیِّئَۃً وَّاحِدَۃً۔

**అనువాదం:-** అల్లాహ్ తాలా మంచిని చెడును రెండింటిని వ్రాసి పెట్టును. ప్రతి ఒక్కరికి స్పష్టముగా తెలియజేయడం కూడ జరిగింది. కావున ఒకవేళ ఎవరైన ఏదేని సత్కార్యము చేయాలని సంకల్పించి మరేదేని కారణంతో చేయలేకున్నను అతనికి ఆ సత్కార్యపు ప్రతిఫలమును పూర్తిగా అందించును. ఒకవేళ అతడు సంకల్పించుకున్న తరువాత ఆ సత్కార్యమును పూర్తి చేసినచో అందుకు ప్రతిఫలముగా అల్లాహ్ తాలా అతనికి 10 నుండి 700 రెట్లు లేదా అంతకన్న ఎక్కువ రెట్లు పుణ్యమును అతని ఖాతాలో జమ చేయును. ఒకవేళ ఎవరైన ఏదేని చేడు చేయాలని తలచి ఆ చెడును తలపెట్ట కుండా ఉన్నచో అతనికి అల్లాహ్ తాలా ఒక సత్కార్యపు పుణ్యఫలమును అందించును, ఆం ఒకవేళ ఎవరైన ఉద్దేశపూర్వకముగా చెడు చేసినచో అతని ఖాతాలో ఒక చెడును వ్రాసి పెట్టును. (ముస్లిం, కితాబుల్ ఇమాన్, బాబ్ అజ్‌హాముల్ అబ్దు..)

★ مَنْ لَا یَشْکُرِ النَّاسَ لَا یَشْکُرِ اللّٰہَ (ترمذی باب ما جاء فی الشکر لمن احسن الیک)

**అనువాదం:-** ప్రజలకు కృతజ్ఞతలు తెలుపని వ్యక్తి వాస్తవానికి అల్లాహ్‌కు కూడ కృతజ్ఞతలు తెలుపనివాడగును.

★ کُلُّ اَمْرٍ ذِیْ بَالٍ لَمْ یُبْدَأُ فِیْہِ بِالْحَمْدِ اَقْطَعُ ۔ وَفِیْ رِوَایَۃٍ کُلُّ کَلَامٍ لَا یُبْدَأُ فِیْہِ بِحَمْدِ اللّٰہِ فَھُوَ اَجْزَمُ ۔(ابن ماجہ ابواب النکاح باب خطبۃ النکاح)

**అనువాదం:-** ప్రతి గొప్ప పనిని, ప్రయోజనాత్మకమైన పనిని ఒకవేళ దేవున్ని ప్రశంశించకుండానే ప్రారంభించినచో అది అశుభమును, దుష్ఫలితాల నిచ్చును. మరొక కథనములో ఇలా గలదు. విలువను పెంచునట్టి ప్రతి సంభాషణ (ఉపన్యాసములు వంటివి) దేవుని పేరును ఉచ్చరించకుండా ప్రారంభించినచో అందులో శుభము కలుగదు. పైగా అది ప్రభావరహితముగా ఉండును.

★ مَنْ سَرَّہٗ اَنْ یُّحِبَّ اللّٰہَ وَرَسُوْلَہٗ اَوْ یُحِبَّہُ اللّٰہُ وَرَسُوْلُہٗ فَلْیَصْدُقْ حَدِیْثَہٗ اِذَا حَدَّثَ وَلْیُؤَدِّ اَمَانَتَہٗ اِذَا اؤْتُمِنَ وَلْیُحْسِنْ جِوَارَ مَنْ جَاوَرَہٗ ۔(مشکوٰۃ باب الشفقۃ والرحمۃ علی الخلق بحوالہ بیہقی فی شعب الایمان)

**అనువాదం:-** ఒకవేళ నీవు మనస్పూర్తిగా అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల స్వచ్ఛమైన అభిమానంను కల్గియుండి, అల్లాహ్ మరియు అతని ప్రవక్త కూడ మిమ్ములను ప్రేమించాలని ఆశించుచున్నచో అందుకు మీరు ఎల్లప్పుడు సత్యమును పలుకవలెను. మీ వద్ద న్యాసములను దాచినప్పుడు వాటిని మింగివేయాలని చూడకుము, మీ పొరుగు వారితో ఎల్లప్పుడు ఉత్తమముగా వ్యవహరించుము. (బుఖారి కితాబుద్దావత్).

★ اَفْضَلُ الذِّکْرِ: لَا اِلٰہَ اِلَّا اللّٰہُ وَاَفْضَلُ الدُّعَاءِ: اَلْحَمْدُ لِلّٰہِ ۔

**అనువాదం:-** ఉత్తమమైన సంకీర్తన కలిమ-ఏ-తోహిద్ (ఏకేశ్వర వాక్యం) అనగా అల్లాహ్ తప్ప మరెవరు కూడ ఆరాధనకు అర్హులు కారని సాక్ష్యమివ్వడం, అన్నిటి కన్న ఉత్తమమైన దుఆ అల్ హందుల్లిల్లాహ్. (తిర్మిజి కితాబుద్దావత్, బాబ్ దావతుల్ ముస్లిం ముస్తజాబతు).

★ مَثَلُ الَّذِیْ یَذْکُرُ رَبَّہٗ وَالَّذِیْ لَا یَذْکُرُہٗ مَثَلُ الْحَیِّ وَالْمَیِّتِ ۔ وَرَوَاہُ مُسْلِمٌ فَقَالَ مَثَلُ الْبَیْتِ الَّذِیْ یُذْکَرُ اللّٰہُ فِیْہِ وَالْبَیْتِ الَّذِیْ لَا یُذْکَرُ اللّٰہُ فِیْہِ مَثَلُ الْحَیِّ وَالْمَیِّتِ ۔(بخاری کتاب الدعوات)

**అనువాదం:-** దేవున్ని స్మరించువారి ఉదాహరణ, దేవున్ని స్మరించని వారి ఉదాహరణ సజీవులు, నిర్జీవులను పోలినట్లు ఉండును. అనగా స్మరించువారు సజీవులతో సమానం, స్మరించని వారు నిర్జీవులతో సమానం. ముస్లిం కథనములో ఈ విధముగా కూడ గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. దేవుడు ఆరాధింపబడు గృహములు వెలసిల్లినట్లు, దేవుడు ఆరాధింపబడని గృహములు వెలబోయినట్లు పోలి ఉండును.

★ مَنْ کَانَ یُحِبُّ اَنْ یَّعْلَمَ مَنْزِلَتَہٗ عِنْدَ اللّٰہِ تَعَالٰی فَلْیَنْظُرْ کَیْفَ مَنْزِلَۃُ اللّٰہِ تَعَالٰی عِنْدَہٗ فَاِنَّ اللّٰہَ تَعَالٰی یُنْزِلُ الْعَبْدَ مِنْہُ حَیْثُ اَنْزَلَہٗ مِنْ نَفْسِہٖ ۔(قشیریہ باب الذکر صفحہ ۱۱۱)

**అనువాదం:-** దేవున్ని వద్ద ఉన్నటు వంటి విలువైన జ్ఞానమును ఆశించువారు ముందుగా తమ హృదయాలలో దేవునికి ఎలాంటి స్థానము ఉన్నదో పరిశీలించుకోవాలి. ఎందుకనగా తన దాసుని హృదయములో తనకు ఉన్న విలువకు అనుకూలముగానే దేవుడు తన దాసునికి కూడ విలువను ప్రసాధించును.

" అందరి కంటే ఎక్కువ గౌరవం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు గలదు. ఈ గౌరవ ప్రభావం ఇస్లామీయ ప్రపంచంపై కూడ గలదు. హుజూర్ (స) పౌరుషం వలనే ప్రపంచం మరల పునర్జీవితం పొందినది. "

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**ప్రకాశవంతమైన వెలుగును ఫారాన్ కొండలపై ప్రకాశింపజేసెను.**

అల్లాహ్ తాలలా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుగమును అంధాకారము, భ్రష్టాచారములో మునిగిపోవడంను చూసి, ఆపై మార్గభ్రష్టుత్వం, దుర్మార్గపు దట్టమైన మబ్బులు నలువైపుల నుండి కమ్ముకోవడంను గమనించి, ఆ యుగమును అట్టి అంధాకారము నుండి బయటికి తీసుకరావడం కొరకు, మార్గ భ్రష్టుత్వమును సన్మార్గాము, సౌభాగ్యముగా మలుచుట కొరకు ఒక ప్రకాశవంతమైన వెలుగును ఫారాన్ కొండలపై ప్రకాశింపజేసెను. అనగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేసెను. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 83, ప్రచురణ 2018, ఖాదియాన్)

**ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అరుదైన స్థాయి.**

మన దయాళు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచ మంతట వ్యాపించివున్న మానవులందరి ఆధ్యాత్మిక శిక్షణ కోసం అవతరించినారు. అందుకోసమే ఈ ఆధ్యాత్మికత ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో సంవృద్ధిగా యున్నది. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు గల ఈ ప్రత్యేకతను గూర్చియే పవిత్ర ఖుర్ఆన్ మజీద్ అనేక చోట్ల సాక్ష్యమిచ్చినది. అంతేగాకా అల్లాహ్ తాలా విశిష్ట లక్షణాలకు అనుగుణముగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్ట లక్షణాలను కూడ పేర్కొనడం జరిగింది. మా అర్సల్నాక ఇల్లా రహ్మతన్ లిల్ ఆలమీన్. (అన్బియా: 108) మరియు అదే విధముగా ఖుల్ యా అయ్యు హన్నాసు ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం జమీఅ. (ఆరాఫ్: 159). అని కూడ తెలుపడం జరిగింది. పవిత్ర ఖుర్ఆన్‌లోని ఇతర అధ్యాయములను పరిశీలించినచో తెలియునదేమనగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా నిరక్షరాసుడని ప్రటకించెను. అందుకు గల కారణం అల్లాహ్ తాలా కాకుండా మరెవరు కూడ హుజూర్ (స)కు గురువు లేకుండెను. అయినా కూడ వారు నిరక్షరాసులు. ... పవిత్ర ఖుర్ఆన్‌ను చూసినచో చాలా ఆశ్చర్యము కల్గును. ఆ నిరక్షరాసుడు కేవలం గ్రంథమును, వివేకమును మాత్రమే బోధించకుండా మనస్సును ఎలా పరిశుద్ధి చేసుకోవాలి అనే విషయాన్ని కూడ తెల్పినారు. చివరికి అయ్యదహుం బి రుహిం మిన్‌హు (అల్ ముజాదిలహ్: 23) స్థాయికి చేర్చెను. చూడండి, క్షుణ్ణముగా పరిశీలించండి. పవిత్ర ఖుర్ఆన్ ఎలాంటి కోరిక గల వ్యక్తినైన అతని మజిలీకి చేరుస్తుంది. ప్రతి సన్మార్గపు, సత్యవంతపు దాహం గలవారికి వారి దాహంను తీర్చుతుంది. కాని ఈ వివేకం, విజ్ఞత, సత్యము, తేజస్సులతో కూడిన చెలిమ ఎవరిపై అవతరించినదో ఒక్కసారి ఆలోచించండి?. కేవలం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మాత్రమే. ఒకవైపు వారు నిరక్షరాసుడిగా పిలువ బడుచున్నను మరోవైపు అద్భుతాలు, వస్తవాలు వారి నోటి వెంట జాలువారు చుండెను. ప్రపంచ చరిత్రలో వారికి సాటిగా మరెవ్వరు కనిపించరు. (పుట 104)

**ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాల విశిష్టతలు.**

హుజూర్ సయ్యదుల్ ముర్సలీన్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాల మహిమలలో ఒక మహిమ ఏమిటనగా, ఒక సందర్భమున హుజూర్ (స) ఒక చెట్టు క్రింది నిద్రపోవుచుండిరి. ఏవో అరుపులు, పిలుపులతో వారు (స) నిద్రలో నుండి మేల్కొనిరి. అప్పుడు చూడగా, ఒక ఆటవిక మానవుడు ఖడ్గమును చేతపట్టుకొని హుజూర్ (స) పై కూర్చొనెను. ఆపై అతడు ఓ ముహమ్మద్! (సల్లల్లాహు అలైహి వసల్లం) నా చేతులో నుండి నిన్ను ఎవరు కాపాడుతారు? చెప్పుము అని ప్రశ్నించెను. అందుకు హుజూర్ (స) వారికి లభించినటు వంటి ప్రశాంతత, మనశ్శాంతితో అల్లాహ్ అని సమాధానమిచ్చిరి. హుజూర్ (స) సాధారణ మానవుల వలే ఈ సమాధానమును ఇవ్వలేదు. అల్లాహ్ అను పదం దేవుని స్వీయ నామము. ఆ పదం అన్ని సంపూర్ణ లక్షణాల సమగ్రతను తనలో కల్గియున్నది. కావున ఆ పదం కేవలం నోటితో కాకుండా మనస్పూర్తిగా వెలువడింది. అందుకే దాని ప్రభావం హృదయంపై పడింది. దీనినే వైభవోపేతమైన నామమందురు, ఈ నామములోనే గొప్పగొప్ప శుభములు గలవు. కాని అంతటి వైభవోపేతమైన అల్లాహ్ నామము గుర్తులేని వారు ఆ నామముతో ఏ ప్రయోజనం పొందగలరు. మొత్తానికి ఎంతో ప్రభావ వంతముగా హుజూర్ (స) నోటి నుండి అల్లాహ్ అను పదం వెలువడింది. ఫలితముగా ఆ ఆటవిక మానవున్ని భయం ఆవహించింది. చేతులు వణకడం ప్రారంభించెను, ఖడ్గం చేజారి క్రిందపడి పోయెను. అప్పుడు హుజూర్ (స) ఆ ఖడ్గమును పట్టుకొని నా చేతిలో నుండి నిన్ను ఇప్పుడు ఎవరు కాపాడుతారు? చెప్పుము అని ప్రశ్నించిరి. ఆ బలహీన హృదయ ఆటవిక మానవుడు ఎవరి పేరు చెప్పగలడు, అందుకే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఉన్నత లక్షణాల ఆదర్శమును ప్రదర్శించుతూ నేను నిన్ను క్షమించి వేస్తున్నాను అని సమాధానమిచ్చిరి. ఆపై ఉపకారమును, వీరత్వమును నానుండి నేర్చుకొనుము అని అతనికి సూచించిరి. ఈ విశిష్ట లక్షణం అతనిపై ఎంతటి ప్రభావంను చూపినదనగా, చివరికి అతడు ముసల్మానుడయ్యెను. (పుట 86)

**అందరి కంటే ఎక్కువ గౌరవం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు గలదు.**

అందరి కంటే ఎక్కువ గౌరవం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు గలదు. ఈ గౌరవ ప్రభావం ఇస్లామీయ ప్రపంచంపై కూడ గలదు. హుజూర్ (స) పౌరుషం వలనే ప్రపంచం మరల పునర్జీవితం పొందినది. అరబ్ దేశంలో వ్యభిచారం, మధ్యపానం, యుద్ధాలు కాకుండా మరేమి మిగలలేదు, మానవ హక్కులకు ఎప్పుడో చరమగీతం పాడారు, మానవత్వం, సానుభూతి వంటివి పేరుకు కూడ కనిపించకుండా కనుమరుగైనాయి. దేవుని దాసుల హక్కులను కాలరాయడమే గాకుండా ఏకముగా దేవుని

హక్కులపై పూర్తి గాఢాంధకారము వ్యాపించింది. దేవుని విశిష్టతలను రాళ్ళకు, శిలలకు, నక్షత్రాలకు ఆపాదించారు. రకరకాల అన్యారాధన వ్యాపించింది. ప్రపంచంలో బలహీన మానవున్ని, మానవుని జననాంగాలను కూడ పూజించ సాగిరి. ఇలాంటి దుర్గంధభరితమైన ఆకారం ఒక సహృదయము గల వ్యక్తి ముందు వచ్చినచో అతడొక భయంకరమైన, అంధాకారమైన, దౌర్భాగ్యభరితమైన, ఒళ్ళు జలకరింప జేయునట్టి దృశ్యంను చూడవలసి వచ్చును. పక్షపాతుడు ఒకవైపు మాత్రమే పడిపోతాడు, కాని ఈ పక్షపాతుడు మాత్రం రెండు వైపుల పడిపోయాడు. విపత్తి పూర్తి స్థాయిలో ప్రపంచంలో వ్యాపించిపోయింది. సముద్రాలలో శాంతి, సామరస్యములు లేవు, భూమండలంపై మనశ్శాంతి, మనస్సుతృప్తి లేదు. ఇలాంటి అంధాకార, వినాశనకర కాలంలో మనం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూసినచో, వారు అవతరించి న్యాయానికి గల రెండు పల్లాలను ఏ విధముగా సమానంగా చేశారో కనిపిస్తుంది. దేవుని హక్కుల పల్లము, దేవుని దాసుని హక్కుల పల్లమును ఏ విధముగా వాటి మూలస్థానములో కేంద్రీకరించారో అర్థమవుతుంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలమును మనం పరిశీలన కోణంలో చూసినచో వారి (స) గుణగణాల శక్తి సామర్థం మనకు అర్థమవుతుంది. వ్యతిరేకులు హుజూర్ (స)ను మరియు వారి అనుచరులను ఎన్నో విధాలుగా బాధించారు. కాని అందుకు భిన్నముగా చూసినచో హుజూర్ (స)కు పూర్తి అధికారం, అవకాశం లభించినప్పటికి వ్యతిరేకుతో ఏ విధముగా వ్యవహరించారు అనే పరిస్థితులను చూసినచో మనకు హుజూర్ (స) వైభవం అర్థమ వుతుంది. అబూజహల్ మరియు అతని మిత్రులు హుజూర్ (స) మరియు వారి (స) అనుచరులను ఏ ఏ విషయంలో బాధించకుండా ఉన్నారు?. పేద ముస్లిం మహిళలను రెండు ఒంటెలకు బంధించి ఆ ఒంటెలను రెండు దిశలకు పరుగెత్తించగా, ఆ మహిళలు రెండుగా చీలిపోయేవారు, కేవలం వారు లా ఇలాహ్ ఇల్లల్లాహ్‌ను ఎందుకు విశ్వసించారు అనే ఒకే ఒక్క కారణంతో అలా చేయడం జరిగింది. కాని హుజూర్ (స) ఆ విషయంలో కూడ చాలా ఓర్పు, సహనంను వహించారు. తరువాత కాలంలో మక్కాపై విజయం సాధించి నప్పుడు త తస్రీబ అలైకుముల్ యౌమ్ (యూసుఫ్:93) అని వారిని క్షమించివేసిరి. ఇది ఎంతటి సుగుణాత్మాక అద్భుతం. ఈ అద్భుతం మరే ఇతర ప్రవక్తలో మనకు కనిపించదు. అల్లాహుమ్మ సల్ల అలా ముహమ్మదిన్ వ ఆలే ముహమ్మద్. (పుట 484)

**మనము ఆ విశిష్టతలను పొందాలని అల్లాహ్ తాలలా ఆశించుచున్నాడు.**

పవిత్ర ఖుర్‌ఆన్‌ను పంపించి మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేసి అల్లాహ్ మన నుండి ఆశించునదేమనగా, ప్రపంచంలో ఒక గొప్ప ఆదర్శవంతమైన కరుణామూర్తిని చూపించదలిచినాడు. అందుకే వమా అర్సల్నాక ఇల్లా రహ్మతన్ లిల్ ఆలమీన్ (అన్బియా:108) అని మరియు హుజూర్ (స) అవతరణ ఉద్దేశమును గూర్చి హుదన్ లిల్ ముత్తఖీన్ (బఖ్రహ్:3) అని తెల్పినాడు. ఇవి ఎంతటి గొప్ప లక్ష్యాలనగా, వీటికి ఉదాహరణ మరెక్కడ లభించదు. అందుకోసమే అల్లాహ్ తాలా అన్బియా అలైహిముస్సలాంలో ఉన్నటువంటి వివిధ ప్రత్యేకతలన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిలో ఉండాలని ఆశించెను. అదే విధముగా వివిధ విశిష్టతలు, మహత్యములన్నియు పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏకం చేయాలని భావించెను. అంతేగాకా వివిధ సమాజంలో ఉన్నటు వంటి ప్రత్యేకతలన్ని కూడ ఈ ముస్లిం సమాజంలో ఏర్పర్చాలని కోరుకొనెను. అలా మనము ఆ మహత్యము లన్నింటిని పొందాలని అల్లాహ్ ఆశించినాడు. ఇక్కడ మరిచిపోలేని మరొక విషయమేమనగా అతడు ఎంత గొప్ప మహత్యములను మనకు అందించాలని ఆశించినాడో అంతకు అనుగుణమైన శక్తి సామర్థ్యములను కూడ మనకు అందించినాడు. ఎందుకనగా ఒకవేళ అతడు ఆ శక్తి సామర్థ్యములను మనకు అందించనిచో మనము ఎట్టి పరిస్థితులలో కూడ ఆ మహత్యములను పొందలేక పోయేవారము. " (పుట 310)

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖాతమున్నబీయ్యీన్ స్థాయి.**

అల్లాహ్ తాలా మనకు ఖాతముల్ మోమినూన్, ఖాతముల్ ఆరిఫైన్, ఖాతమున్నబియ్యీన్ అయినటువంటి ప్రవక్తను అందించి నాడు. ఆపై సమగ్ర గ్రంథమును, సంపూర్ణ గ్రంథమును వారి(స) పై అవతరింప జేసెను. కావున ఈ ప్రవక్తృత్వం ఒకరు గొంతు నలిపి చంపినట్లుగా అంతమొందదు. అలా అంతమొందినచో అది ఘనత గలదని చెప్పుకోలేము. వాస్తవానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రవక్తృత్వం అంతమవడం అనగా స్వాభావికముగా వారిపై ప్రవక్తృత్వపు మహత్యములు అంతమొందినాయి. అనగా ఆధమ్ నుండి ప్రారంభమై మసీహ్ ఇబ్నే మరియం వరకు కొనసాగిన మహత్యములన్నియు, కొందరికి కొన్ని మహత్యములను ఇవ్వడం జరిగింది, మరి కొందరికి మరి కొన్ని మహత్యములను ఇవ్వడం జరిగింది. ఆ మహత్యములన్నింటిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో ఏకీకృతం చేయడమైనది. ఈ స్వాభావిక రీత్య హుజూర్ (స) ఖాతమున్నబీయ్యీన్‌గా కీర్తించబడ్డారు. అదే విధముగా వివిధ గ్రంథాలలో కొనసాగుచు వస్తున్నటువంటి బోధనలు, ఉపదేశములు, విజ్ఞతలన్నింటిని పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏకీకృతం చేయడం జరిగింది. ఈ విధముగా పవిత్ర ఖుర్‌ఆన్ కూడ ఖాతముల్ ఖుతుబ్‌గా కీర్తించబడింది. (పుట 311)

**నా మిత్రులను అన్ని రకాల బాధల నుండి, ఆపదల నుండి కాపాడమని దుఆ చేయుదును.**

ఈ విషయం తెలిసినప్పుడు మనస్సు మనస్సులో ఉండకుండా, కలత చెందుతూ విచారణలోకి వెళ్ళిపోవును. ఎంత సమయం ఆవేదనలో గడుస్తుంది అనే విషయాన్ని నేను ఖచ్చితముగా చెప్పలేను. ఎందుకనగా కేవలం అల్లాహ్ తాలా ఉనికి కాకుండా మరే ఉనికి కూడ ఇలాంటి బాధ కరమైన , విచారణకరమైన అంశాల నుండి విముక్తి కల్గించలేదు. అందుకోసమే నేను ఎల్లప్పుడు దుఆలలో నిమగ్నమై ఉంటాను. దుఆలలో అన్నింటి కన్న ముందు నా మిత్రులను అన్ని రకాల బాధల నుండి, ఆపదల నుండి కాపాడమని దుఆ చేయుదును. ఎందుకనగా వారి సమస్యలే నన్ను బాధలలోకి, ఆవేదనలోకి నెట్టి వేస్తుంటాయి. ఏ వ్యక్తికైన, బాధ కల్గినప్పుడు, సమస్య వచ్చినప్పుడు సామూహిక దృకోణంతో అందరి కోసం దుఆ చేయడం జరుగుతుంది. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఆయా సమస్యల నుండి విముక్తి చేకూర్చును. అల్లాహ్ తాలాతో దుఆ చేయాలనే ఉత్సాహము, తొందర పాటు తనం అధికముగా ఉంటుంది. దుఆలు ఆమోదించబడుతాయని ఎంతో సమ్మకం ఏర్పడుతుంది. **(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 66)**

# జుమా ప్రసంగము

నేడు ఈ సంవత్సరము ఖాదియాన్‌లో నిర్వహించిన జల్సా సాలాన చివరి రోజు. చివరి సమావేశం. ప్రపంచంలోని వివిధ దేశాల నుండి సుమారుగా 18 నుండి 19 వేల అహ్మదీయుల వరకు నేటి కాలపు మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్ గారి నగరమైన ఆ నగరములో ఏకమైనారు.ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులను అనుసరించి, అల్లాహ్ తాలా వాగ్దానాలను అనుసరించి అవతరించినటు వంటి ఆ మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చినటు వంటి ధర్మమును పునరుద్ధరింప జేయుటకు వచ్చినారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల నాలో ఉన్న అభిమానం వలన అల్లాహ్ తాలా నాకు ఈ స్థాయిని అనుగ్రహించాడు. వారు (అ) ప్రకటించిన ఈ ప్రకటణను విన్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ స్వచ్ఛమైన అభిమానుడిని మరియు ఇస్లాంను పునరుద్దరించుటకు పంపబడిన ఈ దేవదూత స్వభావుడికి ముసల్మానులు, ఉలమాలు సహకరించుటకు బదులు పేరు మోసిన ఉలమాలు, తమ కఠిన హృదయాల వలన, మూర్ఖత్వం వలన, ఈర్శ్య వలన నవూజు బిల్లాహ్ ఇతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును తగ్గించుచున్నాడని, కావున ఇతడు అవిశ్వాసుడని, ఇతనిని విశ్వసించువారు కూడ అవిశ్వాసులే అని ఈ దేవదూత స్వభావికుడిపై ఆరోపణలు చేయడం ప్రారంభించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి. ఈ సూక్తిలో మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇతర ప్రవక్తలపై ఎలాంటి ప్రాధాన్యత నిరూపించ బడలేదని వాదించు మూర్ఖపు ఏకేశ్వరవాదుల వాదనను రద్దు చేయడం జరిగింది.” అనగా హుజూర్ (స) ఇతర ప్రవక్తలపై పూర్తి స్థాయిలో ప్రాధాన్యతను కల్గి ఉన్నారనే విషయం నిరూపించబడలేదని వాదిస్తుంటారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాత్రం మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇతర ప్రవక్తలపై ఎలాంటి ప్రాధాన్యత నిరూపించ బడలేదని వాదించు మూర్ఖపు ఏకేశ్వరవాదుల వాదనను అల్లాహ్ తాలా ఈ సూక్తి ద్వారా రద్దు చేసినాడని తెల్పినారు.

ఈ విధముగా ఈ సంవత్సరము కూడ ముగింపునకు చేరుకోభోవుచున్నది. కొన్ని దేశాలలో 24 గంటల సమయం ఉండగా మరి కొన్ని దేశాలలో రెండు దినములు రెండు రాత్రులు గలవు. కావున ఈ చివరి రోజులను కూడ దురూద్‌తో నింపాలి. మరియు నూతన సంవత్సారాన్ని కూడ దరూద్ పఠిస్తూ స్వాగతించాలి. ఫలితముగా మనము అతి త్వరగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో లభించునట్టి శుభములను కూడ పొందువారము కావలెను. అల్లాహ్ మనందరిని అనుగ్రహించుగాకా! ప్రతి శత్రువు నుండి కాపాడును గాకా!. వారి దుష్టత్వములను వారిపైనే వేయును గాకా!.

ఇప్పుడు మనం దుఆ చేద్దాం. దుఆలో మీరు కూడ నాతో పాల్గొనండి. (దుఆ).

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 30, డిసంబర్ 2018 తేదీన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో నిర్వహించబడిన వార్షిక బహిరంగ సభను ముగింపు కార్యక్రమమును ఉద్దేశించి ప్రసంగించిన ప్రసంగం.

నేడు ఈ సంవత్సరము ఖాదియాన్‌లో నిర్వహించిన జల్సా సాలాన చివరి రోజు. చివరి సమావేశం. ప్రపంచంలోని వివిధ దేశాల నుండి సుమారుగా 18 నుండి 19 వేల అహ్మదీయుల వరకు నేటి కాలపు మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్ గారి నగరమైన ఆ నగరములో ఏకమైనారు.ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులను అనుసరించి, అల్లాహ్ తాలా వాగ్దానాలను అనుసరించి అవతరించినటు వంటి ఆ మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చినటు వంటి ధర్మమును పునరుద్ధరింప జేయుటకు వచ్చినారు. వారు ఇస్లాం బోధనలకు అనుగుణముగా దాసున్ని తన దేవున్ని సమీపున్ని చేయడమే గాకుండా పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క అద్భుతమైన బోధనలను ప్రపంచం ముందుకు తీసుకరావడం జరిగింది. మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును, ఉన్నత స్థానమును గూర్చి ప్రపంచంనకు తెలియజేస్తూ కేవలం సహృదయుల మరియు ఇస్లాంపై దాడులు నిర్వహించే ముస్లిమేతరుల వలన సతమతమవుచున్న ముస్లింలకు విశ్వాస పటిష్టతను అందించడమే కాకుండా ఇస్లాంను మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిందించు ప్రతి ఒక్కరి నోటిని మూయించినారు. ఫలితముగా ఇస్లాం వ్యతిరేకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆధారాలతో చేస్తున్న దాడులకు తట్టుకోలేక తోకముడుచుకొని పారిపోవడం తప్ప మరేమి చేయలేక పోయారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారి(అ)కి గల ప్రేమాభిమానల స్థాయికి మరెవ్వరు చేరుకోలేదు. ఇకపై కూడ చేరుకోలేరు. ఈ అభిమాన స్థితిని, ఈ కారణం చేత అల్లాహ్ తాలా వారిపై కురిపించినటు వంటి అనుగ్రహములను గూర్చి వారు (అ) ఇట్లు తెల్పినారు:

“ ఒక రాత్రి ఈ భవదీయుడు ఎంత అధికముగా దురూద్ షరీఫ్ పఠించెననగా మనస్సు, జీవం రెండు పవిత్రతో మునిగి

పోయాయి. ఆ రోజు రాత్రియే నేను స్వప్నంలో స్వచ్ఛమైన నీరు వలే కూజలలో తేజస్సును ఈ భవదీయుడి ఇంట్లోకి తీసుకరావడం జరుగుతుంది.'' శుభ్రమైన, స్వచ్ఛమైన నీటిని కూజలలో తీసుకరావడం జరిగింది. "వారిలో ఒకరు నాతో ఇవి నీవు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వైపు పంపిన శుభములు అని తెల్పిరి." మరల ఇట్లనిరి."మరొక సందర్భములో ఒక దైవవాణి అందినది. దాని భావమేమనగా, దేవదూతలు దైవద్యానంలో ఉన్నారు, అనగా దేవుని అనుమతితో ధర్మ సంరక్షణ కోసం ఉత్సాహ భరితముగా ఉన్నారు. కాని దైవలోకంలో ధర్మసంరక్షణ కొరకు ఏ వ్యక్తిని ఎన్నుకొన్నారో ఇంకా బహిర్గతం కాలేదు. అందువలన వారు భిన్నాభిప్రాయాలను కల్గి ఉన్నారు.'' మరల ఇట్లనిరి.''ఈ సందర్భములోనే మరల స్వప్నంలో చూశాను, దేవదూతలు ఒక సంస్కర్త కోసం అన్వేషణ ప్రారంభించారు. వారిలో ఒకరు ఈ భవదీయుని ముందు నిలబడి, నావైపు సంజ్ఞ చేస్తూ హాజ రజులున్ యుహిబ్బు రసూలుల్లాహ్. అనగా ఈ వ్యక్తియే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అభిమానంను కల్గి ఉన్నాడు. వారి సంభాషణలకు అర్థమేమనగా, ఈ బాధ్యతను నిర్వహించుటకు గల నిబంధన రసలూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అభిమానంను కల్గి ఉండడం. కావున ఆ నిబంధన ఈ వ్యక్తిలో అంతర్లీనమై యున్నది." వారిలో గలదు.

(బరాహీనే అహ్మదియ్య, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 598, అనుబంధానికి అనుబంధము సంఖ్య 3)

మరల వారిట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల నాలో ఉన్న అభిమానం వలన అల్లాహ్ తాలా నాకు ఈ స్థాయిని అనుగ్రహించాడు. వారు (అ) ప్రకటించిన ఈ ప్రకటణను విన్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ స్వచ్ఛమైన అభిమానుడిని మరియు ఇస్లాంను పునరుద్దరించుటకు పంపబడిన ఈ దేవదూత స్వభావుడికి ముసల్మానులు, ఉలమాలు సహకరించుటకు బదులు పేరు మోసిన ఉలమాలు, తమ కఠిన హృదయాల వలన, మూర్ఖత్వం వలన, ఈర్ష్య వలన నవూజు బిల్లాహ్ ఇతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును తగ్గించుచున్నాడని, కావున ఇతడు అవిశ్వాసుడని, ఇతనిని విశ్వసించువారు కూడ అవిశ్వాసులే అని ఈ దేవదూత స్వభావికుడిపై ఆరోపణలు చేయడం ప్రారంభించారు, నేటికి ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. కాని ఇందుకు భిన్నముగా మనం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం పట్ల గల అభిమానంను చూచుటకు వారి(అ) అసంఖ్యాక రచనలను అరబి, ఫార్సి మరియు ఉర్దూలో వారి రచనలు, ఉపదేశాలు, పద్యాలను చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారి(అ)కి ఉన్నటువంటి అభిమాన స్థాయి వరకు మరెవరు చేరుకోలేరని ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. వారు వ్రాసిన ప్రతి పదము అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానానికి సాక్ష్యానిస్తుంది. ఈ వాస్తవం సత్య స్వభావపు ఉలమాలపై (ఉలమాలలో కూడ మంచి వారు ఉన్నారు, వివిధ దేశాలలో ఉన్నారు.) సాధారణ ముసల్మానులపై బహిర్గత మైనప్పుడు వారు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరుతున్నారు. వారి (అ) శిష్యరికమును స్వీకరిస్తున్నారు. ఈ విధముగా నిజానికి వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో చేరిన వారవుతున్నారు. వారు (అ) తమ ఒక ఫార్సి పద్యములో ఈ విధముగా తెల్పినారు.

"بعد از خدا بعشق محمدؐ مخمرم    گر کفر ایں بود بخدا سخت کافرم"

(ఇజాలే అవ్హామ్, భాగం1, రుహాని ఖజాయిన్ సం. 3, పుట 185)

అనగా నేను దేవున్ని ప్రేమించిన తరువాత ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమైనాను. ఒకవేళ దేవున్ని మరియు అతని ప్రవక్తను ప్రేమించడం అవిశ్వాసమైనచో దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. నేను అందరి కన్న పెద్ద అవిశ్వాసుడిని. అదే విధముగా వారి అరబి పద్యములు కూడ ఖసీదా (గద్యభాగ ) రూపంలో గలవు. వాటిని చదివి అరబ్‌లు కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమాభిమానంలో ఇంతగా లీనమైనటువంటి వాక్యములను గతంలో మేమెన్నడు వినలేదు, చదవలేదు అని కొనియాడుతుంటారు. అల్లాహ్ తాలా ప్రపంచ ముసల్మానులందరికి ఈ రసూలుల్లాహ్ అభిమానుడిని గుర్తించు భాగ్యమును కల్పించుగాకా!. ముసల్మానులు ఇతర కారణాల వలన , లేదా ఉలమాల (దుష్ట ఉలమాలు అనవలెను) భయం వలన అల్లాహ్ తాలా అవతరింపజేసిన ఈ రసూలుల్లాహ్ అభిమానుడిని తిరస్కరించి అల్లాహ్ తాలా ప్రకోపానికి గురికాకుండా చూడుగాకా!.

ఈ దుష్ట ఉలమాలపై నాకు ఒక హాస్యంకూడ గుర్తుకు వచ్చింది. కొన్ని రోజుల క్రితం ఒక మౌలాన అహ్మదీయులకు వ్యతిరేకముగా సామాజిక మాధ్యమాలలో మాట్లాడు చుండెను. అవిశ్వాస ఫత్వాలు కూడ జారి చేయుచుండెను. తన అజ్ఞానం వలన లేదా తాను మాట్లాడుచున్న సందర్భమున అతడు పదే పదే మన ఫలాన పెద్ద మౌల్వీగారు కూడ దుష్ట ఉలమాలలో ఒకరని ప్రకటించుచుండెను. గతంలో ఆ మౌల్వీ కూడ అహ్మదీయులు అవిశ్వాసులు అని ఫత్వా ఇవ్వడం జరిగింది. మొత్తానికి వారికి కృతజ్ఞతలు. ఇలాంటి ఫత్వాలు దుష్ట ఉలమాలే జారి చేస్తారని మనం ముందునుండే ప్రకటిస్తు వచ్చాము. నిజాయితి గల ఉలమాలు ఎవ్వరు కూడ ఇలాంటి ఫత్వాలు జారి చేయరు. మొత్తానికి ఇతరులు వారిని గూర్చి ప్రకటించినను, ప్రకటించక పోయినను వారు అల్లాహ్ తాలా అవతరింపజేసిన వారికి భిన్నముగా ఫత్వాలు జారి చేసి దుష్ట ఉలమాలలో చేరిపోయినారు.

ఇప్పుడు నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమాభిమానాలను గూర్చి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, వైభవం, గౌరమును గూర్చి ఆ ప్రవక్త అభిమానుడి రచించిన రచనలను, సంభాషణలను మీ ముందు ప్రస్తావించెదను. వాటిలో గల ప్రతి పదం అహ్మదీయులను, హజ్రత్ మసీహ్‌మౌవూద్ (అ)ను కాఫిర్ అని పిలువబడే వారందరికి చెంపపెట్టులా పని చేస్తుంది.

ప్రవక్తలందరిలో గొప్ప ప్రవక్త, ప్రపంచమంటికి గొప్ప అధ్యాపకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమే అని తెల్పుచూ హజ్రత్ మసీహ్‌మౌవూద్ (అ) ఇలా పేర్కొనిరి.

"వాస్తవమేమనగా ప్రపంచమంతటికి గొప్ప అధ్యాపకుడిగా అవతరించినటు వంటి ప్రవక్తయే గొప్ప ప్రవక్త అనబడును. అనగా

ఎవరి చేతుల మీదుగా ప్రపంచ భారి విపత్తు అంతమొంది, ప్రపంచ సంస్కరణకు దారి తీయబడినదో, మరియు కనుమరుగైన, ఆచూకి తెలియని ఏకేశ్వర వాదంను తిరిగి మరల ప్రపంచముపై స్థాపించ బడినవారే గొప్పప్రవక్త." ప్రపంచం నుండి కనుమరుగైన ఏకేశ్వర వాదంను, చివరికి ఆచూకి కూడ తెలియని స్థాయి నుండి మరల స్థాపించినారు. " ఇతర అసత్య ధర్మాలన్నింటిని ఆధారములతో సాక్ష్యాలతో నిరూపించి ఓడించి, ప్రతి మార్గభ్రష్టుని సంశయాలను రూపు మాపినారు. వారే (స) ప్రతి దుష్టుని అపోహలను ఖండిస్తూ నిజమైన మోక్షపు మార్గమును....... సత్యమైన బోధనల ఆధారముగా నూతనముగా అందించారు." మరల ఇట్లనిరి. "ఈ ఆధారముగా చూసినచో ఈ నిబంధనలను అనుసరించి ప్రవక్తలందరి కన్న గొప్పవారు ఈ ప్రవక్తయే అని అనగా వారే హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అని గ్రహించెదరు. వారి (స) లాభము, ప్రయోజనము అందరి కన్న ఎక్కువగా గలదు. వారి స్థాయి, గౌరవం కూడ అందరికన్న ఎక్కువగా గలదు. నేడు చరిత్ర మనకు ఈ విషయాన్ని చెబుతుంది. దైవ గ్రంథము సాక్ష్యముగా నిలిచి యున్నది. కన్నులు ఉన్నవారు స్వయముగా వీక్షించుచున్నారు."

(బరాహీనే అహ్మదియ్య భాగం 2, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 97, అనుబంధం సంఖ్య 6)

మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతను , వారి వైభవమును గూర్చి తెల్పుచూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

" ప్రపంచములో అన్యారాధన, దుర్మార్గం, మానవులను పూజించడం, మానవులందరు సత్య ధర్మమును విడనాడి, సన్మార్గమును పూర్తిగా వదిలివేసి ప్రతి వర్గీయులు ఒక క్రొత్త దురాచారములను అవలంభించునట్టి సమయంలో, అరబ్‌లో చాలా ఎక్కువగా విగ్రహారాధన జరిగేది. ఫారిస్‌లో అగ్నిని పూజించువారు అధికమగుచుండెను. హిందువులలో కూడ విగ్రహారాధనయే గాకుండా కొన్ని వందల రూపంలో మానవ పూజలు వ్యాపించాయి. అటు వంటి సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించినారు. ఆ రోజులలోనే ఎన్నో కర్ర బొమ్మలు, తోలు బొమ్మల రూపంలోనే రెండు పదుల సంఖ్యలో దేవుని దాసులను దేవునిగా పూజించడం జరిగింది. అవతారులను పూజించుటకు కూడ పునాదులు వేశారు. ఫాద్రి బోర్టు గారి ప్రకారం." ఇక్కడ పొరపాటున వ్రాయబడి యుండవచ్చును. పూర్తి పేరు జాన్ దేవన్ పోర్ట్ గారిట్లు తెల్పిరి. " మరియు ఇతర ఆంగ్లేయ విద్యావేత్తలు ప్రకారం కూడ ఆ రోజులలో క్రైస్తవ ధర్మము కన్న మరోక ధర్మము ఎక్కువగా చెడిపోలేదు. ఫాద్రీల చెడు అలవాట్లు, చెడు మార్గమును అవలంభించడం వలన క్రైస్తవ ధర్మముపై ఒక చెడపలేని మచ్చ ఏర్పడింది. పైగా క్రైస్తవుల సిద్ధాంతాలలో ఒకటి కాదు, రెండు ఎన్నో పరికరాలు కూడ దేవుని స్థానమును పొందుచుండెను. ఒక విధముగా ఆ కాలమే ఒక మహాత్ముడైన వైద్యుని కోసం, ఒక సంఘుసంస్కర్త కోసం ఎదురు చూచుచుండెను. దేవుని సంపూర్ణ మార్గదర్శపు ఆవశ్యకత చాలా అధికముగా ఉండెను. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అలాంటి మార్గభ్రష్టుత్వ కాలంలో అవతరించడం, అవతరించిన తరువాత వారందరిని ఏకేశ్వర ఆరాధన, సత్కార్యపు కర్మలతో ప్రకాశింపజేసిరి. ఒక ప్రాథమిక దుర్మార్గముగా భావించుబడు మానవ పూజను కూకటి వ్రేళ్లతో అంతమొందించినారు. ఇది కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యమైన అవతార పురుషులని, ప్రవక్తలందరి కన్న గొప్పవారని నిరూపిస్తుంది."

(బరాహీనే అహ్మదియ్య భాగం 2, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 112-113, అనుబంధము సంఖ్య 10)

ఒకవైపు హుజూర్ (స) ఏకేశ్వర వాదంను, సత్కార్యములను స్థిరపర్చినారు, మరోవైపు మానవ పూజ, అన్యారాధనను పూర్తిగా అంతమొందించినారు. ఈ వ్యసనాలు అన్ని చెడులకు మూలం వంటివి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన సమయంలో ఈ చెడులన్ని ఉన్నట్లుగా స్వయముగా ఫాద్రీలే ఈ విషయాన్ని అంగీకరించినారు.

దేవుని అనుగ్రహాలను అందరికన్న ఎక్కువగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమే పొందినారని, ఈ విషయంలలో కూడ వారు(స) ప్రవక్తలందరిలో సంపూర్ణులనే విషయంను తెల్పుచూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు.

"హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పవిత్రమైన ఆధ్యాత్మికత, విశాల దృక్పథం, గౌరవం, ధైర్యం, సత్యత, సమము, నమ్మకం, విధేయత, దైవాభిమానం వంటి ప్రత్యేకతలలో ఇతర ప్రవక్తను మించిపోయారు. అందరి కన్న గొప్పవారిగా, ఉన్నత స్థాయి వారిగా, పరిపూర్ణుడుగా, అధిరోహితుడిగా, పవిత్రుడిగా, పరిశుద్ధిగా ఉన్నందునే వైభవోపేతుడైన అల్లాహ్ వారి(స)ని పరిపూర్ణ విశిష్టతల పరిమళంతో అందరి కన్న ఎక్కువగా పరిమళింప జేసాడు." మానవునిలో ఉన్నటు వంటి విశిష్టతలన్నింటిలో అందరికన్న ఎక్కువగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్కరించబడ్డారు. ఆ పరిమళం వారిలో జన్మించినది. " ప్రారంభికులలో, చివరి వారిలో అందరికన్న ఎక్కువ విశాల దృక్పథం కల్గినట్టి, పవిత్రమైనట్టి, అమాయకత్వపు, ప్రకాశవంత మైనట్టి, ప్రియమైనట్టి, వారి (స) మనస్సు, మేధస్సు గతంలో, ఇకపై ఎవరిపై అవతరించినట్టి భారమైన, సంపూర్ణమైన, ఘనత గలదైన, నిండుదైనట్టి దైవవాణి అవతరించుటకు, దేవుని గుణగణాలను ప్రదర్శించుటకు ఒక ప్రకాశవంతమైన, ప్రతి భింభించునట్టి విశాల అద్దం వలే స్థిరపడ్డాయి. " అనగా దాని పరిపూర్ణ స్థాయికి చేరునట్టి ఎంతో గొప్ప దైవవాణి అవతరించినది. అది అత్యున్నత స్థాయికి చేరుకున్నది. అది పరిపూర్ణమైనది, సంపూర్ణమైనది. తద్వారా దేవుని పరిపూర్ణమైన లక్షణాలను ప్రదర్శించుటకు అనుగుణముగా ఉండును. వారు (అ) ఇలా తెల్పినారు. వాటిని చూపించుటకు వారు ఒక అద్దమును పోలి యున్నారు. వారిపై అంతటి ఘనత గల దైవవాణి అవతరించినది. ఆ తరువాత ఆ దైవవాణి వారి(స) నుండి ప్రతి భింభిస్తూ ప్రపంచ మంతట వ్యాపించింది. మరల వారిట్లనిరి. "ఈ కారణం చేతనే పవిత్ర ఖుర్‌ఆన్ తన వేగవంతమైన, ప్రకాశవంతమైన కిరణాల


ద్వారా ఇతర పుటల తేజస్సును అంతమొందించు నట్టి మహత్యములను తనలో కల్గి యున్నది. అందులో పేర్కొనబడిన సత్యమును మించి, మరేలాంటి సత్యమును కూడ ఏ విజ్ఞునుడు చూపలేదు. అందులో పేర్కొనబడిన వివేక భరితమైన ఆధారమును మించి మరెలాంటి ఆధారమును ఏ వివేకవంతుడు చూపలేదు." అనగా హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించినటు వంటి పవిత్ర ఖుర్ఆన్‌లో అన్ని విషయాలు పొందు పర్చబడ్డాయి. " కొన్ని లక్షల మంది హృదయాలపై ఎంతో గట్టిన ప్రభావంను పవిత్ర ఖుర్ఆన్ చూపినట్లుగా మరే ఉపన్యాసం కూడ చూపలేదు.'' పవిత్ర ఖుర్ఆన్‌ను అర్థం చేసుకొనువారే ఈ విషయాలను గ్రహిస్తారు. "ఆ గ్రంథము నిస్సందేహంగా దేవుని పరిపూర్ణ లక్షణాలను ఎంతో నిజాయితిగా, సత్యవంతముగా ప్రదర్శించునట్టి అతి పరిశుభ్రమైనటు వంటి అద్దం వంటిది. విజ్ఞతతో కూడిన ఉన్నత స్థాయిలను అధిరోహించాలని కోరుకునే బాటసారులకు కావలసినవన్నియు ఆ గ్రంథములో లభించును."

(సుర్మా చష్మా ఆర్యా, రూహానీ ఖజాయిన్‌సంపుటి 2, పుట 71-72, అనుబంధము).

పవిత్ర ఖుర్ఆన్ బోధనలను మించిన మరే బోధనలు లేవు అనునది హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అభిమతం. అలాంటప్పుడు నవూజు బిల్లాహ్ హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు పవిత్ర ఖుర్ఆన్ స్థాయిలను తగ్గించుటకు వచ్చారని ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసం. దైవజ్ఞానం కేవలం హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ముడిబడి ఉండడంతో మరియు హుజూర్ (స)పై అవతరించినటు వంటి ధర్మశాస్త్రమును అర్థం చేసుకోవడంతోనే సాధ్యమవుతుందని వారు (అ) తెల్పినారు.

మరల ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో గల అత్యంత ప్రభావంతమైన దివ్యశక్తియే సహాబ కరాం రిజ్వానుల్లాహి అజ్మయీన్‌ల ఆధ్యాత్మిక ప్రగతిని ఉన్నత స్థాయికి చేర్చిందని తెల్పుచూ హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

" ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మస్థలం ఒక చిన్న పాటి దివిగా భావించబడే అరబ్ దేశమనే విషయం, ఇతర దేశాలతో ఈ దేశం ఎల్లప్పుడు సంబంధ రహితముగా ఉంటూ ఒక విధముగా ఏకాకిగా ఒక మూలకు పడిఉన్నట్లుగా ఉందనే విషయం ప్రతి ఒక్క జ్ఞానవంతుడికి తెలుసును. ఈ దేశ ప్రజలు ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు పూర్వం పూర్తిగా పశువుల వలే, రాబంధుల వలే జీవితాలను జీవించేవారు. ధర్మము, విశ్వాసము, దేవుని హక్కులు, దేవుని దాసుల హక్కులు అనే విషయాల పట్ల పూర్తి అజ్ఞానంలో ఉండేవారు. వందల సంవత్సరాలుగా విగ్రహారాధనలో మరియు ఇతర అపవిత్ర కార్య కలాపాలలో మునిగి ఉండేవారు. భోగభాగ్యాలు అనుభవించడం, మదంతో ఉండడం, మద్యపానం సేవించడం, జూదం ఆడడం వంటి ఎన్నో సిగ్గుమాలిన అలవాట్లలో ఒకరిని మించి మరోకరు ముదుండే వారు. దొంగతనాలు, దోపిడీలు, హత్యలు, బాలికలను హంతమార్చడం, అనాథల సొమ్మును కాజేయడం, నిర్భాగ్యుల హక్కులను కాలరాయడం వంటి వాటిని ఏ మాత్రం పాపంగా భావించే వారు కాదు. మొత్తానికి అన్ని రకాల దుర్భర స్థితులు, అన్ని రకాల అంధాకారములు, అన్ని రకాల దౌర్జన్యాలు, బాధ్యతరహిత మంతయు సాధారణముగా అరబ్ ప్రజల హృదయాలలో స్థిరపడిపోవడం వంటి వాటిలో నుండి ఏ కొన్ని వాక్యములైనను మన వ్యతిరేకులకు తెలసినచో ఇట్టి పరిస్థితులను వారు ఏనాడు తిరస్కరించరు." మరల ఇట్లనిరి. " కాని ఆ అవివేకులు, జంతుస్వభావం గలవారు, మంచి చెడుల విచక్షణలేని వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత, పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించిన తరువాత ఇంత తక్కువ సమయంలో ఆ స్థాయిలో ఎలా పరివర్తనం చెందారు?, అంతేగాకా దైవ గ్రంథ ప్రభావం వలన, పవిత్రుడైన ప్రవక్త (స) సాన్నిహిత్యం వలన వారి హృదయాలు మూర్ఖతం నుండి ఒక్కసారిగా ధార్మిక విజ్ఞానంతో ఎలా అనుగ్రహింప బడ్డారు?, ప్రాపంచికత పట్ల వారికున్న ప్రేమాభిమానాలు ఒక్కసారిగా దైవప్రేమలో ఎలా లీనమై పోయాయి? అనే విషయంను ఆలోచించినచో న్యాయబద్ధులైనటు వంటి వ్యక్తులపై వాస్తవం ఎంతో స్పష్టముగా బహిర్గతమవుతుంది." గతంలో వారికి ప్రపంచమును సాధించాలనే ఆకాంక్ష ఉండేది, కాని ఆ తరువాత వారు దైవ ద్యానంలో నిమగ్నమైపోయారు. "అంతేగాకా వారు తమ జన్మ స్థలాన్ని, తమ సంపదను, తమ బంధువులను, తమ గౌరవ మర్యాదలను, తమ సుఖ సౌకర్యాలను కేవలం దేవుని ప్రీతి కొరకు మాత్రమే వదిలివేశారు. కావున వారి ఈ రెండు స్థితులను గూర్చి అనగా ఒకటి వారి ఇస్లాంకు పూర్వపు స్థితి, మరొకటి ఇస్లాంను స్వీకరించడం వలన లభించినటు వంటి పునర్జన్మను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో ఎంత స్పష్టముగా వివరించబడిందో చూసినచో ఒక సత్యస్వభావికుడు ఆ వాక్యలను చదువునప్పుడు కన్నీరు పెట్టుకొనును. వారిని ఇంత త్వరగా ఒక లోకం నుండి మరోక లోకం వైపు తీసుకెళ్ళినటు వంటి ఆ సాధనం ఏమిటి?. అవి రెండే విషయాలు. మొదటిది. ఆ పవిత్ర పావనుడైన ప్రవక్త (స) అమోఘమైన, ప్రభావవంతమైన దివ్య శక్తి, ఇలాంటి దివ్యశక్తి గతంలో ప్రదర్శించబడలేదు, ఇకపై ఎన్నడు కూడ ప్రదర్శించబడదు. రెండవది సర్వశక్తి వంతుడు, స్థిరత్వం, సజీవం గల దేవుని పవిత్ర వాక్యముల అద్భుతమైన, ఆధరణీయమైన ప్రభావములే ఒక వర్గము వారిని కొన్ని వేల అంధాకారముల నుండి వెలుగు వైపు తీసుక వచ్చాయి. నిస్సందేహముగా పవిత్ర ఖుర్ఆన్ ప్రభావంలు మహత్యములతో కూడినవి. గతంలో ఏదేని గ్రంథము ఇంతటి ప్రభావంను చూపినదని ఎవరు కూడ ఈ గ్రంథమునకు తగిన ఉ



దాహరణను తీసుకరాలేక పోవుదురు. పవిత్ర ఖుర్‌ఆన్ వలే గతంలో మరే గ్రంథమైన ఇంతటి మార్పును తీసుకవస్తూ, సంస్కరించినట్లు ఎవరు ఆధారమును చూపెట్టదరు." (సుర్మా చష్మా అర్యా, రూహాని ఖజాయిన్ సంపుటి 2, పుట 76-78 అనుబంధము).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు లభించినటు వంటి తేజస్సు మరే ప్రవక్తకు లభించలేదను విషయమును తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భములో ఇట్లనిరి.

"మానవునికి (అనగా పరిపూర్ణమైన మానవుడు) ఇచ్చినటు వంటి ఉన్నతమైన తేజస్సు దేవదూతలలో లేదు, నక్షత్రాలలో లేదు, చంద్రునిలో లేదు, సూర్యునిలో లేదు, అది భూమండలపు సముద్రాలలో, నదులలో కూడ లేదు, అది వజ్ర వైఢూర్యాలు, కెంపు, ముత్యము, పగడము వంటి వాటిలో కూడ లేదు, మొత్తానికి అది ఈ భూమండలపు మరియు ఆకాశపు ఏ వస్తువులలో లేదు. కేవలం మానవునిలో అది కూడ పరిపూర్ణ మానవునిలోనే గలదు. ఆ ఆరంభము, అంతం, ఉన్నతం, ఉత్తమం వంటి మానవుడు మన సయ్యిద్ వ మౌలా, సయ్యిదుల్ అన్బియా, సయ్యిదుల్ అహయ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు. కావున ఆ తేజస్సు ఈ మానవునికి ఇవ్వడం జరిగింది. అదే విధముగా ఈ మానవునిని అనుసరించువారికి కూడ ఇవ్వడం జరిగింది. అనగా సాధ్యమైనంత వరకు వారిని పోలి ఉండుటకు ప్రయత్నించు వారికి" . అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించు వారికి. నిజానికి వారి ఆదర్శమును అనుసరించువారికి. మరల ఇట్లనిరి. "ఈ ఉన్నతమైన, సంపూర్ణమైన వైభవమును పూర్తిగా మన నాయకుడు, మన మిత్రుడు, మన మార్గదర్శకుడు, నిరక్షరాస్యుడైన ప్రవక్త, సత్యవంతుడు, సాక్షమిచ్చువాడైన ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం లో కల్గి యున్నది. అల్లాహ్ తాలా ఈ విషయాన్ని స్వయముగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు.

قُلْ اِنَّ صَلَاتِيْ وَ نُسُكِيْ وَ مَحْيَايَ وَ مَمَاتِيْ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ لَا شَرِيْكَ لَهٗ وَ بِذٰلِكَ اُمِرْتُ وَ اَنَا اَوَّلُ الْمُسْلِمِيْنَ ۔ (الانعام:163-164) وَ اَنَّ هٰذَا صِرَاطِيْ مُسْتَقِيْمًا فَاتَّبِعُوْهُ وَ لَا تَتَّبِعُوا السُّبُلَ فَتَفَرَّقَ بِكُمْ عَنْ سَبِيْلِهٖ (الانعام:154) قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِيْ يُحْبِبْكُمُ اللّٰهُ وَ يَغْفِرْ لَكُمْ ذُنُوْبَكُمْ ۔ وَ اللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ (آل عمران:32) فَقُلْ اَسْلَمْتُ وَجْهِيَ لِلّٰهِ (آل عمران:21) وَ اُمِرْتُ اَنْ اُسْلِمَ لِرَبِّ الْعٰلَمِيْنَ (المومن:67)"

అనువాదం: నీవు ఇట్లనుము. " నా ఆరాధన, నా బలిదానములు. నా జీవితము, నా మరణము సర్వలోక ప్రభువైన అల్లాహ్ కొరకే. అతని భాగస్వామి ఎవడు లేదు. నాకు ఆజ్ఞాపించ బడినది ఇదే. నేను ముస్లింలలో అందరి కంటే ప్రథముడను." అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహు తాలా నేను మొదటి మునల్మానుడను అని ప్రకటణ చేయమని ఆదేశించినాడు. " అనగా ప్రపంచము ఆరంభమైనప్పటి నుండి అంతమగు వరకు దైవమార్గంలో ఇంత గొప్పగా అంకితభావంతో అర్పించగల, దేవుని న్యాసములన్నింటిని తిరిగి ఇచ్చివేయగల నా లాంటి పరిపూర్ణ మానవుడు మరొకడు లేడు."

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి. ఈ సూక్తిలో మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇతర ప్రవక్తలపై ఎలాంటి ప్రాధాన్యత నిరూపించ బడలేదని వాదించు మూర్ఖపు ఏకేశ్వరవాదుల వాదనను రద్దు చేయడం జరిగింది." అనగా హుజూర్ (స) ఇతర ప్రవక్తలపై పూర్తి స్థాయిలో ప్రాధాన్యతను కల్గి ఉన్నారనే విషయం నిరూపించబడలేదని వాదిస్తుంటారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాత్రం మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇతర ప్రవక్తలపై ఎలాంటి ప్రాధాన్యత నిరూపించ బడలేదని వాదించు మూర్ఖపు ఏకేశ్వరవాదుల వాదనను అల్లాహ్ తాలా ఈ సూక్తి ద్వారా రద్దు చేసినాడని తెల్పినారు. " పైగా వారు బలహీన హదీసులను ప్రవేశపెట్టుచూ, యూనుస్ బిన్ మతాపై నాకు ప్రాధాన్యతను ఇవ్వకూడదని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లు మరియు ఆ హదీస్‌ను రద్దు చేయలేదని కూడ వాదిస్తుంటారు. ఒకవేళ ఆ హదీస్‌ను సరైనదిగా భావించినను అందులో కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన విధేయతను ప్రదర్శించుటకు అలా తెల్పినాడనే విషయాన్ని ఈ మూర్ఖులు గ్రహించక పోవడం చాలా దురదృష్ట కరం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు విధేయతనే ప్రదర్శించేవారు. ప్రతి విషయానికి ఒక సందర్భము, సమయం ఉంటుంది. ఒకవేళ ఒక సజ్జనుడు తన లేఖ చివరిలో విధేయుడు అని వ్రాసినచో అతడు నిజానికి ప్రపంచములో ఉన్నటువంటి విగ్రహారాధులకు, దుర్మార్గులకు కూడ విధేయుడే అగునా?. అతడే స్వయముగా విధేయుగని వ్రాసినాడని మనం ఈ నిర్ణయం తీసుకోవచ్చునా?. ఇది ఎంతటి సిగ్గు చేటు, ఎంతటి దుర్మార్గమనబడును. " ప్రతి వ్యక్తి లేఖలో ఇతరును గౌరవించుట కోసం విధేయుడు అని వ్రాసును.

మరల ఇట్లనిరి. "ఏ పరిస్థితులలో వైభవోపేతుడైన అల్లాహ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మొదటి ముసల్మానుడు అని నామకరణం చేసినాడో, విధేయులందరికి, వినమ్రులందరికి నాయకుడు అని బిరుధునిచ్చాడో, అందరి కంటే ముందు న్యాసములను తిరిగి ఇచ్చివేయువాడు అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కీర్తించాడో కూడ చూడాలి. ఇంత జరిగిన కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్వసించు ఒక వ్యక్తికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభమును తగ్గించు శక్తి ఉండునా?. అల్లాహ్ తాలా

| ఇమామ్ వాఖ్యము. | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు : ముహమ్మద్ నజీర్ అహ్మద్,
అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

| ఇమామ్ వాఖ్యము. | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు : మహ్మూద్ అహ్మద్ బాబు,
అమీర్ జిల్లా మహబూబ్ నగర్ (తెలంగాణ)

పైన పేర్కొనబడిన సూక్తిలో ఇస్లాం కొరకు అనేక స్థాయిలను ఏర్పాటు చేసి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వభావరీత్య చేరుకున్న స్థాయిని ఉన్నతమైన స్థాయిగా ప్రకటించెను." ఇస్లాంలో అనేక స్థాయిలు గలవు. అన్నిటికన్న గొప్ప స్థాయి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి. ఎందుకనగా ఆ స్థాయిని అల్లాహ్ తాలాయే స్వయముగా హుజూర్ (స) స్వభావమునకు అందించెను. ''سُبحانَ اللہ مَا اَعْظَمُ شَانَکَ یَا رسولَ اللہ''.

మరొక ఫార్సి పద్యపంక్తి ఈ విధముగా గలదు.

''موسیٰ وعیسیٰ ہمہ خیلِ تواند جملہ دریں راہ طفیلِ تواند''

అనగా మూసా మరియు ఈసా అందరు నీ సైనికులే. ఈ దైవ మార్గంలో అందరు నీ వలే పాల్గొన్నారు. మూసా మరియు ఈసా ఇరువురు కూడ నిన్ను అనుసరించు వారే. మరల వారిట్లు తెల్పిరి. మరల వారు (అ) ఇట్లనిరి. " ఇతర సూక్తుల అనువాదం ఈ విధముగా గలదు. ఇది (కూడ హెచ్చరించును) ఇదే నా సత్పథము కనుక దీనిని అనుసరించుడు. వివిధ మార్గముల ననుసరించకుడు, లేనిచో అవి మిమ్ము ఈ మార్గము నుండి తప్పించును. (అల్ అన్ఆమ్: 154) " మీకు అల్లాహ్ పట్ల ప్రేమ ఉన్నచో రండి నా వెనుకాల నన్ను అనుసరింపుడు. అనగా ఇస్లాంలోనే ఉన్నతవమైన విధానమైన నా విధానాన్ని అనుసరింపుడు. అప్పుడు అల్లాహ్ మిమ్ములను ప్రేమించును. మీరు చేసిన దోషములను క్షమించును. అల్లాహ్ క్షమాగుణ ప్రపూర్ణుడు. పరమ కారుణ్య మూర్తి" అని (వారితో) చెప్పుము. (ఆలే ఇమ్రాన్:32). నన్ను నేను అల్లాహ్‌కు సమర్పించుకుంటిని. (ఆలే ఇమ్రాన్: 21) నీవు వారితో ఇట్లనుము. నా మార్గమేమనగా సకల లోకాల ప్రభువునకు అర్పించబడుమని నన్ను ఆదేశించడమైనది. మరియు సంపూర్ణ విధేయుడగుటకు నన్నాదేశించనైనది. (అల్ మోమిన్ :67).'' ఇలానే నేను ఆదేశించబడ్డాను. కావున నన్ను అనుసరించినప్పుడే మీరు ఆ స్థానమును పొందెదరు. స్వచ్ఛమైన ముసల్మానులు అనబడుదురు. " మిమ్ములను మీరే సకల లోకాల సంరక్షకుడికి అంకితం చేసుకొనుడు. అనగా అతనిలో లీనమైపొమ్ము. ఏ విధముగానైతే అతడు సకల లోకాల సంరక్షకుడో అదే విధముగా మీరు కూడ సకల లోకాల సేవకులుగా తీర్చుదిద్దుకొనుము. ఎల్లప్పుడు అతనివాడవై, అతని మార్గంలోనే ఉండుము. అందుకే నేను నా సర్వస్వమును మరియు నాకున్న ప్రతిదానిని అల్లాహ్‌కే అంకితం చేశాను. నాకంటూ ఇప్పుడు ఏమియు లేదు, నా వద్ద ఉన్నవన్నియు కూడ అతనివే." (ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 160-165).

ఈ ఉపదేశంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా గొప్ప వైభవం గలవారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా యొక్క పూర్తి ప్రతిచాయ వంటివారని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి.

" ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని ఏకేశ్వరత్వంనకు ప్రతీకా అని పవిత్ర ఖుర్ఆన్‌లో ఎన్నో చోట్ల సూచనలతో, సంజ్ఞలతో ప్రస్తవించడం జరిగింది. వారి వాక్యములు దేవుని వాక్యములని, వారి అవతరణ దేవుని అవతరణ అని, వారి రాకడ దేవుని రాకడ అని తెలుపడం జరిగింది. ఈక్రమంలోనే పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ సూక్తి గలదు. వఖుల్ జఅల్ హఖ్ఖు వ జఅకల్ బాతిల్ ఇన్నల్ బాతిల కాన జహూఖా (బనీ ఇస్రాయిల్ : 82). నీవట్లనుము. సత్యము వచ్చినది, అసత్యము పారిపోయినది. చివరికి అసత్యము పారిపోవునదే. ఇక్కడ సత్యము అనగా అల్లాహ్ తాలా మరియు పవిత్ర ఖుర్ఆన్, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అని అర్థం. అసత్యమనగా షైతాన్, షైతాన్ బృందాలు, షైతాన్ బోధనలు. కావున చూడండి అల్లాహ్ తాలా తన పేరులో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరును ఎందుకు కలుపుకున్నాడు. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బహిర్గతమవడం అనగా అల్లాహ్ తాలా బహిర్గతమవడం అని ఎందుకు చెప్పడం జరిగింది. అంతటి ప్రకాశవంతమైన బహిర్గతముతో షైతాన్ తన సైన్యముతో పారిపోవడం జరిగింది. అలాంటి ప్రవక్త బోధనలు అవమానముగా, హేళనగా ఉన్నాయా?. వారి అనుచరులకు చాలా పెద్ద ఓటమి చేకూరునా?. ఈ పరిపూర్ణ కలయిక వలనే ఆలే ఇమ్రాన్ అధ్యాయములోని 3వ విభాగంలో అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా ఈ విషయాన్ని తెలియపర్చినాడు. వైభవోపేతుడైన, గౌరవప్రదుడైన ఘనత గల ఖాతముర్రసూలు ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించినప్పుడు మీరందరు వారిని తప్పకుండా విశ్వాసించాలి. వారి వైభవము, గౌరవం చాటి చెప్పుటకు మీరందరు మనస్పూర్తిగా సహకరించాలని ప్రవక్తలందరితో వాగ్దానము తీసుకోవడం జరిగింది. ఈ కారణం చేతనే హజ్రత్ ఆధమ్ సఫిహుల్లాహ్ నుండి హజ్రత్ మసీహ్ కలిమతుల్లాహ్ వరకు వచ్చిన ప్రవక్తలు, సందేశహరుల వర్గీయులందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును, ఘనతను కీర్తిస్తూనే వచ్చారు."

(సుర్మా చష్మా ఆర్యా, రూహాని ఖజాయిన్ సంపుటి 2, పుట 277-280, అనుబంధం).

మరల హుజూర్ (స) గొప్ప స్థాయిని గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన పుస్తకములో ఈ విధముగా పేర్కొనిరి.

''اَمَّا بَعدُ فَیَقُولُ عَبدُ اللہِ الْاَحَدِ اَحْمَدُ عَافَاہُ اللہُ وَاَیَّدَ ...... وَمَا فَهَّمَنِی اِلَّا رَبِّی الَّذِی هُوَ خَیرُ الْمُفَهِّمِینَ ...... وَعَلَّمَنِی فَاَحسَنَ تَعلِیمِی ...... وَاَوحٰی اِلَیَّ اَنَّ الدِّینَ هُوَ الْاِسلَامُ وَاَنَّ الرَّسُولَ هُوَ الْمُصطَفٰی، اَلسَّیِّدُ الْاِمَامُ، رَسُولٌ اُمِّیٌّ اَمِینٌ۔ فَکَمَا اَنَّ رَبَّنَا اَحَدٌ یَستَحِقُّ الْعِبَادَۃَ وَحدَہٗ، فَکَذٰلِكَ رَسُولُنَا الْمُطَاعُ وَاحِدٌ لَا نَبِیَّ بَعدَہٗ وَلَا شَرِیكَ مَعَہٗ وَاَنَّہٗ خَاتَمُ النَّبِیِّینَ۔''

అనువాదం: " అతని తరువాత ఏకేశ్వరుడైన అల్లాహ్ దాసుడు అహ్మద్ ఇట్లనెను. (దేవుడు అతనిని క్షేమముగా కాపాడును గాక, అతనికి సహకరించును గాక) .... అల్లాహ్ తాలా గాకుండా నాకు మరెవరు కూడ నచ్చజెప్పలేదు. అతడే అందరికన్న మంచిగా నచ్చజెప్పువాడు. .... అతడే నాకు నేర్పించెను. చాలా బాగా నేర్పించెను. అల్లాహ్ ధర్మము ఇస్లామేనని, సత్యమైన సందేశహరుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అని, వారే

ఇమాములందరికి నాయకులని, నిరాక్షరస ప్రవక్త అని, న్యాసుడని అతడు నాకు సువార్తవాణి అందించెను. ఏ విధముగానైతే ప్రార్థనలు కేవలం అల్లాహ్‌కు చెందునో, ఏ విధముగానైతే అతడు ఏకేశ్వరుడో, అతనికి సాటి మరెవరు లేరో అదే విధముగా మన ప్రవక్త కూడ అనుసరించుటకు ఉత్తముడని, అనుసరుణకు వారు తప్ప మరెవరు లేరని వారు ఖాతమున్నబీయ్యీన్ అని విశ్వసించడం జరుగుతుంది."

(మిననుర్రహ్మాన్, రుహాని ఖజాయిన్ సంపుటి 9, పుట 156-157, 161-164)

వాగ్దానము చేయుటకు ముందు ఒక విధముగా ప్రకటించారు, వాగ్దానము తరువాత మరో విధముగా ప్రకటించారు అని ఆరోపణలు చేస్తుంటారు. కాని ఈ పంక్తులు వారు వాగ్దానము చేసిన తరువాత 1895లో వ్రాసినవి.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పినారు.

"నాకు తెలుపబడినదేమనగా అన్ని ధర్మాలలో ఇస్లాం ధర్మమే సత్యమైనది. మార్గదర్శకాలన్నింటిలో కేవలం పవిత్ర ఖుర్‌ఆన్ మార్గదర్శకాలే సరైనవని, సంపూర్ణమైనవని, మానవ కల్పితాల నుండి కాపాడబడినవి. ప్రవక్తలందరిలో సంపూర్ణ బోధనలు నేర్పువారు, అత్యున్నత పవిత్రులు, వివేకవంతమైన బోధనలు నేర్పువారు, మానవ అద్భుతాలను తమ జీవితం ద్వారా ఉన్నత ప్రామాణికములో ప్రదర్శించినవారు కేవలం హజ్రత్ సయ్యదినా వ మౌలాన ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే. (అర్బయీన్ సంఖ్య1, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 345).

మరల వారిట్లు తెల్పిరి.

" హజ్రత్ సయ్యదినా వ సయ్యదుల్ వరా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నవూజ్ బిల్లాహ్ ఎలాంటి భవిష్యవాణి, మహత్యములు బహిర్గతం కాలేదని వాదించే ఫాద్రీలు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు?. నేను నిజము చెబుతున్నాను. ఈ భూమండలంపై కేవలం ఆ ఒక్క సంపూర్ణ ప్రవక్త భవిష్యవాణులు పూర్తిగావడం, దుఆలు ఆమోదించబడడం, ఇతర మహిమలు బహిర్గతం కావడం, వంటి విషయాలు నేటి వారి సమాజంలో వారి సత్య ప్రియుల ద్వారా నదివలే ప్రవహిస్తూనే ఉన్నాయి." వారు (అ) అన్ని మతాల వారికి చాలెంజ్ ఇవ్వడం జరిగింది. మరల వారు (అ) ఇట్లనిరి. "ఇస్లాం ధర్మము గాకుండా ఇలాంటి ప్రత్యేకతలు విశిష్టతలను తనలో కల్గినటువంటి ధర్మము ఎక్కడ గలదు?. ఇస్లాం శుభములతో, సంకేతాలతో పోరాడువారు ఎక్కడ? ఏ దేశంలో ఉన్నారు." (అర్బయీన్ సంఖ్య1, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 346).

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

ఒకవేళ నేడు కూడ ఎవరైన ఇలాంటి సంకేతాలను చూడాలనుకున్నచో అవి కేవలం ఇస్లాం ధర్మములో మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిజాయితితో అనుసరించే వారి ద్వారనే మనకు కనిపించును. మరల వారు (అ) ఇట్లనిరి.

"మానవ జాతికి ఈ భూమండలంపై పవిత్ర ఖుర్‌ఆన్ గాకుండా మరే గ్రంథము సత్యవంతముగా లేదు. ఆధామ్ సంతాన మంతటికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గాకుండా మరెవరు కూడ సిఫారిస్సు చేయువారు, సందేశహరులుగా లేరు. కావున నిజాయితితో కూడిన అభిమానంను నీవు కేవలం ఆ వైభవోపేతుడైన ప్రవక్త పట్లనే చూపుము. వారిపై ఇతరులెవరికి ఏ విషయంలోను ప్రాధాన్యతను ఇవ్వకుము. ఫలితముగా నీవు ఆకాశముపై మోక్షకుడిగా లిఖించబడుదువు. మోక్షం అనునది మరణించిన తరువాత బహిర్గతమగునది కాదు. స్వచ్ఛమైన మోక్షము ఈ ప్రపంచములోనే దాని వెలుగును ప్రదర్శించును. మోక్షపరుడు ఎవరు?. దేవుడు ఉన్నాడని, మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి మరియు ప్రాణులందరికి సిఫారిస్సు చేయువారని, ఆకాశం క్రింద వారికి సమపాటి ప్రవక్తలు ఎవరు లేరని, పవిత్ర ఖుర్‌ఆన్‌కు సమానమైన మరో గ్రంథము లేదని ఖచ్చితమైన నమ్మకం గలవాడు. అదే విధముగా అల్లాహ్ తాలా ఎవరిని కూడ శాశ్వతముగా సజీవముగా ఉండాలని కోరులేదు, కాని మహాత్ముడైన ప్రవక్త మాత్రం ఎల్లప్పుడు శాశ్వతముగా ఉండాలని కోరుకున్నాడు.... హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ పూర్వుకులు పోగొట్టుకున్న దానిని పొందెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మూసా అలైహిస్సలాం సమాజీకులు పోగొట్టుకున్న దానిని పొందినారు. నేడు ముహమ్మదీయ పరంపర మూసా పరంపరకు ప్రతీకగా గలదు. కాని వైభవములో మాత్రం దాని కన్న వెయ్యి రెట్లు గొప్పది. "

(కిస్తియే నూహ్ రూహాని ఖజాయిన్ సంపుటి 19, 13-14)

ఈ విధముగా ఈ సంవత్సరము కూడ ముగింపునకు చేరుకోభోవుచున్నది. కొన్ని దేశాలలో 24 గంటల సమయం ఉండగా మరి కొన్ని దేశాలలో రెండు దినములు రెండు రాత్రులు గలవు. కావున ఈ చివరి రోజులను కూడ దురూద్‌తో నింపాలి. మరియు నూతన సంవత్సారాన్ని కూడ దరూద్ పఠిన్తూ స్వాగతించాలి. ఫలితముగా మనము అతి త్వరగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో లభించునట్టి శుభములను కూడ పొందువారము కావలెను. అల్లాహ్ మనందరిని అనుగ్రహించుగాకా! ప్రతి శత్రువు నుండి కాపాడును గాకా!. వారి దుష్టత్వములను వారిపైనే వేయును గాకా!.

ఇప్పుడు మనం దుఆ చేద్దాం. దుఆలో మీరు కూడ నాతో పాల్గొనండి. (దుఆ).

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

**ఓ రసూలుల్లాహ్ ! నా తల్లిదండ్రులు మీకు అంకితమవుదురు గాకా! మీరు సురక్షితముగా వున్నచో మరెవరు చనిపోయినా నాకు బాధ లేదు.**

ఉహద్ యుద్ధము సంఘటణ : హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) పుస్తకము నబీయోం కే సర్దార్ పుస్తకంను అనుసరించి .

**ఉహద్ యుద్ధము :-**

వచ్చే సంవత్సరము మరల మేము మదీనా పై దాడి చేయుదుము. మా ఓటమికి ప్రతీకారము తీర్చుకొనెదమని అవిశ్వాసుల సైన్యము బదర్ యుద్ధము నుండి పారిపోతూ ప్రకటించెను. కనుక ఒక సంవత్సరం తరువాత మరల పూర్తి సన్నద్ధతతో మదీనాపై వారు దాడికి దిగిరి. మక్కా వాసులు ప్రతీకార జ్వాలతో రగిలిపోవుచుండిరి. అందుకు మరణించిన వారిని గూర్చి ఎవరు దు:ఖించకూడదని వ్యాపార బృందాల ద్వారా వచ్చే ఆదాయమును రాబోవు యుద్ధము కొరకు భద్రపర్చవలెనని బదర్ యుద్ధము తర్వాత ప్రకటించిరి. కనుక పెద్ద ఎత్తున సన్నద్ధమై అబూసుఫ్యాన్ నాయకత్వములో మూడు వేల సైనికుల కంటే అధిక సంఖ్య గల సైన్యముతో మదీనాపై దాడి చేసిరి. మనము నగరములోనే ఉండి వారిని ఎదుర్కొనాలా లేక బయటికి వెళ్ళి యుద్దము చేయాలా అని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను సలహా అడిగిరి. శత్రువు దాడి ప్రారంభించాలి, తద్వారా యుద్ధ ఆరంభమునకు వారే బాధ్యులగుదురని, ముస్లిములు ఇంట్లోనే కూర్చొని సునాయసంగా వారిని ఎదుర్కొనవచ్చునని వారి స్వంత అభిప్రాయముండెను. కాని బదర్ యుద్ధములో కొందరు ముస్లిం యువకులు పాల్గొనలేక పోయిరి. దైవ మార్గములో ప్రాణ త్యాగము చేయలేక పోయామనే నిరాశ వారిలో వుండెను. మమ్ములను అల్లాహ్ మార్గములో ప్రాణ త్యగము నుండి ఎందుకు దూరముంచుతున్నారని వారు గట్టి పట్టుపట్టిరి. కనుక వారి విజ్ఞప్తిని హుజూర్ (స) ఒప్పుకొనిరి.

అభిప్రాయము తీసుకుంటున్నప్పుడు వారు చూచిన ఒక సత్య స్వప్నము కూడ ఇట్లు తెల్పిరి. " స్వప్నములో నేను కొన్ని ఆవులను చూచితిని. నాఖడ్గము తల భాగము విరిగిపోయెను. ఆ ఆవులు బలి చేయబడుటను కూడ నేను చూచితిని. ఒక దృఢమైన, సురక్షితమైన రక్షణ కవచంలో నా హస్తమును నేను వేసినట్లు నేనొక గొర్రెపై స్వారి చేయుచున్నట్లు కూడ నేను తిలకించితిని, అని ప్రవచించిరి. ఓ రసూలుల్లాహ్ ! ఈ స్వప్నములకు మీరు ఏ భావము ఊహించితిరని అనుచరులు అడిగిరి. వారిట్లనిరి. ఆవులు బలి అగుట అనగా నా అనుచరులలో కొందరు అమరులగుదురు. నాఖడ్గ తల భాగము విరుగటనగా నా అతి సమీప బంధువు ఒకరు అమరుడగును. లేదా నేను గాయపడవచ్చును. రక్షణ కవచంలో హస్తము వేయుటనగా మదీనాలోనే ఉండి యుద్ధము చేయుట మేలని నేను భావించితిని. గొర్రెపై స్వారి అగుటనగా అవిశ్వాసుల సైనిక నాయకునిపై మనము విజయము సాధించెదము. అనగా అతడు ముస్లిములచే హతమగును. మదీనాలోనే ఉండుట మేలని ఈ స్వప్నములో ముస్లిములకు స్పష్టముగా తెలుపబడెను. కాని ఈ స్వప్న భావము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఊహించినది. సువార్తవాణి కాదు. కనుక అధికుల సలహాను వారు స్వీకరించిరి. యుద్ధమునకు బయటికి వెళ్ళుటకు నిర్ణయించిరి. వారు బయటికి వెళ్ళునప్పుడు నవయువకులు పశ్చత్తప్తులై ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! మీ అభిప్రాయము సరైనది. మనము మదీనాలో వుండి శత్రువులను ఎదుర్కొనుటయే మేలు. దైవ సందేశహరుడు ఒకసారి రక్షణ కవచం ధరించిన తరువాత దించుట సమంజసం కాదు. ఇప్పుడు ఎట్టిపరిస్థితుల్లోను మనము ముందుకే వెళ్ళెదము. మీరు సహనము పాటించినచో దైవ సహాయము మీకు అందునని వారనిరి. ఇట్లుపదేశించి ఒక వెయ్యి మంది గల బృందముతో మదీనా నుండి వారు బయలు దేరిరి.కొద్ది దూరము వెళ్ళి రాత్రి బసచేయుటకు ఆగిరి. శత్రువుకు సమీపాన చేరుకున్న తర్వాత తమ సైన్యము విశ్రాంతి తీసుకొనుటకు, యుద్ధ సామాగ్రిని సిద్దము చేసుకొనుటకు ప్రతిసారి వారు అవకాశమిచ్చువారు. వేకువ జామున ప్రార్థనకై వారు బయటికి రాగా కొందరు యూదులు తమ పక్షమైన జాతుల సహాయ సాకుతో వచ్చినారని తెలుసుకొనిరి. యూదుల కుట్రల గూర్చి వారికి ముందే తెలిసి యుండెను. కనుక వారిని తిరిగి పంపాలని ఆదేశించిరి. ఇప్పుడిది యుద్ధము కాదు ఆత్మ హత్యతో సమానమని దాంబికుల నాయకుడైన అబ్దుల్లాహ్ బిన్ ఉబే ఇబ్నె సులుల్ తన వెంట మూడు వందల సహచరులను తీసుకొని తిరిగి వెళ్ళిపోయెను. ఎందుకనగా తమ సాయకులనే యుద్ధములో పాల్గొనకుండా అడ్డుకోబడెను. ఫలితముగా ముస్లిములు 700 మాత్రమే మిగిలిరి. అవిశ్వాసుల సంఖ్య లోని 4వ వంతు కంటే తక్కువ వుండిరి. సామాగ్రి విషయంలో ఇంకా బలహీనులు గా యుండిరి. అవిశ్వాసులలో 700 మంది రక్షణ కవచం ధరించిన వారుంటే ముస్లిములలో కేవలం 100 మంది మాత్రమే రక్షణ కవచం ధరించిన వారు యుండిరి. అవిశ్వాసుల వద్ద 200 గుర్రాలు ఉండగా, ముస్లిముల వద్ద మాత్రం 2 గుర్రాలు మాత్రమే ఉండెను. తుదకు వారు ఉహద్ ప్రాంతానికి చేరుకొనిరి. అక్కడ రెండు పర్వతముల మధ్య నున్న ఒక కనుమకు రక్షణగా 50 మంది సైనికులను హుజూర్ (స) నియమించిరి. ఆ కనుమ రక్షణ ప్రాధాన్యత వలన మేము చనిపోయినా, విజయము సాధించిన నా తదుపరి ఆజ్ఞ వచ్చు వరకు మీరు ఇక్కడి నుండి కదులొద్దని సైనిక నాయకున్ని హుజూర్ (స) గట్టిగా ఆదేశించిరి. (ఇబ్నే హష్షామ్ సంపుటి 2, పుట 78)

తర్వాత హుజూర్ (స) మిగితా 650 మంది సైనికులను తీసుకొని శత్రువులను ఎదుర్కొనుటకు సిద్దపడిరి. ఇప్పుడు శత్రువుల సంఖ్యలో 5వ వంతు మాత్రమే యుండిరి. యుద్ధము ప్రారంభమయ్యెను. అల్లాహ్ సహాయ సహకారములతో కొద్ది సమయంలోనే 650 మంది ముస్లిం సైనికులను ఎదుర్కొనలేక ఎంతో అనుభవజ్ఞులైన 3000 మక్కా అవిశ్వాసుల సైన్యం తోక ముడుచుకొని పారిపోయింది.

**విజయము ఓటమిగా మారుట:-**

ముస్లిములు శత్రువులను వెంటాటడం ప్రారంభించిరి. వెనుక ఉన్నటువంటి కనుమకు రక్షణగా ఉన్నటువంటి సైనికులుతమ

అధికారితో శత్రువు ఓటమి పాలయ్యెను. మాకు కూడ యుద్ధ పుణ్యము పొందు అవకాశమునిమ్ము అని కోరిరి. కాని వారి అధికారి వారి కోరికను నిరాకరిస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును గుర్తు చేసెను. కాని వారు మాత్రం, మనము నిర్లక్ష్యము వహించకూడదనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అట్లు హెచ్చరించిరి. శత్రువులు పారిపోయినను మనము ఇక్కడే ఉండాలని వారి ఉద్దేశము కాదు అని తమ అధికారికి తెల్పుచూ ఆ కనుమ వద్ద రక్షణగా ఉండడం వదిలిపెట్టి యుద్ధ రంగములో చేరిరి. పారిపోవుచున్న శత్రువులలో ఖాలిద్ బిన్ వలీద్ ఆ కనుమను ఖాళీగా ఉండడంను గమనించగా అక్కడ కేవలం కొందరు మాత్రమే ముస్లిము సైనికులు రక్షణగా ఉండడం కనిపించింది. (ఖాలిద్ బిన్ వలీద్ తరువాత కాలంలో ఇస్లాంను స్వీకరించిన తరువాత గొప్ప సేనాధిపతిగా పేరు పొందిరి.) అతడు వెంటనే అవిశ్వాసుల మరో సేనాధిపతి అమర్ బిన్ అల్ ఆస్‌ను పిలిచి ఆ కనుమను చూడమని సలహానిచ్చెను. అమర్ బిన్ అల్ ఆస్ ఆ కనుమను చూడగానే జీవితములో గొప్ప అవకాశము లభించబోతుందని ఆనందపడిరి. ఆ ఇద్దరు సేనాధిపతులు పారిపోవుచున్న తమ సైన్యాన్ని శాంతింప జేసి, ముస్లిముల ప్రక్క నుండి తెలివిగా పర్వతమునెక్కిరి. ఆ కనుమ రక్షణకు కొద్ది మంది ముస్లింలు మాత్రమే కాపలాగా ఉన్నందున వారిని ముక్కలు ముక్కలుగా నరికి వెనుక నుండి ముస్లిం సైన్యంపై దాడి చేసిరి. వారి విజయానంద నినాదాలు విని పారిపోవుచున్న మిగితా సైన్యము కూడ తిరిగి మైదానంలోకి చేరుకొనెను. అవిశ్వాసులను వెంటాడుచు ముస్లింలు చిన్నాభిన్నమైనందున ముస్లిం సైన్యం ఈ ఆకస్మిక దాడిని సరైన పద్ధతిలో ఎదుర్కొనలేక పోయింది. మైదానంలో ఒక్కొక్క సైనికుడే కనిపించుచుండెను. కొందరిని వారు హతమార్చిరి. ఈ హటాత్పరిణామముతో ఆశ్చర్యపడుచు మిగితా వారు వెనుకకు వెళ్ళిపోయిరి. కొందరు అనుచరులు పరుగెత్తుకొచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు చేరిరి. వీరి సంఖ్య అత్యధికముగా 20 వరకు ఉండును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడిన ప్రాంతముపై అవిశ్వాసులు విరోచితముగా దాడికి దిగిరి. అనుచరులు ఒకరి తరువాత మరొకరు హుజూర్ (స)ను రక్షించుటకై తమ ప్రాణాలను వదులుచుండిరి. ఖడ్గ వీరులే గాకా విల్లుకారులు ఎత్తైన పర్వతముల నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై నిర్విరామంగా బాణాలు విసురుచుండిరి. ఖురైష్ వంశీయులైన తల్హా (రజి) మక్కా ముహాజిర్లలో ఒకరు. శత్రువు బాణాలన్ని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముఖముపై విసరడంను చూసి తన హస్తమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమునకు అడ్డుగా పెట్టిరి. లక్ష్యముపై పడుచున్న బాణము వెనుక పాత్రుడైవ అనుచరుడు తన హస్తముపై పడుచుండెను. కాని వీరుడు, విశ్వాస పాత్రుడైన అనుచరుడు తన హస్తమును కదలనివ్వలేదు. ఇలా బాణాలు పడుచుండగానే తల్హా (రజి) హస్తము తీవ్ర గాయాలపాలై నిరుపయోగమయ్యెను. రెండవ హస్తము మాత్రమే పని చేయసాగెను. చాలా సంవత్సరాల తరువాత నాలుగవ ఉత్తరాధికారి హయాంలో ముస్లిముల మధ్య యుద్ధము సంభవించినప్పుడు ఒక శత్రువు తల్హా (రజి)ను ఒంటి చేతివాడని పరిహసించెను. మరో అనుచరుడు ఇట్లనెను. ఇతడు ఒంటి చేతి వాడే అయినను ఎంతో అదృష్టవంతుడు. తల్హా (రజి) ఈ హస్తము రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును రక్షించుటలో నిరుపయోగమైన విషయము నీకు తెలుసా?. ఉహద్ యుద్ధము తర్వాత ఒకడు తల్హా(రజి)ని ఇట్లడిగెను. బాణములు మీ హస్తముపై పడుచుండగా మీకు నొప్పి కలుగలేదా?, అహాకారములు వెలువడలేదా?. అందుకు తల్హా (రజి) ఇట్లు సమాధానమిచ్చిరి. నొప్పి కలిగెను. అహాకారములు కూడ వెలువడుచుండెను. కాని అహా అన్నచో నా చేయి కదిలి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమునకు బాణములు తగులునని నేను అహా అని కూడ అనలేదు.

కాని ఇంత పెద్ద సైన్యమును ఈ కొద్ది మంది ఎంత వరకు ఎదురించగలరు. అవిశ్వాసుల పెద్ద సమూహము ముందుకు వచ్చెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ఉన్న సైనికులను వెనక్కి నెట్టి వేసెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పర్వతము వలే ఒంటరిగా నిలిచివుండగా ఒక రాయి వచ్చి హుజూర్(స)శిరస్త్రానమునకు తగిలెను. ఫలితముగా హుజూర్(స) శిరస్త్రానపు మొల ఒకటి తలలో దిగెను. వారు స్పృహ తప్పి వారి చుట్టు పోరాడుచు అమరులైన అనుచరుల శవాలపై పడిరి. ( ఇబ్నేహిషామ్, సంపుటి 2, పుట 84)

ఆ తరువాత మరి కొందరు హుజూర్ (స) శరీరమును రక్షించుటలో అమరులైనారు. వారి శవాలు కూడ హుజూర్ (స) శరీరంపై పడినవి. అవిశ్వాసులు హుజూర్ (స) శరీరము శవాల క్రింద పడి ఉండడంను చూసి హుజూర్ (స) కూడ హతులైనారని భావించిరి. కనుక మక్కా సైన్యము తమ వరుసలను క్రమ బద్దీకరించుకొనుటకు వెనుకకు జరిగెను. హుజూర్ (స) చుట్టు ఉన్న అనుచరులను అవిశ్వాసుల సైన్యము వెనక్కి నెట్టివేసెను. వారిలో హజ్రత్ ఉమర్ (రజి) కూడ వుండిరి. మైదానములో యుద్ధము చేయు వారెవరు లేరని చూచి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారని వారికి నమ్మకము కలిగెను. తర్వాత కాలంలో ఒకేసారి ఖైసర్, కిస్రాను గొప్ప సాహసంతో ఎదుర్కొన్న వ్యక్తి, ఎన్నడు భయపడని వ్యక్తి, ఎప్పుడు ఆందోళనకు గురి కాని వ్యక్తి ఒక బండరాయిపై కూర్చొని పిల్లల వలె భోరున విలపించసాగిరి. ముస్లిం సైన్యము విజయము పొందినప్పుడు ఆకలి వలన మాలిక్ (రజి) నామము ఒక అనుచరుడు వెనక్కి వెళ్ళి యుండెను. వారు (రజి) రాత్రి నుండి ఏమియు భుజించలేకుండిరి. విజయము తరువాత కొన్ని ఖర్జూరములు తిని ఆకలి తీర్చుకొనుటకు వారు వెనక్కి జరిగిరి. వారు విజయానందములో తిరుగుచుండిరి. తిరుగుచూ తిరుగుచూ హజ్రత్ ఉమర్ (రజి) వద్దకు చేరుకొని హజ్రత్ ఉమర్ (రజి) విలపించుటను చూసి ఆశ్చర్యమునకు గురిఅయి ఉమర్ మీకేమైనది?. ఇస్లాం విజయము నొందినప్పుడు మీరు ఆనందించవలెనా? లేక దు:ఖించవలెనా? అని అడిగిరి. ఉమర్ ఇట్లు సమాధానమిచ్చిరి. మాలిక్! బహుశా విజయము తర్వాత వెంటనే నీవు వెనక్కి పోయి ఉండవచ్చును. అవిశ్వాసుల సైన్యము ఆ కనుమ నుండి దిగి వచ్చి ఇస్లాం సైన్యముపై దాడి చేసెను. ముస్లిములు చిన్నా భిన్నమైనందున శత్రువులను ఎదురించలేక పోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, కొందరు అనుచరులతో కలసి శత్రువులతో పోరాడుటకు నిలిచిరి. అలా పోరాడుచూ వారు అమరులైన విషయం నీకు తెలియకుండవచ్చును. ఆ సమాధానం వినగానే మాలిక్ (రజి) ఇట్లనిరి. ఉమర్! ఇదే

నిజమైనచో మీరిక్కడ కూర్చొని ఎందుకు ఏడుస్తున్నారు. మన ఆదర్శ మూర్తి వెళ్ళిన లోకానికే మనము కూడ వెళ్లవలెను అని తెల్పుచూ వారి చేతులో నున్న చివరి ఖర్జురము వారు నోట్లో వేసుకొనుటకు బదులు ఓ ఖర్జూరమా! స్వర్గము మరియు మాలిక్‌ల మధ్య నీవు తప్ప మరేమి అడ్డులేదని అనుచూ ఆ ఖర్జూరమును క్రింద పడవేసి, ఖడ్గము పట్టుకొని శత్రువుల సైన్యములో చొచ్చుకు పోయిరి. మూడువేల మందిని ఒక్కడు ఎలా ఎదురించగలడు?. కాని దైవ ఆరాధాన చేయు ఒక్క ఆత్మ అనేకులకు భారమగును. మాలిక్‌ను ఇంత ధైర్యముతో పోరాడుచుండగా శత్రువు కూడ ఆశ్చర్యపోయెను. తుదకు గాయాల పాలై వారు(రజి) కూడ పడిపోయినను శత్రువు సైనికులపై దాడిని కొనసాగించిరి. అందుకే మక్కా అవిశ్వాసులు ప్రతీకారముతో రగిలిపోవుచూవారిపై తీవ్రంగా దాడి చేసిరి. యుద్ధము తరువాత వారి కోసము అన్వేషించగా వారి శవము 70 గాయాలతో ముక్కలుగా లభించినది. వారి శరీరాన్ని గుర్తించుట చాలా కష్టతరమయ్యెను. తుదకు ఒక వ్రేలుచూసి వారి సోదరి వారిని గుర్తించి ఇది మా సోదరుని శవమని గుర్తించిరి.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ఉన్నటువంటి అనుచరులు అవిశ్వాసుల సమూహము ద్వారా వెనక్కి నెట్టబడి యుండిరి. అవిశ్వాసులు వెనకకు వెళ్ళగానే మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు వారు ప్రోగైనారు. హుజూర్ (స) పవిత్ర శరీరమును వారు ఎత్తుకొనిరి. ఉబేదహ్ బిన్ అల్ జర్రాహ్ అను సహచరుడు తన దంతములతో హుజూర్ (స) తలలో దిగిన మొలను బయటికి లాగిరి. ఆ క్రమంలో వారి (రజి) రెండు దంతములు విరిగిపోయెను. కొద్ది క్షణాలలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్పృహలోకి వచ్చిరి. ముస్లిములు మరల ఏకము కావలెనని అనుచరులను మైదానపు నలువైపులలో పంపిరి. పారిపోయిన సైన్యం మరల ప్రోగవడం మొదలుపెట్టినది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని తీసుకొని పర్వతపు శిఖరమునకు వెళ్ళిపోయిరి. పర్వతము శిఖరమున సైన్యము నిలబడి యుండగా అబూసుఫ్యాన్ గట్టిగా వేమ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చినామని అరిచెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువు ముస్లిం సైన్యం వాస్తవ పరిస్థితిని తెలుసుకొని మరల దాడి చేయుటకే ఇలా ఎత్తుగడలు వేస్తున్నాడని గ్రహించి అబూసుఫ్యాన్ ప్రకటనకు ఎలాంటి సమాధానమివ్వలేదు. మరోవైపు ముస్లింల నుండి ఎలాంటి సమాధానం రానందున బహుశా తన ప్రకటణయే సత్యమని అబూసుఫ్యాన్ భావించెను. ఆ తరువాత అబూసుఫ్యాన్ మరల గట్టిగా వేము అబూబకర్(రజి)ను కూడ హతమార్చినాము అని అరిచెను. అందుకు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్(రజి)ను ఎలాంటి సమాధానం ఇవ్వకూడదని వారించిరి. ముసల్మానుల నుండి ఎలంటి సమాధానం రాకపోవడంతో తన ప్రకటణయే సరైనదని అబూసుఫ్యాన్ భావించి, మూడవ సారి గట్టిగా అరుస్తూ మేము ఉమర్ (రజి)ను కూడ హతమార్చినాము అని ప్రకటించెను. వాస్తవానికి ఉమర్ (రజి) ఎంతో ఆవేశం, ఉద్రేకము గల వ్యక్తి. అందుకే వారు(రజి) అతనికి మేము సజీవంగానే ఉన్నాము, మీతో యుద్ధము చేయుటకు కూడ సిద్ధముగానే ఉన్నాము అని సమాధానము ఇచ్చుటకు సిద్ధపడుచుండగా ముస్లింలను మరల ఆపదలకు గురిచేయకుము అని రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి(రజి)ను సమాధానము నివ్వకుండా నివారించి, కొద్ది సేపు మౌనంను పాటించమని ఆదేశించిరి. ఫలితముగా అవిశ్వాసులకు తాము ఇస్లాం స్థాపకులను, వారి కుడి, ఎడమలను కూడ హతమార్చినామని నమ్మకం కలిగెను. కనుక అబూసుఫ్యాన్ మరియు అతని సహచరులు ఇట్లు నినాదించిరి. అఅలు హుబుల్ అఅలు హుబుల్ అనగా మా గౌరవ విగ్రహము హుబుల్ గొప్పది. నేడు ఇది ఇస్లాంను అంతమొందించెను. తన మరణ ప్రకటనపై, అబూబకర్ మరణ ప్రకటనపై, ఉమర్ మరణ ప్రకటనపై మౌనము వహించమని ఆదేశించిన రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం క్షతగ్రాతులైన ముస్లిములపై అవిశ్వాసుల సైన్యము దాడిచేసి పిడికెడు ముస్లిములను వారు హతమార్చుదురని భావించి యుండిరి. ఇప్పుడు ఏకైక అల్లాహ్ గౌరవ సమస్య ఏర్పడెను. అన్యారాధన నినాదం మైదానంలో వినిపించెను. కనుక వారి హృదయము చలించి పోయెను. వారు ఎంతో ఉద్రేకముతో అనుచరుల వైపు చూచుచు మీరు సమాధాన మెందుకు ఇవ్వరని ప్రశ్నించిరి. మేము ఏమని సమాధానము ఇవ్వాలని అనుచరులు అడుగగా, అల్లాహ్ అలాఅ వ అజల్లు అనుము. అనగా హుబుల్ విగ్రహము గొప్పదని మీరు అబద్ధమాడుచున్నారు. ఏకైక అల్లాహ్ గొప్పవాడు. అతడికి ఎవరు సమానులు లేరు. ఈ రకముగా వారు మేము బ్రతికే వున్నామను వార్తను శత్రువులకందించిరి. ఈ ధైర్యము, ఈ సాహసముతో కూడిన సమాధానము అవిశ్వాస సైనికులపై ఎంత ప్రభావము చూపినదనగా వారి ఆశలు ఆవిరై పోయెను. వారి ముందు పిడికెడు క్షతగాత్రులైన ముస్లిములుండినను వారిపై దాడి చేసి యుద్ధ చట్టముల ప్రకారము వారిని హతమార్చడం సాధ్యమై యుండెను. కాని వారు మరల దాడి చేసే సాహసం చేయలేక పోయిరి. లభించిన విజయమే ఎక్కువన్నట్లు సంబరాలు జరుపుకొనుచూ మక్కాకు తిరిగి పోయిరి.

ఉహద్ యుద్ధములో ప్రత్యక్ష విజయము లభించినను మరో కోణంలో ఓటమి తప్పలేదు. కాని ఈ యుద్ధము ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము. ఈ యుద్ధములో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము ముస్లిములకు మొదట విజయము లభించెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం వారి చిన్నాన్న హమ్జ (రజి) యుద్ధములో సంహరించబడిరి. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం అవిశ్వాస సైన పతాక రోహితుడు హతమార్చబడెను. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి మేరకు స్వయముగా హుజూర్ (స) గాయపడిరి. ఎంతో మంది అనుచరులు ప్రాణాలర్పించిరి. అయినను గొప్ప విశ్వాసము, స్వచ్ఛతను ప్రదర్శించు అవకాశము ముస్లిములకు లభించెను. దాని ఉదాహరణచరిత్రలో మరెక్కడా కానరాదు. ఈ విశ్వాసము, స్వచ్ఛతకు సంబంధించిన పలు సంఘటనలు ముందే వివరించబడినవి. మరో సంఘటన కూడ ఇచట ప్రస్తావించదగ్గది.

ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఉన్నందున అనుచరుల విశ్వాసము ఎంత ధృడపడిందో దీని ద్వారా మనకు స్పష్టమగును. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కొందరు అనుచరులతో కలసి పర్వత తీరమునకు వెళ్ళిపోయిరి.

శత్రువు కూడ వెనక్కి పోయినప్పుడు మైదానముకు వెళ్ళి గాయపడిన వారి స్థితిగతులను తెలుసుకొనుటకు హుజూర్ (స) కొందరు అనుచరులను పంపినారు. ఒక అనుచరుడు మైదానములో వెతుకుచూ క్షతగాత్రుడైన ఒక అన్సారీ వద్దకు చేరుకొనెను. అతనిని అపాయకరమైన స్థితిలో కొన ఊపిరితో ఉన్నట్లు చూసిరి. ఈ అనుచరుడు వారి వద్దకు వెళ్ళి అస్సలాము అలైకుం అని తెలుపగా, వారు గజ గజ వణుకుతున్న తన హస్తము పైకి లేపి వారి హస్తము పట్టుకొని ఇట్లనెను. ఎవరైనా సోదరుడు వచ్చునని నేను నిరీక్షించుచుంటిని. వారు ఆ అనుచరున్ని ఇట్లడిగిరి. మీ పరిస్థితి అపాయకరంగా ఉన్నది. మీరు మీ బంధువులకు ఏదైనా సందేశం ఇవ్వదలిచారా?. ఆ చనిపోతున్న అనుచరుడు ఇట్లనెను. అవునవును!. నా బంధువులకు నా సలాం అందించుము. నేను చనిపోతున్నాను. కాని ఒక పవిత్రమైన దైవ న్యాసము ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిని మీలో వదిలి వెళ్ళుచున్నాను. ఓనా సోదరులారా! బంధువులారా! వారు నిజమైన ప్రవక్త. వారి రక్షణకై మీ ప్రాణాలర్పించుటకు మీరు వెనుకాడరని నా మరణాదేశమును గుర్తుంచుకుంటారని నేను ఆశించుచున్నాను. (మోతా, జర్ఖాని)

చనిపోవుచున్న వ్యక్తి హృదయములో వేలాది విషయములు తమ బంధువులకు చెప్పాలని ఆలోచించును. కాని వీరు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఉన్నందున పూర్తిగా నిస్వార్థులైపోయారు. వారికి తమ కుమారులు, భార్య పిల్లలు, ధనము స్థిరాస్తులు ఏమి గుర్తుకు రాలేదు.వారికి కేవలం ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రమే గుర్తుకువచ్చిరి. ప్రపంచ మోక్షము వారి ద్వారనే సాధ్యమని వారికి తెలిసి యుండెను. మేము మరణించిన తరువాత మా సంతానము బ్రతికివున్నను వారు చేసే ఘనకార్యమేమిలేదు. కాని ఈ మోక్ష ప్రదాత రక్షణలో వారు తమ ప్రాణాలు త్యాగము చేసినచో మా కుటుంబము అంతమగును. కాని ప్రపంచము జీవించును. షైతాన్ ఆధీనములోనున్న మానవునికి మరల మోక్షము లభించును. మా కుటుంబీకుల జీవితముకంటే మానవ జాతి జీవితము, మోక్షము వేల రేట్లు అధిక విలువగలదని వారు భావించిరి.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షతగాత్రులను, అమరులైన వారిని ఒక చోట చేర్చిరి. క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేయబడెను. అమరులను సమాధి చేయుటకు ఏర్పాట్లు చేయబడెను. క్రూరులైన మక్కా అవిశ్వాసులు అమరులైన ముస్లిముల ముక్కులు, చెవులు, కోసివేసినట్లు వారికి తెలిసెను. ముక్కు చెవులు కోయబడిన వారిలో వారి (స) చిన్నాన హజ్రత్ హమ్జ(రజి) కూడ వుండిరి. ఈ దృశ్యమును చూచి హుజూర్ (స) బాధపడుచూ ఇట్లనిరి. మేము అధర్మమని భావించు విశయమును అవిశ్వాసులు తమ కర్మలతో ఈ ప్రతీకారమును ధర్మబద్ధము చేసిరి. కాని అప్పుడు అల్లాహ్ ద్వారా ఇట్లు దైవవాణి అందెను. అవిశ్వాసులు ఏమి చేసినను వారు అనుభవించెదరు. కాని మీరు సదా కరుణ, న్యాయముతో వ్యవహరించుము.

ఉహద్ యుద్ధము నుండి తిరోగమనం మదీనా వారి త్యాగవంతమైన భావాలు.

ఇస్లాం సైన్యము మదీనాకు తిరిగి రాక ముందే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారని, ముస్లిముల సైన్యము చిన్నాభిన్నమైనదను వార్త మదీనాకు చేరి యుండెను. మదీనా మహిళలు, పిల్లలు ఉహద్ వైపు పరుగెత్తుచుండిరి. చాలా మందికి మార్గమధ్యలోనే నిజము తెలియడంతో వారు అక్కడే ఆగిపోయిరి. కాని బనూ దీనార్ తెగకు చెందిన ఒక మహిళ వెఱ్ఱితనంతో ఉహద్‌కు చేరుకొనెను. ఉహద్‌లో ఆ మహిళ, భర్త, సోదరుడు, తండ్రి హతమార్చబడిరి. మరో కథనము ప్రకారము ఒక కుమారుడు కూడ హత్య చేయబడి యుండెను. ఆమె ఉహద్ వెళ్ళుచుండగా నీ తండ్రి చనిపోయాడని తెలిపినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా ఉన్నారో? నాకు తెలుపమని ఆమె ప్రశ్నించిరి. వార్తనిచ్చు వ్యక్తికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమముగా ఉన్నారనే విషయం తెలిసినందున మరోసారి ఆమెతో నీ భర్త చనిపోయాడని, సోదరుడు చనిపోయాడని, కుమారుడు చనిపోయాడని తెలుపుచుండెను. కాని ప్రతి సారి ఆమె మా ఫలల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అని ప్రశ్నించసాగిరి. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇదేమి చేశారు అని ప్రశ్నించుచుండెను. ఈ వాక్యము సాధారణంగా తప్పుగా భావించబడును. అందుకే చరిత్రకారులు దాని భావమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఏమి జరిగినదని వ్రాసిరి. కాని వాస్తవానికి ఈ వాక్యము తప్పుకాదు. స్త్రీల మనోభావాల ప్రకారం ఇది సరైన వాక్యమే. స్త్రీలు చాలా ఉద్వేగభరిత భావాలు కలిగి ఉందురు. వారు చాలా సార్లు శవాలను సజీవులుగా ఊహించుకొని సంబోధింతురు. కొందరు మహిళలు తమ భర్తలు, కుమారులు మృతి చెందినప్పుడు వారిని ఉద్దేశించి ఇలా మాట్లాడుతుంటారు. ఉదాహరణకు నన్ను ఎవరి బాధ్యతలో వదిలిపోతివి?, కుమారుడా! ఈ వృద్ధాప్యంలో ఎందుకు నాతో ముఖము చాటేశావు?. అధిక బాధలో మానవుల ద్వారా సహజంగా వెలువడే సున్నితమైన స్పందన ఇది. ఈ విధముగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణ వార్త విని ఈ స్త్రీ స్పందించెను. వారు పరమపదించారని నమ్ముటకు ఆమె సిద్ధముగా లేకుండెను. మరోవైపు ఈ వార్తను ఖండించే అవకాశము లేకుండెను. అందుకే భరించలేని బాధలో అయ్యో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎందుకిలా చేశారని అనుచుండెను. అనగా ఇంతటి విశ్వాసపాత్రుడు మాకీ దు:ఖము కలిగించుటకు ఎలా సిద్ధపడ్డారని అర్థము.

అమెకు తండ్రి, సోదరుడు, భర్త, కుమారుని పట్ల బాధ లేదని ఆమె నిజమైన భావాలను ప్రజలు అర్థము చేసుకొనిరి. అప్పుడు ఓఫలాన కుమారుని తల్లి! నీవు కోరుకున్నట్లు అల్లాహ్ దయతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమముగానే ఉన్నారని తెలిపిరి. వారెక్కడున్నారో నాకు చూపమని ఆమె వెదుకొనగా, వారక్కడున్నారు, ముందుకు సాగుమని, తెలిపిరి. ఈ మహిళ పరుగెత్తి హుజూర్ (స) వద్దకు చేరుకొనెను. వారిని పట్టుకొని ఇట్లనెను. అనగా ఓ రసూలుల్లాహ్ ! నా తల్లిదండ్రులు మీకు అంకితమవుదురు గాకా! మీరు సురక్షితముగా వున్నచో మరెవరు చనిపోయినా నాకు బాధ లేదు.

# ఆ౹ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర

## (నీతి నిజాయితి రూపంలో)

**ఉపన్యాసం : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్.**

అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయము కొరకు ధృఢముగా నిలువుము. న్యాయము కొరకు సాక్షులై యుండుము. ఒక జాతి పట్ల మీకు యున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక! న్యాయము చేయుము. ఇది ధర్మమునకు అత్యంత సమీపము. (అల్ మాయిదహ్:9)

'అదల్ ' ప్రాథమిక అర్థమేమనగా ఇరువైపుల సమానత్వము. అతి అల్పము కాక మధ్యేమార్గమును అవలంభించుటయే 'అదల్' అనబడును.

పవిత్ర ఖుర్అన్‌లో న్యాయము. నిజాయితి కొరకు 'ఖిస్త్' అను పదము కూడ వచ్చినది. ఇప్పడే పఠించిన అల్‌మాయిదహ్ అధ్యాములోని 9వ సూక్తిలో కూడ అదల్, ఖిస్త్ అను రెండు పదములు వాడబడినవి. ఈ రెండు ఒకే అర్థము కలిగియున్నవి. కాని వీటిలో స్వల్ప తేడా ఏమనగా ఇద్దరు వ్యక్తులతో సమానంగా వ్యవహరించినచో అదల్ అనబడును. కాని ఖిస్త్‌లో ఇతరునితో పోటీ యుండును. అనగా మరొకరి హక్కులను, అవసరాలను ఎలాంటి తగ్గుదల చేయకుండా పూర్తిగా చెల్లించుట.

ఆ౹హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ సమయమున అరబ్ దేశ స్థితి ఎట్లుండెననగా అక్కడ న్యాయము, నిజాయితి నామరూపాల్లేకుండా పోయెను. Might is rigth అనగా బలమున్న వానిదే సొమ్ము అను చట్టము కొనసాగుచుండెను. సమాజము పాచీన ఆచారములు, అలవాట్లలో పడియుండెను. జాతుల మధ్య యుద్ధము సర్వసాధారణమై యుండెను. సహచరులకు ఒక్క పిలుపు ఇస్తే చాలు సంవత్సరముల కొద్ది ప్రతీకార హత్యల పరంపర కొనసాగేది. ప్రతిపక్ష ఒంటెను హతమార్చిన ప్రతీకారముతో మొదలైన బసూస్ యుద్ధము 40 సం౹౹ల వరకు పరస్పరం హత్యల పరంపర కొనసాగినది. స్త్రీ, పురుషులను బంధించి బానిసలుగా మార్చుకొను ఆచారము మామూలై పోయెను. స్త్రీలకైతే అనగా కూతురు పరంగా గాని, భార్య పరంగా గాని, తుదకు తల్లి పరంగా గాని ఎలాంటి వ్యక్తిత్వము లేకుండెను. ఇటువంటి సమాజములో అల్లాహ్ తఆలా తరపున మానవవరోపకారి హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిరి. పవిత్ర ఖుర్అన్ శాసనము అవతరించడం మొదలయ్యెను. క్రమ క్రమంగా జంతువులను మానవులు, మానవులను సత్‌ప్రవర్తన గల మానవులు, సత్‌ప్రవర్తన గల మానవులను దైవభీతి గల మానవులు, దైవభీతి గల మానవులను దైవ రూపులు గల మానవులుగా మార్చు మహిమ ప్రత్యక్షమయ్యెను.

అహ్మదియ్య జమాఅత్ సంస్థ వ్యవస్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం గారు ఈ మహిమను తమ పద్యములో ప్రస్తావించుచు ఇట్లనిరి.

کہتے ہیں یورپ کے ناداں یہ نبی کامل نہیں     وحشیوں میں دیں کو پھیلانا یہ کیا مشکل تھا کار

پر بنانا آدمی، وحشی کو ہے اک معجزہ     معنی رازِ نبوت ہے اسی سے آشکار

అనగా ఈ ప్రవక్త సంపూర్ణుడు కాడని యూరప్ అవివేకులందురు. మూర్ఖులలో ధర్మమును వ్యాపింపజేయుట కష్టమైన పనేమి కాదు. కాని మూర్ఖున్ని మానవునిగా తీర్చిదిద్దడమే ఒక మహిమ. ప్రవక్తృత్వ భావము దీనితోనే స్పష్టమగును.

ఇదే విధముగా తమ అరబ్బి పద్యములో ఇట్లు పేర్కొనిరి.

صَادَفْتَهُمْ قَوْمًا كَرَوْثٍ ذِلَّةً     فَجَعَلْتَهُمْ كَسَبِيكَةِ الْعِقْيَانِ

అనగా ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు అరబ్ జాతిని నీచమైన పేడ వలె పొంది తమ పవిత్ర శక్తితో, తమ శిక్షణ ప్రభావముతో వారిని స్వర్ణ కంకణముగా మార్చి వేసిరి.

గౌ౹౹ శ్రోతలారా! ఆ౹హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయము, నిజాయితిని వివరించుట ఒక రకంగా కష్టమే. ఎందుకనగా ప్రతి సందర్భమున వారు న్యాయమును దాటి ఉపకారమునుకు చేరుతారు. ఆ౹హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రుణము తీసుకొని తిరిగి ఇచ్చేటప్పుడు ఎప్పడైనా ఎక్కువ ఇవ్వని సందర్భమే లేదని చెప్పచుంటారు.

ఈ సంక్షిప్త పరిచయం తరువాత నేను న్యాయము, నిజాయితి అంశములో మొట్ట మొదటగా ఆ౹హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ జీవితము గురించి కొంచమైనా చెప్పదలచినాను. ఎందుకనగా తమ గృహములో న్యాయము, నిజాయితిని పాటించని వ్యక్తి సమాజములో ఈ లక్షణములో ఎలా ఉత్తమ ఆదర్శముగా నిలువగలుగును.

మన నాయకులైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గొప్పతనము చూడండి! దివారాత్రులు దైవ శాసనము అవతరించుచున్నది. ఖాతమ్నబియ్యీన్ స్థాయి లభించినది. قَابَ قَوْسَيْنِ أَوْ أَدْنَىٰ శుభవార్త లభించినది. వారి పవిత్ర హస్తమును అల్లాహ్ తఆలా తన హస్తముగా పేర్కొనెను. మీకు అల్లాహ్ ప్రేమ కావలసినచో ఈ ప్రవక్త సల్లం అనుసరణ, ప్రేమ అనివార్యమని సకల జనులకు సందేశము అందించబడుచున్నది. కాని రెండవ వైపు వారి స్థితి ఎట్లుండెననగా వారిట్లు తెలిపిరి. أَنَا النَّبِيُّ لَا كَذِبْ నేను నిస్సందేహముగా దేవుని ప్రవక్తను, అతని సన్నిహితున్ని. ఇందులో ఎలాంటి అనుమానము, అతిశయోక్తి లేదు. కాని దీనికి తోడు ఇంకను ఇట్లనిరి. أَنَا ابْنُ عَبْدُ الْمُطَّلِبْ నేను ఒక దాసున్ని, అబ్దుల్ ముత్తలిబ్ కుమారున్ని.

మరో సందర్భమున ఇట్లనిరి. واللهِ مَا أَدْرِيْ وَأَنَا رَسُوْلُ اللهِ مَا يُفْعَلُ بِهٖ నిశ్చయముగా నేను అల్లాహ్ ప్రవక్తను. అయినను నాతో ఏలా వ్యవహరించబడునో తెలియదని నేను దైవ ప్రమాణముగా తెలుపుచున్నాను.

రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు నేను విన్నానని హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిరి. ఎవరిని అతని కర్మ స్వర్గములో చేర్పించదు. ఓ రసూలుల్లాహ్! మీరు కూడ మీ కర్మల కారణముగా స్వర్గములో ప్రవేశించరా ! అని ప్రజలు అడగగా వారిట్లనిరి. وَلَا أَنَا إِلَّا أَنْ يَتَغَمَّدَنِيَ اللهُ بِفَضْلِهٖ وَرَحْمَتِهٖ అవును అల్లాహ్ శుభము, అతని కరుణ నన్ను ఆవహించనిదే నేను కూడ నా కర్మల వలన స్వర్గములో ప్రవేశించను.

⌑ వారి సంసార జీవితమును పరిశీలించగా మొట్ట మొదటగా ఒక ధనవంతురాలు, అనుభవజ్ఞురాలు, అన్ని తెలిసిన 40 సం౹౹ల ఒక స్త్రీ హజ్రత్ ఖదీజా (రజి.) ప్రస్తావన ముందుకు వచ్చును. ఆమె ఒక 25 సం౹౹ల యువకుని సత్కార్యము, ధర్మబద్ధత, నీతి, నిజాయితి చర్చ విని మాత్రమే కాక తమ వ్యాపార సరుకులను అతని వెంట పంపి అతని నిజాయితిని పరీక్షించిన తరువాత ఆ౹హజ్రత్ సల్లల్లాహు

అలైహి వసల్లంతో నికాహ్ కొరకు సందేశము పంపిరి. వివాహము అయిన తరువాత వారి మధ్యేమార్గ, నిష్కల్మషముతో నిండిన జీవితము, వారి గొప్ప సద్గుణములతో లబ్ధి పొంది అల్లాహ్ తఆలా తరపున మొదటి సువార్తవాణి అందగానే సహృదయముతో వారిని విశ్వసించిరి. వారికి ఈ ప్రవక్తృత్వ సందేశము అందగానే వారి ఆందోళనను దూరము చేయుచు ఇట్లు ప్రోత్సహించిరి. ఓ నా యజమాని! మీరెందుకు ఆందోళన చెందుచున్నారు. మీరెన్నడు విఫలము కారు. అల్లాహ్ ప్రమాణముగా నేను సాక్ష్యమిచ్చుచున్నాను.

كَلَّا وَاللهِ لَا يُخْزِيكَ اللهُ أَبَدًا إِنَّكَ لَتَصِلُ الرَّحِمَ وَتَقْرِي الضَّيْفَ

وَتَحْمِلُ الْكَلَّ وَتَصْدُقُ الْحَدِيثَ وَتَكْسِبُ الْمَعْدُومَ وَتُعِينُ عَلَى نَوَائِبِ الْحَقِّ.

అనగా అల్లాహ్ తఆలా మిమ్ములను ఎన్నడు విఫలము చేయడు, మీరు బంధువులకు మర్యాదలు చేస్తారు, బలహీనుల భారమును మోస్తారు, ప్రపంచములో కనుమరుగైన ప్రవర్తనలు మీలో గలవు, ఆతిథ్యమిచ్చుటలో ఎవరు మీకు సాటి లేరు. ప్రజల నిజమైన బాధలలో వారికి సహాయము చేస్తారు.

హజ్రత్ ఖదీజా (రజి.) త్యాగము, విశ్వసనీయతను ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జీవితములో సదా గౌరవముతో చూసినారు. మరణము తరువాత కూడ సదా ఆప్యాయత, ప్రేమపూర్వక భావాలతో గుర్తుంచుకున్నారు. గృహములో ఎప్పడైనా జంతువును బలిదానమిచ్చినచో దాని మాంసము హజ్రత్ ఖదీజా (రజి.) స్నేహితురాళ్లకు కూడ పంపాలని ఆదేశించేవారు.

⌑ వారి మరో పవిత్ర భార్య గురించి ప్రస్తావింతును. హజ్రత్ సఫ్యా బిన్తె హుయ్యి యూదుల జాతులైన బనూ నజీర్, బనూ ఖురైజకు చెందిన రాజకుమారి. ఖైబర్ యుద్ధములో వారి తండ్రి, సోదరుడు, భర్తతో పాటు ఇంకా అనేక బంధువులు హతమైరి. అతి దుఃఖకర స్థితిలో బందీ అయి సఫ్యా వచ్చిరి. ఈ రాజకుమారి మీకు తప్ప మరొకరికి భావ్యకారని అనుచరులు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అనిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని సత్కరించి, మీరు మీ ధర్మమును పాటించ దలచినచో పాటించవచ్చునని అనిరి. కాని అల్లావ్హ్, అతని ప్రవక్తను అనుసరించినచో మీకు మేలు జరుగునని అనిరి. నేను మిమ్ములను సత్యులుగా భావించుచున్నాని సఫ్యా అనిరి. నిస్సందేహముగా నేను సత్యుడనే కాని నిర్ణయించుకునే అధికారము మీకు గలదని వారనిరి. అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ఇస్లాంను సఫ్యా స్వీకరించిరి. అందుకు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వాతంత్ర్యము ప్రసాదించిరి. దీని తరువాత కోరినచో సఫ్యా తమ కుటుంబ సభ్యుల వైపు పోవచ్చును లేదా తమ నికాహ్‌లో రావచ్చునని వారు ఆమెపై నిర్ణయము వదిలిపెట్టిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నికాహ్‌లో రావడానికే హజ్రత్ సఫ్యా ఇష్టపడిరి. ఇలా వారి ఇష్టపూర్వకముగా వారితో నికాహ్ జరిగినది. వారి స్వాతంత్ర్యమునే వారికి మెహర్ హక్కుగా నిర్ణయించిరి.

హజ్రత్ సఫ్యా రజి. ఇట్లు తెలిపిరి. నేను బంధీగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరైనప్పడు వారి కంటే ఎక్కువ అయిష్టమైన వ్యక్తి మరొకరు లేకుండిరి. కాని ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికిట్లు తెలిపిరి. మీ జాతి ముస్లిములతో ఈ రకంగా వ్యవహరించెను. నీ తండ్రి నాకు వ్యతిరేకంగా అరబ్ మొత్తమును సమకూర్చి తీసుకొచ్చెను. మాపై మొదటగా దాడి కూడ అతడే చేసెను. కావున విధి లేక మీ జాతితో యుద్ధము చేయవలసి వచ్చెను. ఈ వాస్తవాలను విని, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయము, నిజాయితి, అనంతరం వారితో చేయబడిన సత్యవవహారము, ఉపకారము వలన వారెంతగా ప్రభావితమైనారనగా వారిట్లు తెలిపిరి. "నేను వారి వద్ద నుండి నిలబడినప్పడు వారి కంటే ఎక్కువ ప్రియమైన వ్యక్తి మరొకరు లేకుండెను." (అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వబారిక్ వసల్లిమ్.) اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّبَارِكْ وَسَلِّمْ.

గౌ॥ శ్రోతలారా! మదీనా కాలములో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వయసు 50 స॥లు దాటెను. కాని శిక్షణ, జాతీయ అవసరాల కొరకు మాత్రమే వారు బహుభార్యలను వివాహమాడవలసి వచ్చెను. ఏక కాలంలో వారి సంరక్షణ, శిక్షణలో తొమ్మండుగురు భార్యలుండిరి. కాని ఎన్నడు వారి బాధ్యతల నుండి ఆందోళన చెందలేదు. ఎంతో మంచి ఏర్పాట్లతో, గొప్ప న్యాయముతో, నీతి, నిజాయితితో అందరి హక్కులు చెల్లించిరి. అందరిని ఒప్పించిరి. అస్ర్ నమాజ్ తరువాత తమ వంతు యున్న భార్య గదికి మగతా భార్యలందరిని పిలిపించుకునేవారు. ఒక్కో సారి స్వయముగా వారే అందరి భార్యల గదులకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకునేవారు.

ఈ పవిత్ర భార్యలందరి మధ్య సమానత్వము, న్యాయముగా వ్యవహరించినను వారిట్లు దుఆ చేసేవారు. మానవునిచే సాధ్యమైనంత వరకు నేను వీరితో న్యాయముగా వ్యవహరించిన విషయము నీకు తెలుసు. ఓ అల్లాహ్! హృదయముపై నాకు అధికారము లేదు. ఏదేని ప్రతిభ, సామర్థ్యము వలన నా హృదయము ఒకరి వైపు మ్రొగ్గినచో నన్ను క్షమించుము.

ఆరంభములో నేను అరబ్బుల మూర్ఖత్వము, క్రూరత్వము, హింసను ప్రస్తావించినాను. వారిలోని కొందరు వివేకులు ఇట్లు భావించిరి. శక్తివంతుడు బలహీనున్ని అణగదొక్కుట చాలా దౌర్జన్యము, తరచుగా జరిగే అంతర్యుద్ధములు, దోపిడీల వలన వందలాది గృహములు నాశనమైనవి, వేల కొద్ది పిల్లలు అనాథలైరి, ఇలా కొనసాగినచో దేశమంతా నాశనగును. కనుక ఈ క్రూరము, హింస నుండి మోక్షము పొందుటకు ఏకము కావలెను. కొందరు నాయకులు అనగా ఫజల్ బిన్ హారిస్, ఫజల్ బిన్ వరాఅ, ఫజల్ బిన్ ఫతాలా మొ॥ వారు కలిసి పరస్పరం ఒక ఒప్పందము చేసుకొనిరి. ఇందులో ఇట్లు ప్రతిజ్ఞ చేసి ప్రమాణము చేసిరి. అనగా పీడితునికి సహాయము చేయవలెను, హక్కు ఉల్లఘించబడిన వారి హక్కు ఇప్పించెదము. ఈ ప్రమాణము చేయువారిలో అధికుల పేరుతో ఫజల్ అని యున్నందున ఈ సమితి పేరు హిల్ఫుల్ ఫుజూల్ అని పెట్టబడెను. కాని ఈ ఒప్పందము కూడ నీటి బుడగగా మాత్రమే బుజువైనది. దీనిని ఆచరించు భాగ్యము ఎవరికి లభించలేదు. తుదకు హర్బె ఫుజ్జార్ మొ॥ అంతర్యుద్ధములలో చాలా మంది హతమైనప్పడు ఖురైషీయులలోని కొందరు పెద్దలు హిల్ఫుల్ ఫుజూల్‌ను మరల ప్రారంభించదలచిరి. అనంతరం ఖురైష్ నాయకుల ఒక సమావేశము జరిగినది. ఇందులో బనీ హాశిమ్, బనీ అసద్, బనీ జుహైరహ్, బనీ తమీమ్ మొ॥ వారు పాల్గొనిరి. ఈ నాయకులతో పాటు మన నాయకులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ ఆలిహి వలస్లం కూడ పాల్గొనిరి. అప్పడు వారు నవయువకులుగా యుండిరి. కాని ఈ ఒప్పందమును పునఃప్రారంభించినను ఏ వ్యక్తి కూడ తమ మూర్ఖత్వ ఆచారములను వీడి పీడితునికి సహాయము చేయు అనుగ్రహము పొందలేదు. దుఃఖితుని హక్కు చెల్లించుటకు కృషి చేయలేదు. ఈ ఒప్పందమును ఆచరించు అనుగ్రహము ఎవరికైనా లభించనదంటే కేవలం మన నాయకులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ ఆలిహి వలస్లం గారికే లభించినది.

ప్రవక్తృత్వ ప్రకటన తరువాత ఒక సంఘటన ఇట్లు జరిగినది. ఖురైష్ నాయకులు గుమికూడిన ఖానా కాబా వద్దకు ఒక

గ్రామీణుడు వచ్చి, అబూజహల్ నా కొంత నగదును పెట్టుకొని తిరిగివ్వడం లేదు, కనుక మీరు నాకు సహాయము చేయండి అని అనెను. వారు బాధించు ఉద్దేశముతో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహము చిరునామా చెప్పి అతని వద్దకు వెళ్లినచో అతడు నీకు సహాయము చేయవచ్చునని అనిరి. సహాయము చేయు ఉద్దేశముతో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్లినచో నవూజుబిల్లాహ్ అబూజహల్ వారిని అవమానించును. వెళ్లనిచో ఫిల్ఫుల్ ఫుజూల్ ఒప్పంద పునఃప్రారంభములో మీరు కూడ యుండిరి. కనుక సహాయము చేయుటకు ఎందుకు వెళ్లలేదని అనగలమని దుష్టులు భావించిరి.

ఏది ఏమైనప్పటికి ఆ వ్యక్తి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి తన గోడు వినిపించెను. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తక్షణమే అతని వెంట బయలుదేరి అబూజహల్ ఇంటికి చేరుకొనిరి. అబూజహల్ బయటికి రాగానే నీవు ఇతని రుణము ఎందుకు చెల్లించడం లేదని అనిరి. అతడు వెంటనే తిరిగి ఇంట్లోకి పోయి, నగదు తీసుకొచ్చి ఇచ్చి వేసెను. ఆ గ్రామీణుడు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కృతజ్ఞత తెలిపి తిరిగి వెళ్లిపోయెను.

ఖురైష్ నాయకులకు ఈ విషయం తెలియగానే వారు అబూజహల్‌ను తిట్టడం మొదలు పెట్టిరి. మమ్ములను ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకంగా ప్రోత్సహించుచుంటావు, కాని మేము వారిని నీ ఇంటికి పంపగానే నీవు అతనితో భయపడి నగదు చెల్లించితివి. అప్పుడు అబూజహల్ ఇట్లనెను. ఏమి జరిగినదో నేను మీకేమి చెప్పగలను. వారు నా ఇంటి గడపకు రాగానే ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుడి ఎడమ వైపు రుండు క్రూర ఒంటెలు నిలబడి యున్నట్లు చూసినాను. నేను కొంచమైనా దాటవేసినచో అవి నన్ను చీల్చి వేయుటకు సిద్ధముగా యుండెను. అందుకే అతని ఆదేశమును పాటించకుండా యుండడానికి నాకు మరో దారి లేకుండెను. ఇది పీడితుల సహాయకులు, నీతి, నిజాయితికి మారు రూపమైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణాత్మక ఉదాహరణ. ఇందుకు అల్లాహ్ తఆలా సహాయ, సహకారా గొప్ప మహిమ కూడ తోడయ్యెను. اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّاٰلِ مُحَمَّدٍ

سبحان الله وبحمده سبحان الله العظيم

గౌ॥ శ్రోతలారా! మానవుడు సహజంగానే ఇతరుని బాధను చూసి దయ తలచును. ఒక నేరస్తునికి కూడ శిక్ష పడినచో బాధ పడును. ఏదో ఒక రకంగా అతన్ని శిక్ష నుండి తప్పించాలని ప్రయత్నించును. రహ్మతులిల్ ఆలమీన్ హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గురించి దయామయుడు, పరోపకారి అని పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా సాక్ష్యమిచ్చెను. కాని ఏ జాతుల ప్రవర్తనలు దిగజారునో అవి వివిధ రకాల పాపములలో నిమగ్నమగును. వాటిలో పెద్దలు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి తప్పించుకొను ఆచారము పెరిగిపోవును. కేవలం నిరుపేదలు, నిస్సహాయులు మాత్రమే శిక్షలు అనుభవింతురు. కాని హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం రహ్మతులిల్ ఆలమీన్, దయామయుడు, పరోపకారి అయినను ఇస్లాం శాసన ఆదేశములను అమలు పరచుటలో చాలా స్వాభిమానము కలిగియుండిరి. నీతి, నిజాయితిని ఎన్నడు వీడేవారు కాదు. బుఖారి షరీఫ్‌లో హజ్రత్ ఆయిషా (రజి.) ఒక కథనము ఇట్లు తెలిపిరి.

బనూ మఖ్జూమ్ జాతికి చెందిన ఫాతిమా నామము గల ఒక మహిళ దొంగతనమునకు పాల్పడెను. ఈ మహిళ సమస్యలో కాస్త మెతక వైఖరి పాటించగలరని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద సిఫారసు చేయాలని భావించిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు చాలా ప్రియమైన ఉసామా బిన్ జైద్‌ను సిద్ధము చేసి పంపిరి. వారు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తో ఈ విషయమును ప్రస్తావించిరి. హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయమును గట్టిగా నివారించిరి. వారి ముఖము ఎర్రగా మారిపోయెను. వారిట్లనిరి. "తమలో ఒక ధనికుడు దొంగతనము చేసినచో వదిలి పెట్టి నిరుపేద దొంగతనము చేసినచో అతని చేతులు కోసివేసే అలవాటు ఇస్రాయీల్ సంతతిలో యుండెను. కాని నా పరిస్థితి ఏమనగా ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా చెప్పుచున్నాను. ముహమ్మద్ కుమార్తె ఫాతిమా కూడ దొంగతనము చేసినచో నేను ఆమె చేతులు కోసివేసేవాడిని."

⌑ బదర్ యుద్ధములో మక్కా అన్యారాధకులైన బంధీలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన హజ్రత్ అబ్బాస్ కూడ యుండిరి. బంధీల పర్యవేక్షణ హజ్రత్ ఉమర్ రజి. అప్పగించబడెను. వారు హజ్రత్ అబ్బాస్‌తో సహా ఖైదీలందరి తాళ్లను గట్టిగా బిగించిరి. వారు మస్జిద్ నబ్వీ ఆవరణలోనే బంధించబడిరి. కనుక అబ్బాస్ మూలుగుచుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చిన్నాన అబ్బాస్ మూలుగును విని కలత చెందగా వారి నిద్ర మటుమాయమయ్యెను. అన్సార్‌కు ఏదో ఒక విధముగా ఈ విషయము తెలిసినది. వారు హజ్రత్ అబ్బాస్ తాళ్లను వదులు చేసిరి. తద్వారా వారు మూలగడం మానేసిరి. వెంటనే అబ్బాస్ మూలుగు శబ్దం ఎందుకు రావడం లేదని వారగిడిరి. అనుచరులు ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ బాధను గమనించి వారి తాళ్లను వదులు చేసినాము. అప్పుడు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇది న్యాయమునకు విరుద్ధము. ఇతర బంధీల తాళ్లను కూడ వదులు చేయండి. లేనిచో అబ్బాస్ తాళ్లను కూడ బిగించుము. అప్పుడు అనుచరులు అందరి తాళ్లను వదులు చేసిరి.

⌑ హునైన్ యుద్ధములో 24 వేల ఒంటెలు, 40 వేల మేకలు, 4 వేల ఓఖ్య చాందితో పాటు 6 వేల ఖైదీలు ముస్లిముల చేతికి చిక్కిరి. హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నా ఖైదీలు, బనూ అబ్దుల్ ముత్తలిబ్ ఖైదీలను ఎలాంటి పరిహారము తీసుకోకుండానే విడిచిపెట్టుచున్నాను. అన్సార్, ముహాజిర్లు కూడ మేము కూడ ఎలాంటి పరిహారము తీసుకోకుండానే మా ఖైదీలకు స్వాతంత్ర్యము ప్రకటించుచున్నామని అనిరి. ఇక బనీ సలీమా, బనీ ఫరాజ మిగిలిపోయిరి. దాడి చేసిన శత్రువు (అదృష్టముతో చేతికి చిక్కిన) వారి పట్ల ఇంత దయ చూపడం వారి దృష్టిలో విచిత్రముగా యుండెను. వారు తమ భాగములో వచ్చిన ఖైదీలను విడిచిపెట్టలేదు. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పిలిపించి, ప్రతి ఖైదీ ధర 6 ఒంటెలుగా నిర్ణయించిరి. ఈ ధరను నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చెల్లించిరి. ఈ ధరను స్వయముగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చెల్లించి ఇతర ఖైదీలను కూడ విడిచిపెట్టిరి.

ఈ సంఘటన ఒక వైపు వారి దయకు ఉదాహరణ కాగా మరో వాస్తవమును కూడ తెలుపును. అనగా కొందరు ఖైదీలు తమ బంధువుల వలె విడుదలై అతర ఖైదీలు అలాగే మిగిలిపోవడంను హుజూర్ సల్లం స్వభావిక న్యాయము ఇష్టపడలేదు. కనుక ఇతర ఖైదీల ధరను చెల్లించి వారిని కూడ విడిచి పెట్టిరి.

⌑ ఆఁహజ్రత్ సల్లం స్థాపించిన న్యాయ వ్యవస్థలో ఒక రాష్ట్ర ఉ

న్నతాధికారి, ఒక సాధారణ పౌరుడు సమానమే. ఒక వాజ్యములో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గ్రామీణునికి వ్యతిరేకంగా దావాదారునిగా వచ్చిరి. తమ దావకు అనుకూలంగా సాక్ష్యము ప్రవేశపెట్టాలని హుజూర్ సల్లల్లాహు అలైహి వసలంతో అనబడెను. ఇందులో హజ్రత్ ఖజీమా బిన్ సాబిత్ (రజి.) హుజూర్ తరపున సాక్ష్యమిచ్చెను. దీని వివరణ సునన్ అబీ దావూద్‌లో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గ్రామీణునితో ఒక అశ్వము కొనుగోలు చేసిరి. దాని ధర తీసుకోవడానికి అతన్ని తన వెంట రావాలని అనిరి. వారు వేగంగా రాగా అతడు నెమ్మదిగా వచ్చినందున వెనుక యుండిపోయెను. ప్రజలు అతన్ని కలిసి మాట్లాడగా వారు అశ్వము ధర ఎక్కువ చెప్పిరి. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అశ్వమును కొనుగోలు చేసినారని వారికి తెలియదు. గ్రామీణుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పిలిచి మీరు అశ్వమును కొంటారా లేదా నేను మరొకరికి విక్రయించుకోనా ? అని అనెను. వారు ఆగి నేను నీతో ఈ అశ్వమును కొనలేదా ? అని అడిగిరి. గ్రామీణుడు లేదు. దైవ సాక్ష్యముగా నేను దీనిని మీకు విక్రయించలేదని అనెను. వారు విచిత్రముగా ఎందుకు కాదు ? నేను నీతో దీనిని కొన్నాను అనిరి. అయితే ఇందుకు సాక్ష్యము చూపగలరని గ్రామీణుడు అనెను. ఖజీమా బిన్ సాబిత్ ఇట్లనిరి. మీరు దీనిని ఇతనితో కొనుగోలు చేసినారని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. వారు ఖజీమా వైపు తిరిగి నీవు ఏ కారణముగా సాక్ష్యమిచ్చుచున్నావని అడిగిరి. ఓ రసూలుల్లాహ్! మీ ధృవీకరణ వలన అని వారు సమాధానమిచ్చిరి.

ఎంత విధేయుడు, విశ్వసనీయుడై యుండెనీ సాక్షి. ఎంత స్వచ్ఛీలుడు, సత్యుడై యుండెనీ సాక్ష్యము పొందిన వ్యక్తి. اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّ اٰلِ مُحَمَّدٍ

⌑ హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల మధ్య గొప్ప న్యాయముతో తీర్మానము చేసేవారు. కాని దీనికి ఇట్లు హెచ్చరించేవారు కూడ. నేను కూడ ఒక మానవున్నే. మీ వివాదములను మీరు నా వద్దకు తీసుకొస్తారు. మీలో ఒకరు తన వాక్చాతుర్యము వలన తన వాదనను గట్టిగా ప్రవేశపెట్టినందున నేను అతని పక్షములో తీర్మానము చెప్పవచ్చును. కాని అక్రమంగా ఏదేని వస్తువు పొందినవాడు అగ్ని ముక్కను పొందినట్లే అగును. అతడు దానిని తీసుకపోవచ్చును లేదా విడిచిపెట్టవచ్చును. (బుఖారి)

⌑ ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మూడు రకాల న్యాయమూర్తులుందురు. ఒకరు స్వర్గీయుడు, ఇద్దరు నరకవాసులు. సత్యమును గుర్తించి దాని ప్రకారము తీర్మానము చేయు న్యాయవాది స్వర్గీయుడు. సత్యమును గ్రహించి కూడ అన్యాయముగా తీర్పు చెప్పే న్యాయవాది నరకవాసి. ఇదే విధముగా ఆలోచించకుండా ప్రజల మధ్య తీర్పు చెప్పే న్యాయవాది కూడ నరకవాసే. (అబూదావూద్)

ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు హజ్రత్ అబూహురైరహ్ రజి. ఉల్లేఖించిరి. ప్రజల కొరకు న్యాయవాదిగా నియమించబడిన వ్యక్తి కత్తి లేకుండానే వధించబడెను.

(తిర్మిజి, అబూదావూద్)

హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు హజ్రత్ అనస్ రజి. తెలిపిరి. న్యాయవాది పదవిని అడిగి తీసుకున్న వ్యక్తి తన మనసు ఊబిలో చిక్కుకొనును. ఈ పదవి బలవంతముగా ఇవ్వబడిన వ్యక్తిపై ఒకదేవదూత అవతరించును. అతడు అతన్ని సన్మార్గముపై నడిపించును.

(తిర్మిజి, అబూదావూద్).

ఏ ధనమును పంచిపెట్టుటలో రసూలె అక్రమం సల్లల్లాహు అలైహి వసల్లంనకు అధికారము యుండెనో అందులో కూడ న్యాయమును పాటించేవారు. కాని కొన్ని ప్రత్యేక కారణముల వలన ఒకరి హక్కును తగ్గించకుండానే మరొకరికి ఎక్కువ ఇచ్చేవారు. హునైన్ యుద్ధము నుండి తిరిగి వచ్చుచుండగా కొందరు అరబ్ నాయకులకు ప్రాధాన్యతనిచ్చుచు సంతోషపెట్టుటకు వారిని బహుకరించిరి. ఈ బహుకరణ, కరుణ వలన ఆ అరబ్ నాయకులు ముస్లిములు కావడమే కాక వారి జాతులు కూడ ఇస్లాంలో చేరినవి. ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతరులు నాకు అధిక ప్రియులైనను నేను కొందరిని ఇస్లాంనకు దగ్గరగా చేయుటకై సంతోషపెట్టుటకు ఎక్కువ బహుకరిస్తాను. (బుఖారి)

కాని ఈ దానములో న్యాయముగా వ్యవహరించలేదని ఒక అవివేకుడు విమర్శించెను. ఈ విమర్శ గురించి ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగా ఇట్లు మాత్రమే అనిరి. అల్లాహ్, అతని ప్రవక్త న్యాయము చేయక మరెవ్వరు చేయుదురు. అల్లాహ్ తఆలా మూసా (అ) ను కరుణించుగాక! ఇంతకంటే పెద్ద విమర్శ వారిపై చేయబడెను. కాని వారు సహనము పాటించిరి. (బుఖారి).

ఇదే విధముగా మరో సందర్భమున యుద్ధములో లభించిన ధనమును పంచిపెట్టుట గురించి అక అన్సారీ ఇట్లు విమర్శించెను. ఓ రసూలుల్లాహ్! ఇదేమి విచిత్రము. రక్తము మా ఖడ్గముల నుండి ప్రవహించగా ధనమును ముహాజిర్లలో పంచిపెట్టుచున్నారు. ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో అమోఘమైన సమాధానమిచ్చుచు ఇట్లనిరి. యుద్ధములో వచ్చిన ధనమును ముహాజిర్లు తీసుకొని పోగా మీరు అల్లాహ్ ప్రవక్తను మీ గృహములకు తీసుకపోవుటకు మీరు ఇష్టపడరా!

ఈ సమాధానముతో ఆ విమర్శకుడు నోరుమూసుకోవడమే కాక అన్సార్ సమూహము మొత్తం అతన్ని నిందించసాగెను.

వాస్తవానికి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడైనా ధనమును పంచిపెట్టుటలో కొన్ని ప్రత్యేక కారణముల వలన ఎవరుకైనా ప్రాధాన్యత ఇచ్చినారంటే అందులో కూడ న్యాయమును విడిచి పెట్టలేదు. ఆయా ధనములోని 5వ భాగమును పంచిపెట్టుటలో వారికి పూర్తి హక్కు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు యుండెను. కాని ఇందులో కూడ తనకు, తన చిరంజీవులకు కేటాయించేవారు కాదు. చాలా మంది ఖైదీలు రాగా ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అవసరమున్న ప్రజలకు పంచుచున్నారని చూసిన వారి ప్రియమైన కూతురు ఫాతిమా రజి. తమ కుటుంబ అవసరాల కొరకు ఒక సేవకున్ని అడుగుచు అనగా ఇసుర్రాయి విసురుచు నా చేతులు బొబ్బిళ్లు పడ్డాయని తెలిపిరి. కాని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. “అల్లాహ్ ప్రమాణముగా! నేను నీకు సేవకున్ని ఇచ్చి అహ్లె సుఫ్ఫ అనగా నిరుపేదలకు కడుపు కోత విధించలేను. వారు ఆకలితో అలమటించుచున్నారు. వారి ఆకలి తీర్చుటకు ధాన్యములు లేవు. నేను ఖైదీలను విక్రయించి నిరుపేదల ఆకలి తీర్చుతాను.”

వారు తమ కూతురు కొరకు ఒక ఉపాయము సూచించిరి. అనగా ఫర్జ్ నమాజ్ తరువాత సుబ్‌హానల్లాహ్, అల్‌హందులిల్లాహ్, అల్లాహు అక్బర్‌ను పఠించుము. ఇది ఖైదీ, సేవకుని బహుమానము కంటే ఉత్తమము.

గౌ॥ శ్రోతలారా! నేను ఆరంభములో అల్ మాయిదహ్ అధ్యాయములోని 9వ సూక్తిని పఠించితిని. ఇందులో శత్రువుతో కూడ న్యాయబద్ధంగా వ్యవహరించాలని బోధించబడెను. ఈ

కోణములో పలు సంఘటనలను ప్రస్తావింతును.

ఒక సారి కొందరు అనుచరులను ముందస్తు సమాచారము తెలుసుకొనుటకు పంపబడెను. ఎందుకనగా యుద్ధ వాతావరణము యున్నందున పరిస్థితులపై నిఘా వుంచవలసి యుండెను. ఇంతలోనే శత్రువులోని కొందరు వ్యక్తులు హరమ్ హద్దులలో తారసపడిరి. మేము వీరిని ప్రాణాలతో విడిచిపెట్టినచో వీరు వెళ్లి మక్కా వారికి సమాచామందింతురు. తద్వారా వారు మమ్మలను చంపివేస్తారనే ఆలోచనతో వారిపై దాడి చేసిరి. ఆ అవిశ్వాసులలో ఒకరు హతమయ్యెను. ఈ సమాచార బృందము తిరిగి మదీనా చేరుకోగానే వెనుకనే మక్కా వారు కూడ చేరుకొని మా ఇద్దరు వ్యక్తులు హరమ్‌లో హతమార్చబడినారని ఫిర్యాదు చేసిరి. వాస్తవానికి వీరు ఇంతకు ముందు కూడ హరమ్ లోపల ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దౌర్జన్యము చేసేవారు. ఈ విధముగా ఫిర్యాదు చేయుటకు వారికి ఎలాంటి హక్కు లేకుండెను. అయినను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయమును చూడండి! వారు మక్కావారితో ఇట్లనిరి. అవును మీతో అన్యాయము జరిగినది. కనుక వారి నష్టపరిహారము హతుల వారసులకు ఇప్పించిరి.

సులహ్ హుదైబియా నిబంధనలలో ఒక నిబంధన ఇట్లుండెను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేరదలచిన వ్యక్తి చేరవచ్చును. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలోని ఎవరైనా మక్కా వచ్చినచో అతన్ని తిరిగి పంపవలసిన అవసరం లేదు. కాని ఎవరైనా పురుషుడు ఇస్లాం స్వీకరించినను ముస్లిముల వద్దకు మదీనా పోయినచో అతన్ని తిరిగి మక్కా వారి వద్దకు పంపబడును.

మహా గొప్ప న్యాయమూర్తి హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా తమ మనోభావాలను త్యాగము చేసి ఈ ఒప్పందమును ఎలా పూర్తి చేసినారో చూడండి.

ఈ ఒప్పందము వ్రాయుచుండగానే ఖురైషీయుల ప్రతినిధి సుహైల్ బిన్ అమర్ కుమారుడు గతములోనే ఇస్లాం స్వీకరించిన అబూజందల్ వచ్చెను. మక్కా వాసులు అతన్ని బంధించి చాలా హింసించుచుండిరి. బేడీలలో బంధించియున్న అతను ఏదో ఒక రకంగా హుదైబియా చేరుకొనెను. దైవికముగా అతని తండ్రి సుహైల్ ఈ నిబంధనను వ్రాయించుచున్నప్పుడే అతడు హుదైబియాకు చేరుకొనెను. అబూజందల్ తీవ్రమైన దుఃఖముతో గట్టిగా ఇట్లనెను.

ఓ ముస్లిములారా! అల్లాహ్ కొరకు నన్ను రక్షించుము. ముస్లిములు ఈ దృశ్యమును చూచి తీవ్ర ఆందోళనకు గురైరి. కాని సుహైల్ కూడ తన మొండితనమును వీడలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లనెను. ఈ ఒప్పందము ప్రకారము నేను మొదటి సారి ఈ విషయమును అడుగుచున్నాను. అబూజందల్‌ను నాకు అప్పగించండి. ఇంకా ఒప్పందము పూర్తి కాలేదని వారనిరి. అబూజందల్‌ను మీరు తిరిగి పంపనిచో ఈ ఒప్పందమును అంగీకరించమని సుహైల్ అనెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుహైల్‌కు నచ్చచెప్పటకు ప్రయత్నించిరి. కాని అతని మొండితనము వలన చాలా దుఃఖకర పదములలో ఇట్లనిరి. "ఓ అబూజందల్! సహనము పాటించుము. అల్లాహ్ సహాయమును యాచించుము. నీ కొరకు, నీ లాంటి ఇతర బలహీన ముస్లిముల కొరకు అల్లాహ్ స్వయముగా ఏదో ఒక పరిష్కారము తప్పక చూపును. కాని మేమిప్పుడు విధి లేని స్థితిలో యున్నాము. ఎందుకనగా మక్కా వాసులతో ఒప్పందము జరుగుచున్నది. ఇప్పుడీ ఒప్పందమునకు విరుద్ధముగా మేమెలాంటి చర్య చేపట్టలేము."

(సీరత్ ఇబ్నె హిష్షామ్ హాలాత్ సులహ్ హుదైబియా)

ఇది ఎలాంటి ఒప్పందమనగా హజ్రత్ ఉమర్ రజి. లాంటి ధైర్యవంతులు కూడ ఆందోళన చెందుచుండిరి. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా సున్నితమైన భావాలను కూడ త్యాగము చేసి ఈ ఒప్పందములోని ఒక్కొక్క నిబంధనను పాటించిరి. దీని ఫలితముగా హుదైబియా ఒప్పందము తరువాత కేవలం మూడు సం॥లలోపే వారు పది వేల పవిత్రులతో సహా విజయవంతముగా మక్కాలో ప్రవేశించు అనుగ్రహము పొందిరి.

గౌ॥ శ్రోతలారా! బైతుల్లాహ్ తాళం చెవి గల ఉస్మాన్ బిన్ తల్హాతో బైతుల్లాహ్ తలుపు తెరవాలని ఒకప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనగా అతడు నిరాకరించెను. అప్పుడుతనితో వారిట్లనిరి. "ఓ ఉస్మాన్! చూస్తూ వుండు. ఒక రోజు ఈ తాళం చెవి నా వద్దకు వచ్చును. మక్కా జయించిన రోజు వారు ఉస్మాన్ బిన్ తల్హాతో తాళం చెవి తీసుకొని, బైతుల్లాహ్ తలుపు తెరిచి దానిని విగ్రహములతో పవిత్రము చేసిరి.

ఇక ఈ తాళం చెవి బనూ హాశిమ్‌కు అప్పగించాలని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ అబ్బాస్ రజి. అనిరి. ఆ మహా గొప్ప న్యాయమూర్తి కొరకు ప్రాణ త్యాగము చేయుదును గాక! వారు ఆ తాళం చెవిని సుదీర్ఘ కాలము నుండి బైతుల్లాహ్ తాళం చెవి యుంచుకున్న ఉస్మాన్ బిన్ తల్హాకు తిరిగిచ్చి ఇక ముందు కూడ ఈ తాళం చెవి నీ దగ్గర, అనంతరం నీ సంతానములో కొనసాగునని అనిరి. ఫలితముగా ఉస్మాన్ బిన్ తల్హా తక్షణమే ఇస్లాంలో చేరెను. اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ وَّبَارِكْ وَسَلِّمْ.

ప్రజల హక్కులను చెల్లించుటలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా జాగ్రత్త పడేవారు. రుణదాతల రుణమును తిరిగిచ్చుటలో చాలా గట్టిగా ఆదేశించేవారు. రుణగ్రహీత రుణము తిరిగి చెల్లించకుండానే చనిపోయినాడని తెలిసినచో అతని జనాజ నమాజ్ చదివించేవారు కాదు.

ఎవరికైనా బాధ కలిగినచో, ఇబ్బంది ఏర్పడినచో అతనితో క్షమాపణ కోరనిదే, ఆ వ్యక్తితో రాజీ పడేవారు కాదు. వారి స్వంత పరిస్థితి ఇట్లుండెను. నసర్ అధ్యాయము అవతరించిన తరువాత (ఇందులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణ వార్త యుండెను) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపన్యాసము చేసిరి. దానిని అనుచరులు విని చాలా రోధించిరి. అనంతరం హుజూర్ సల్లం ఇట్లనిరి. నేను మీరందరితో అల్లాహ్ ప్రమాణము పేరున ఇట్లంటున్నాను. ఎవరైనా ఏదేని హక్కు తీసుకోవలసి యున్నచో ప్రళయ దినము కంటే ముందే ఇక్కడే తీసుకోగలరు. ఇందుకు అకాశి నామము గల ఒక వృద్ధుడు లేచి ఇట్లు వేడుకొనెను. నా తల్లిదండ్రులు మీకై త్యాగమగుదురు గాక! ప్రతీకారము తీసుకోవాలని అల్లాహ్ ప్రమాణముతో మీరు పదే పదే చెప్పనిచో నేనెన్నడు ముందుకు వచ్చేవాడిని కాదు. నేను ఫలానా యుద్ధములో మీ వెంట యుంటిని. నా ఒంటె హుజూర్ ఒంటె దగ్గరికి వచ్చెను. హుజూర్ పాదమును చుంబించుటకు నేను వాహనము దిగితిని. హుజూర్ కర్ర తీసుకొని కొట్టగా నా భుజమునకు తగిలినది. హుజూర్ ఉద్దేశపూర్వకముగా కొట్టిరా లేదా తమ ఒంటెను కొట్టిరో నాకు తెలియదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇట్లనిరి. "అల్లాహ్ వైభవ సాక్ష్యముగా! అల్లాహ్ ప్రవక్త ఉద్దేశ పూర్వకముగా నిన్ను కొట్టలేడు. అనంతరం ఇంట్లోంచి అదే కర్ర తీసుకొని రావాలని బిలాల్ రజి.తో హుజూర్ సల్లం అనిరి.

హజ్రత్ బిలాల్ రజి. వెళ్లి హజ్రత్ ఫాతిమా రజి. దగ్గరి నుండి ఆ కర్ర తీసుకొని వచ్చిరి. రసూలుల్లాహ్ సల్లం ఆ కర్ర అకాశ రజి.కు ఇచ్చి మాతో ప్రతీకారము తీసుకొమ్మని అనిరి. హుజూర్ సల్లం హజ్రత్

అబూబకర్ రజి., హజ్రత్ ఉమర్ రజి.ను కూర్చోబెట్టగా హజ్రత్ అలి రజి. నిలబడి రసూలుల్లాహ్ సల్లం బదులు నాతో ప్రతీకారము తీర్చుకొమ్మని అనిరి. నబీ కరీం సల్లం వారిని కూడ నివారించిరి. అనంతరం హజ్రత్ హసన్ రజి. హజ్రత్ హుసేన్ రజి. నిలబడి రసూలుల్లాహ్ సల్లంతో బదులు మాతో ప్రతీకారము తీసుకొమ్ము. మాతో ప్రతీకారము తీసుకొనుట రసూలుల్లాహ్ సల్లంతో ప్రతీకారము తీర్చుకొన్నట్లేనని అనిరి. నబీ కరీం సల్లం వారిని కూడ నివారించిరి. నీవు ప్రతీకారము తీసుకొమ్మని అకాశ రజి.తో అనిరి. మీ కర్ర నాకు తగిలినప్పుడు నా శరీరముపై వస్త్రము లేకుండెనని అకాశ వేడుకొనెను. హుజూర్ సల్లం తన శరీరము నుండి వస్త్రము లేపిరి. అందుకు ముస్లిములు పిచ్చిగా రోధించడం మొదలు పెట్టిరి. అకాశ మా యజమానిని కర్రతో కొట్టునా అని మనసులో అనుకుంటుండిరి. అకాశ హుజూర్ శరీరమును చూచి, వేగంగా ముందుకు వెళ్లి వారి శరీరమును ముద్దాడం మొదలు పెట్టి "నా తల్లి దండ్రులు మీకై త్యాగమగుదురు గాక! మీతో ప్రతీకాము తీసుకొను గురించి ఎవరి హృదయము ఆలోచించవచ్చున"ని అనెను. నీవు ప్రతీకారము తీసుకో లేదా నీవు క్షమించవలయునని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. "ఓ రసూలుల్లాహ్ అల్లాహ్ కూడ నన్ను ప్రళయ దినమున క్షమించుననే ఆశతో నేను క్షమించినాన"ని అకాశ అనెను. "స్వర్గములో నా సహచరున్ని చూడదలచిన వారు ఈ వృద్ధున్ని చూడవలెనని" నబీ కరీం సల్లం అనిరి. అనంతరం ముస్లిములు అకాశ నుదుటిని చుంబించడం మొదలు పెట్టిరి. నీవు చాలా గొప్ప స్థాయికి చేరినావని అతనికి శుభాకాంక్షలు చెప్పసాగిరి.

(మజ్మవుజవాయిద్ సంపుటి 9 పుట 289, దారుల్ కితాబుల్ అరబి బేరూత్).

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"న్యాయమును స్థాపించవలసిన చాలా పెద్ద బాధ్యత ఈ కాలములో అహ్మదీయులైన మనపై గలదు. ఎందుకనగా ఈ కాలపు ఇమామ్‌ను నమ్మినామని మనము ప్రకటించుచున్నాము. అతని బైఅత్‌లో చేరినాము. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఇమామ్‌ను న్యాయమూర్తి, నిర్ణేతగా అభివర్ణించిరి. ఆ ఇమామ్ ఈ విశిష్టతలు కలిగియుండడమే కాక వారిని విశ్వసించేవారు న్యాయ గొప్ప ప్రమాణమునకు చేరుదురుని ఆశించబడును.

మరియమ్మ కుమారుడు నిర్ణేత, న్యాయవాదిగా తప్పక అవతరించునని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించినట్లు హజ్రత్ అబూహురైరహ్ రజి. తెలిపిరి.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 2 పుట 494 బేరూత్)

మరో కథనము ఇట్లు గలదు. హజ్రత్ నబీ కరీం సల్లం గురించి హజ్రత్ అలీ రజి. ఇట్లు తెలిపిరి. వారు సల్లం ఇట్లనిరి. ప్రపంచ జీవితములో ఒక్క రోజు మిగిలి యున్నను అల్లాహ్ తఆలా తప్పక నా వంశములోని ఒక వ్యక్తిని తప్పక పంపును. అతడు ప్రపంచము క్రూరము, హింసతో నిండినట్లే దానిని న్యాయముతో పూరించును.

(అబూ దావూద్ కితాబుల్ ఫితన్ అవ్వల్ కితాబుల్ మహ్దీ)

అనగా ఇమామ్ మహ్దీ రావడం అనివార్యమే. ప్రళయ దినము కంటే ముందు అతను రావలసియున్నది. ప్రళయ దినమునకు ఒక్క రోజు మిగిలియున్నను అతడు ప్రభవించును. మనమెంతో అదృష్టవంతులము. ఇమామ్ మహ్దీని చూచినాము, గుర్తించినాము, అతని జమాఅత్‌లో చేరినాము, ఆఁహజ్రత్ సల్లం ఈ భవిష్యవాణి పూర్తి అగుచుండగా చూచినాము.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇప్పుడు మసీహ్ మౌవూద్ కాలము ప్రారంభమైనది. గతములో భూమి క్రూరము, అక్రమ రక్తపాతముతో నిండినట్లే ఇప్పుడు న్యాయము, శాంతి, సంధితో నిండుటకు అల్లాహ్ తఆలా తప్పక ఆకాశము నుండి తగిన కారణములను ఏర్పాటు చేయును. దీనితో భాగము పొందు ధనికులు, రాజులకు శుభాకాంక్షలు."

(గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్- రూహాని ఖజాయిన్ సంపుటి 17 పుట 19)

అల్లాహ్ తఆలా దుఆ చేయునదేనగా మన వీర ఇమామ్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గొప్ప ప్రయత్నములలో శుభము కలిగించుగాక! త్వరగా ప్రపంచములో న్యాయము ఏర్పాటగుగాక! అశాంతి అంతమగుగాక! ఈ ప్రపంచము ప్రవక్త అభిమాని అనగా ఈ కాలపు ఇమామ్‌ను నిర్ణేత, న్యాయమూర్తిగా స్వీకరించి, వారి ద్వారా ఏర్పడిన ఖిలాఫత్ నీడన ఆశయము పొందినప్పుడే ఇది సాధ్యమగును.

وآخردعوناان الحمدللہ رب العلمین


**బదర్ వార పత్రికను స్వయముగా చదువండి, మీ మిత్రులతో కూడ చదించండి.**

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2004 సం॥ ప్రత్యేక సంచికను ప్రచురించు సమయంలో తమ సందేశమును పంపుచూ ఇలా తెల్పిరి:-

"బదర్ నిర్వాహకులు, పాఠకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఈ బదర్ వార పత్రికను జమాఅత్ సభ్యుల ఆధ్యాత్మిక సంస్కరణ మరియు ప్రగతి కోసం జారి చేయబడినది. మన పూర్వీకులు క్లిష్టపరిస్థితులలో కూడ తమవంతు గా ప్రయత్నం చేస్తూ ఈ వార పత్రికను కొనసాగిస్తూ వచ్చారు. వారి స్వచ్ఛమైన సంకల్ప సిద్ధి, దుఆల వలనే నేడు ఈ పత్రిక మన వరకు చేరుకుంది. కావున అహ్మదీయులు అధిక సంఖ్యలో ఈ పత్రికను చదువుటకు ప్రయత్నించవలెను. దీని నుండి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా భారతదేశ అహ్మదీయులందరికి ప్రత్యేకించి, ప్రపంచ అహ్మదీయులందరికి సాధరముగా ఈ పత్రికను చదువు భాగ్యము ప్రసాదిస్తూ, దీని శుభములను పొందుటకు అర్హులను చేయుగాకా! (ఆమీన్). "

హుజూర్ అన్వర్ గారి ఈ ఆదేశము మెరకు భారత దేశ అహ్మదీయ సభ్యులందరితో చేయు విన్నపం ఏమనగా, ప్రతి అహ్మదీయుడు ఈ వార పత్రికను తప్పక చదువుటకు ప్రయత్నించాలి. ఇందులో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హుజూర్ అన్వర్ జుమా ప్రసంగములు ప్రచురించబడుతాయి. అంతేగాకా ఈ వార పత్రిక హింది, బెంగాళీ, తెలుగు, మలయాలం, తమిళం వంటి భాషలలో కూడ ప్రచురించబడుతుంది. కావున ఈ పత్రికను మీరు స్వయముగా చదువుచు, మీ మిత్రులతో కూడ చదువించగలరని మా ప్రార్థన. ఇట్లు



Tel: +91-1872-224757 Mobile. : +91 94170-20616 e-mail:managerbadrqnd@gmail.com

**MANAGER**

NAWAB AHMAD

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్ట సుగుణాలు.

(హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రసంగంల ఆధారముగా)

నీవు ఇట్లనుము, ఒకవేళ నీవు అల్లాహ్ తాలాను ప్రేమిస్తున్నచో నీవు నన్ను అనుసరించుము, ఫలితముగా అల్లాహ్ మిమ్ము కూడ ప్రేమించును, మీ పాపములను క్షమించును, అల్లాహ్ అధికముగా క్షమించువాడు, పదే పదే కరుణించువాడు. (ఆలే ఇమ్రాన్ :32)

ఒకవేళ మనము అల్లాహ్ ప్రీతిని పొందదలచినచో, అల్లాహ్ తాలాతో మన దుఆలను ఆమోదింప జేసుకోదలచినచో, అల్లాహ్ అభిమానం మన హృదయాలలో జనింపజేసుకోదలచినచో అందుకు మనకు అల్లాహ్ తాలా ఒకటే మార్గంను సూచించడం జరిగినది. ఆ మార్గం ఏమనగా మీరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు చూపిన మార్గదర్శమును అనుసరించినప్పుడే మీకు అది సాధ్యమగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించిన ఆ మార్గదర్శనమును మనకు చూచుటకు, మనం అర్థం చేసుకొనుటకు, దానికనుగుణముగా ఆచరించుటకు అతడు అనుచరణ వర్గం ద్వారా ఆ మార్గదర్శనమును మన వరకు చేరవేసి అల్లాహ్ తాలా మనపై ఎంతో ఉపకారం చేసెను. ఆదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఖుర్ఆన్‌లో తెల్పబడిన ప్రతి ఆదేశాన్ని ఆచరించి చూపేవారనే విషయమును కూడ మనము అర్థం చేసుకోవాలి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణలు, సుగుణాలు ఏ విధముగా ఉండేవని కొందరు అడిగిన ప్రశ్నకు హజ్రత్ ఆయిషా రజియల్లాహు అనుహా గారు కేవలం మూడు పదాలలోనే **కాన ఖులుఖుహు అల్ ఖుర్ఆన్** అనగా వారి (స) ఆచరణలు, సుగుణాలన్నియు పవిత్ర ఖురాన్‌లో పేర్కొన బడినట్లుగానే యుండేవని సమాధానం ఇచ్చిరి. నేటి కాలంలో అల్లాహ్ తాలా మనపై మిక్కిలి ఉపకారం చేస్తూ తన దూత మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడిని ఈ కాలపు మసీహ్ మౌవూద్ మరియు మహ్ది మౌవూద్‌గా అవతరింపజేసి ప్రవక్తల ఉన్నత స్థాయిని, గౌరవమును ప్రత్యేకించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి మార్గదర్శనంను గూర్చిన సంపూర్ణ అవగాణ మనకు కల్పించెను.

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇట్లు తెల్పిరి: ప్రవక్తలు, సందేశహరులు, ధర్మస్థాపకులు ప్రపంచములో ఏ ఉద్దేశంతో వచ్చెదరు? అనే విషయమును అన్వేషించుకోవాలి. వారు తమను పూజింపజేసుకోవడం కోసం ప్రపంచములో అవతరించరు. వారు కేవలం ఏకేశ్వర ఆరాధనను స్థాపించడం కోసం వచ్చెదరు. అంతేగాకా ప్రజలను వారి బోధనలకు అనుగుణముగా సంపూర్ణముగా అనుసరింప జేయుటకు, వారి వలే ప్రజలు తీర్చిదిద్దబడుటకు, చూపరులకు వారివలే పరివర్తనం చెందారని అనిపించునంతగా వారిని అనుసరింప జేసుకొనుటకు అవతరించెదరు. కాని బాధకరమైన విషయమేమనగా కొందరు వారి అవతరణ ఉద్దేశమునే మర్చిపోతుంటారు. పైగా వారినే దేవునిగా భావిస్తుంటారు. ప్రజలు ఈ విధముగా వారిని గౌరవించడంను చూసి ప్రవక్తలు, సందేశహరులు, ధర్మ సంస్కర్తలు ఆనందించరు. ఏనాడు సంతోషించరు. వారి చర్యలను వారు ఆనందప్రాయముగా భావించరు. వారి సంతోషం కేవలం ప్రజలు వారిని పరిపూర్ణముగా అనుచరించడంలోనే ఉండును. మరియు నిజమైన దేవున్ని ఆరాధాంచుము, దైవ ఏకత్వంను విశ్వసించి, దానిపై స్థిరముగా యుండుమను వారి బోధనలను అచరించినప్పుడే వారు సంతోషపడుదురు. అందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ ఆదేశాన్ని ఇవ్వడం జరిగినది. "**ఖుల్ ఇన్ కుంతుం తుహిబ్బునల్లాహా ఫత్తబిహూని యుహ్‌బిబుకు ముల్లాహ్**" (ఆలే ఇమ్రాన్ : 32) అనగా ఓ ప్రవక్త! నీవు వారికి తెలుపుము. ఒకవేళ మీరు అల్లాహ్‌ను ప్రేమించుచున్నచో నన్ను అనుసరించుము. ఈ అనుసరణ ప్రతి ఫలముగా అల్లాహ్ మిమ్ము కూడ ప్రేమించును. అందుకే అల్లాహ్ ప్రియులుగా మారుటకు హజ్రత్ మువమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛతతో అనుసరించినప్పుడే సాధ్యమవునని కూలకుశంగా అర్థమవుచున్నది. అందుకే గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ప్రవక్తలు, సత్యవంతులు, సత్కార్యులు ప్రపంచములో ఏకేశ్వరో పాసనంనకు ఉదాహరణగా నిలుచుటకు వచ్చెదరు. ఏ వ్యక్తి వారి నిర్దేశిత ప్రామాణికము ప్రకారం నడుచుకొనుటకు ప్రయత్నించకుండా కేవలం వారి సన్నిధిలో మోకరిల్లుచూ, వారినే ఆపదలు తీర్చువారిగా భావించుకొనునో అట్టి వారు దేవున్ని దృష్టిలో ఎన్నడు గౌరవమును స్థాపించుకోలేరు. పైగా వారి ఇమాం వారి పట్ల తీవ్ర అయిష్టతను వ్యక్తం చేయడంను వారు ప్రళయ దినమున చూసెదరు. (మల్ఫూజాత్ 6, పుట 288-289, 1985,లండన్)

కావున అన్నింటి కన్న ముందు ప్రక్తలు మనకు నేర్పించునది మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యున్నత స్థాయికి చేర్చినది కూడ కేవలం ఏకేశ్వరోపాసనంను స్థాపించడం. ఈ తపననే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులలో కూడ జనింప జేసిరి. ఈ ఆంశంలో కూడ అత్యుత్తమ ఉదాహరణలు కూడ మనకు వారి (స) అనుచరులలో లభించును. అనుచరులు ప్రవక్త (స) నుండి ప్రత్యక్షముగా ప్రయోజనం పొందిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరాధనల స్థాయిని చూసెను, ఏకేశ్వరోపాసన స్థాపనకై వారి ఆవేదనను చూసారు. అల్లాహ్ తో వారి (స) కి గల అభిమానము, భక్తిల ప్రామాణికములను కూడ వారు చూసిరి. ఫలితముగా వారిలో కూడ ఒక స్వచ్ఛమైన ఏకేశ్వోరోపాసాన ఇచ్ఛ కలిగెను. నేను ముందుగా తెల్పినట్లుఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శప్రాయమైన జీవిత కథనాలు మన వరకు చేరుటలో అనుచర వర్గం ఎంతో క్రీయ శీలక బాధ్యతను నిర్వర్తించిరి. ఇది కేవలం వారి క్రీయ శీలత బాధ్యతయే గాకా దీనిని మనము వారి ఉపకారముగా కూడ చెప్పుకోవచ్చును. అందులో నుండి కొన్ని ఉల్లేఖనములను నేను మీ ముందు ప్రస్తావించెదను.

ఒక సందర్భములో హజ్రత్ ఉమర్ (ర) తన తండ్రిపై ప్రమాణం చేయుచుండిరి. వారి ప్రమాణంను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు విని ఇలా తెల్పిరి: శ్రద్ధగా వినండి! అల్లాహ్ తాలా మీ తండ్రులపై ప్రమాణం చేయుటను నివారించెను. ఎవరైతే ప్రమాణం చేయదలుచు కున్నారో వారు దేవునిపై ప్రమాణం చేయగలరు. లేదా నిశబ్దముగా ఉండగలరు. (సహి బుఖారి, కితాబుల్ అదబ్ ...హదీస్ 6108)

కావున గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా అల్లాహ్ తాలాపై కాకుండా మరేవరిపై ప్రమాణం చేయకూడదు. కొందరు తమ పిల్లల సాక్షిగా ప్రమాణం చేస్తుంటారు. వీరు ప్రియమైన వారు కావున వీరిపై ప్రమాణం చేసినచో ఇతరులు నమ్ముదురని వారు ఆలోచిస్తుంటారు. కాని ఈ చర్యలు ఏకేశ్వరోపాసానం నుండి దూరం చేయునని విశ్వాసులు తప్పకుండా గుర్తుంచుకోవాలి.

ఒక సందర్భములో ఒక ప్రశ్నించువాడు ఇలా ప్రశ్నించెను, ఓ ప్రవక్తా! కొందరు తమ పరాక్రమము కోసం, కొందరు తమ పౌరుషం కోసం, మరికొందరు యుద్ధ సంపద కోసం పోరాడుతుంటారు, వారిలో జిహాద్ చేసేవారు ఎవరు? అందుకు వారు (స) ఇట్లు సమాధానం ఇచ్చిరి. దేవుని కలిమాను కీర్తింపజేయడం కోసం మరియు ఏకేశ్వర వాదంను స్థిరపర్చడం కోసం యుద్ధం చేయువారే అసలైన జిహాదీలుగా

లెక్కింపబడుదురు.

( సహీ బుఖారి, కితాబుల్ జిహాద్, ...హదీస్ 2810)

మరొక సందర్భములో మక్కా నాయకులు హుజూర్ (స)తో సంభాషించుటకు కబురు పంపిరి. ఈ విషయం తెలుసుకున్న హుజూర్ (స) బహుశా మక్కా నాయకులలో మార్పు వచ్చి ఉండవచ్చును, కావున వారిని సన్మార్గం వైపునకు ఆహ్వానించుటకు ఇదే సరైన సమయమని భావించి, వారు (స) వడి వడిగా వారి వద్దకు చేరుకొనిరి. కాని మక్కా నాయకులందరు ఐక్యమత్యముతో వారి(స)ని ఇట్లు ప్రలోభాలకు గురి చేసిరి, ఓ ముహమ్మద్( సల్లల్లాహు అలైహి వసల్లం) ! మేము నీతో మాట్లాడుటకు పిలిపించితిమి, తమ జాతిని ఇంత క్లిష్టమైన సమస్యకు గురి చేసిన ఏ వ్యక్తిని మేము ఇంత వరకు అరబ్‌లో చూడలేదు. నీవు మమ్ము ఎంతో క్లిష్టమైన పరిస్థితులలో పడవేసావు. నీవు మా ఆరాధకులను దూషించినావు. మా సంఘాన్ని ముక్కలు ముక్కలు చేసావు. నీ వలన ఏర్పడని సమస్యంటూ ఏమి లేదు. ( అనగా ప్రపంచ ప్రియుల దృష్టిలో వారు చేయుచున్నది సరైనది కాదని వారి భావం, కాని వాస్తవానికి వారు ప్రంచ సంస్కరణ కొరకే అవతరించారు) ఒకవేళ నీ ఉద్దేశము కేవలం ధనమును ప్రోగు చేసుకొనుటయే అయినచో మేము నీకు ధనమును సమకూర్చెదము, మన జాతిలోనే అందరికన్న పెద్ద ధనవంతునిగా నిన్ను చేసెదము. ఒకవేళ నాయకత్వంను కోరుకున్నచో నిన్నే మా నాయకుడిగా స్వీకరించెదము. అందుకు హుజూర్ (స) ఇట్లు సమాధానం ఇచ్చిరి: మీరు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు. ఇలాంటి కోరికలు నాలో లేవు. నేను వీటిని ఏనాడు ఆశించలేదు. అంతేగాకా ఇలాంటి ప్రాపంచిక పరమైన గౌరవ మర్యాదలను గూర్చి నేను ఏనాడు ఆలోచించలేదు. దేవుడు నన్ను కేవలం ఒక సందేశహరునిగా మాత్రము అవతరింప జేసెను. నాపై దైవ గ్రంథమును అవతరించసాగెను. నేను బషీర్ మరియు నజీర్‌గా మారి ప్రజలకు శుభవార్తలను, హెచ్చరికలు చేయుమని నన్ను ఆదేశించెను. ఏకేశ్వరోపాసానంను స్థిరపర్చెదను. అందుకే నేను మీకు దేవుని సందేశమును అందించాను. ఒకవేళ మీరు దానిని స్వీకరించినచో మీకు ప్రయోజనం చేకూరును. తిరస్కరించినచో, ప్రళయ కాలమున దేవుడు తీర్మాణం చేసే వరకు మీరు సహనంను పాటించుము. నేను కూడ సహనంను పాటించెదను. తరువాత కాలంలో అల్లాహ్ తాలా ఏ విధమైన తీర్పునిచ్చెనో, ఏ విధముగా ఏకేశ్వరోపాసానంను స్థిరపర్చెనో ప్రపంచము చూసినది.

( సీరత్ ఇబ్నే హశ్శామ్, పుట 220, ప్రచురణ 2001)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆరాధనలను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " పవిత్ర ఖుర్ఆన్ చదువి చూడండి, ఇతరులను వదలి పెట్టండి, మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పరిపూర్ణ ఆదర్శప్రాయమైన జీవితంనకు ఉదాహరణ ఈ ప్రపంచములో ఎక్కడా లబభించదు. ఇకపై ప్రళయ కాలం వరకు కూడ లభించదు. ఆధికారం లభించిన తరువాత కూడ వారు ఆరాధనలలోనే అధిక సమయమును వెచ్చించడం మనకు కనిపిస్తుంది. వారు పదే పదే తమను గూర్చి " **ఇన్నమా అనా బషరున్ మిసులుకుం**" ( అల్ కహాఫ్: 111) అని మాత్రమే తెల్పుకునేవారు. చివరికి కలమయే తోహిద్‌లో కూడ వారి భక్తి స్వీకరణను ఒక భాగముగా చేర్చబడినది. దీనిని స్వీకరించకుండా ఒక ముస్లిం స్వచ్ఛమైన ముస్లింగా పేర్కొనబడడు. అందుకే ఆలోచించుము. మరల ఆలోచించుము. సంపూర్ణ మార్గదర్శకుడి ఆదర్శప్రాయమైన జీవనం మనకు ఏ విధమైన గుణపాఠమును నేర్పుచున్నదో ఆలోచించుము. శిఖర స్థాయికి చేరుకున్న కూడ వారు తమ భక్తిలో ఎలాంటి తగ్గుదలను రానివ్వలేదు. అట్టి స్థితిలో మరొకరిలో ఇలాంటి లక్షణాలను అన్వేషించడం వ్యర్థ ప్రాయసమే."

( మల్ఫూజాత్ సంపుటి 1,పుట 117-118, ప్రచురణ 1985)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు అందించిన అవగాహన ఇది. ఒక ముస్లిం ఎప్పుడైతే **అష్ హదు అన్ లాహిలాహా ఇల్లల్లాహు** అని ప్రకటణ చేసినప్పుడు, వెంటనే **వ అష్‌అదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసులుహూ** అని కూడ తప్పక ప్రకటణ చేసుకోవలసి యుండును. సర్వోన్నత ప్రవక్త దేవుని దాసుడైనప్పుడు, పీరులకు, ఫకీరులకు వారి (స) కన్న అధిక ప్రాముఖ్యతనిస్తూ, వారి సమాధులపై మోకరిల్లే వారి కర్మలు ఏ విధముగా స్వీకరించడుతాయి. వాస్తవానికి ఇది చాలా పెద్ద నేరం, ఆన్యారాధన అనబడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను విశ్వసించు భాగ్యము మనకు లభించడము కూడ అల్లాహ్ తాలా అనుగ్రహముగానే భావించాలి. వారు (అ) ఏకేశ్వరోపాసం యొక్క ప్రాథమిక విధానమును, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భక్తి వాస్తవికతను మనకు తెలియపర్చుతూ అన్ని రకాల అన్యారాధనల నుండి మనలను పవిత్రులుగా తీర్చిదిద్దిరి".

మరొక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్ఠితో చూస్తూంటాను, ఈ అరబ్బి ప్రవక్త, వీరి నామము ముహమ్మద్ (స.అస).(వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు చివరి స్థాయి అంతు చిక్కడంలేదు. మరియు వారి సామర్ధ్యముల ప్రభావంను అంచన వేయడం ఏ మానవునికి సాధ్యము కాదు. విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసిన విధముగా గుర్తించలేకపోయిరి. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచమునకు తెచ్చి దానిని స్థాపించెను. వారు దేవునిని అనంతస్థాయి వరకు పూజించెను. మరియు మానవ శ్రేయస్సు కొరకు అశేషంగా తమ ప్రాణాలను అడ్డుగా వేసిరి. అందుకే వారి హృదయ ఆంతర్యమును తెలుసుకున్న అల్లాహ్ తాలా ప్రవక్తలందరిపైన, పూర్వీకులందరిపైన, చివరులందరిపైన వారికే అధిక ప్రాధాన్యత నిచ్చెను. అంతేగాకా వారి ఆశయాలన్నింటిని వారి జీవితంలోనే పూర్తిగావించెను."

( హాఖీ ఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ 22, పుట 118-119)

ఏకేశ్వర వాదమునకు శిఖర స్థాయి, ఆరాధనలలో ఉన్నత ప్రామాణికమును పాటించినప్పుడే లభించును. మన ప్రియతమ నాయకుడు అందుకు కూడ ఉదాహరణగా నిలిచిరి. అందుకే అల్లాహ్ తాలా వారి ఉదాహరణకు ఈ విధముగా సాక్ష్యమునిచ్చెను. **అల్లజి యరాక హీన తఖూమూ వతఖల్లుబుక ఫి స్సాజిదీన్** ( అష్షు రా, 219-220) అనగా నీవు నిలబడి నప్పుడు, నీవు సాష్టాంగము చేయునప్పుడు నీలో గల ఆవేదన కనిపించుచున్నది. అందుకే అల్లాహ్ ఈ విధముగా ప్రకటించెను. ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ! సాష్టాంగము చేయు వారందరిలో నీ కన్న అధికముగా సాష్టాంగ స్థితిలో ఆవేదనను వ్యక్త పర్చువారు ఎవ్వరు లేకుండిరి. నీవు ఏకేశ్వరత్వంను స్థాపించుటలో ఎంతటి స్వచ్ఛమైన సమాజంను తయారు చేసినావనగా వారు దైవారాధనలో నిమగ్నమవడం కోసం ఎదురు చూస్తుండేవారు. వారి రాత్రులు కూడ ఆరాధనలలోనే గడిచిపోయేవి. కాని వారి ఆరాధనలు, సాష్టాంగములు అన్ని నీ ఆరాధనలను, సాష్టాంగములను పోలినట్లు ఉండుటకు చేయు ప్రయత్నములు మాత్రమే. మనకు ఎక్కడైతే ఏకేశ్వరత్వపు స్థాపనగూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాష్టాంగములో ఆవేదన కల్గునో, అక్కడే వారు (స) తమను అనుసరించే వారిని కూడ వారి హృదయంలో గల అన్యారాధనలతో కూడిన ఆలోచనలను దూరం చేసి స్వచ్ఛమైన మనస్సుతో కేవలం అల్లాహ్ ముందే మోకరిల్లి, ఆరాధనలు చేయువారిగా తీర్చి దిద్దాలనే తపన కూడ మనకు వారి(స) లో కనిపిస్తుంది. ఒక సందర్భములో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిట్లు తెల్పిరి: ప్రతి ప్రవక్తకు ఒక ఆకాంక్ష ఉంటుంది. కాని రాత్రి వేళలో సల్పు ఆరాధనయే నా ఆంకాక్ష.

(కన్‌జులూల్ ఆమాల్ 7, పుట 223, హదీస్ 21398, ప్రచురణ 2004)

ఒక అనుచరుడు ఈ విధముగా ఉల్లేఖించెను. ఒకసారి హుజూర్

(స) నమాజ్ సల్పుచుండిరి, వారి తీవ్రమైన భక్తితో కూడిన ఆరాధన వలన వారి చాతిలో నుండి విసురురాయి తిరిగినట్లుగా శబ్దం రావడం ప్రారంభించెను. (సునన్ అబి దావూద్, కితాబు రుకూ, హదీస్ 904)

మరొక హదీసులో కుండలలో మాంసము ఉడుకుతున్న సమయంలో వచ్చు శబ్దం వలే వచ్చినట్లుగా గలదు. (సునన్ నిసాయీ, హదీస్ 1214)

హజ్రత్ ఉమ్మే సల్మా (ర) ఇట్లు తెల్పిరి: "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత సమయం నిద్రకు ఉపక్రమించేవారు, మరి కొంత సమయం నమాజ్ సల్పుటకు కేటాయించేవారు. మరల నిద్రించే వారు, మరల నమాజ్ సల్పేవారు. మొత్తానికి ఉదయం వరకు ఈ విధముగానే చేసేవారు." (సునన్ నిసాయీ, హదీస్ సంఖ్య 1628)

హజ్రత్ ఆయిషా (ర) ఇట్లు తెల్పిరి: " అనారోగ్యము లేదా మరే కారణం చేతనైన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తహజ్జుద్ నమాజ్ సల్పనిచో ఉదయం వేళలో వారు (స) 12 రకాతుల నమాజ్ సల్పేవారు."

(సునన్ నిసాయీ, హదీస్ సంఖ్య 1789)

తనను అనుసరించేవారు కూడ ఈ విధముగానే ఆరాధనలు చేయాలని, వాటి హక్కులను సక్రమముగా నెరవేర్చాలనే ఆకాంక్ష ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి ఉండేది.

హజ్రత్ ఆయిషా (ర) ఇట్లు తెల్పిరి: " రాత్రి వేళలో నమాజును వీడకుము, ఎందుకనగా హుజూర్ (స) రాత్రి వేళ నమాజ్‌ను వదిలి పెట్టేవారు కాదు. ఒకవేళ వారు అనారోగ్యమునకు గురి అయినచో కూర్చొని నమాజ్ సల్పేవారు, " ( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 8, పుట 222-223)

ఇప్పుడు నేను చదివి వినిపించిన ఉల్లేఖనం అనగా ఒకవేళ తహజ్జుద్ తప్పిపోయినచో ఉదయం పూట 12 రకాతుల నమాజ్ సల్పేవారు అనే సందర్భము ఎప్పుడో ఒకసారి జరిగి ఉండవచ్చు. (అంతేగాని సాధారణ సమయములో అలా జరిగి ఉండేది కాదు.)

ఒక సందర్భములో వారు తీవ్ర అస్వస్థతకు గురి అయినను, ఈ విషయము వారి అనుచరులు వారి శారీర స్థితిని బట్టి గుర్తు పట్టినను హుజూర్ (స) ఇట్లు తెల్పిరి: "ఈ రోజు నేను అనారోగ్యముగా ఉన్నా కూడ పెద్ద పెద్ద సూరాలను పఠించితిని."

(కన్‌జులుల్ ఆమాల్ సంపుటి 2, పుట 133, హదీస్ 4069)

తమ సమాజీకులు స్వచ్ఛమైన ఆరాధికులు కావలెనని, తమ దైవం ఎదుట భక్తితో మోకరిల్ల వలెననే ఆంశంపైనే వారి (స) ఆరాధనలు, దుఆలు ఉండేవి. వారి (స) అనుచరులు కూడ వారి భక్తిని గ్రహించిరి, వారి అనుబంధముతో ప్రభావితులై, వారి నడవడికను ఆదర్శముగా చేసుకొనిరి, గతంలో అన్యారాధన చేయువారందరు రాబోవు తరాల వారికి మార్గదర్శకంగా నిలుచునట్లుగా ఏకేశ్వర వాదులుగా పరివర్తనం చెందిరి. వారిలో ఒక విప్లవం ఏర్పడెను.

ఈ ఆంశంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: " నేను నిశ్చయముగా తెల్పునదేమనగా, ఎటువంటి శత్రువులైనా, క్రైస్తవులైనా, ఆర్యులైనా, మరేవరైనా వారందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు పూర్వము గల అరబ్ పరిస్థితులను, వారి అవతరణ తరువాత వారి బోధనల వలన , వారి నడవడిక ప్రభావం వలన మారిన పరిస్థితులను పరిశీలించినచో నిసంకోచముగా వారి సత్యతకు సాక్ష్యమిచ్చెదరు. పవిత్ర ఖుర్ఆన్ సాధారణ రూపంలో ఆయా పరిస్థితులను ఈ విధముగా చిత్రీకరించినది. " **యాకులూన కమా తాకులూన అన్ఆమ్''** (ముహమ్మద్ :13) ( అనగా పశువుల వలే కేవలం తీనడమే వారి జీవిత లక్ష్యముగా నుండెను.) ఇది వారి అవిశ్వాసపు కాలంలోని స్థితి. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన ప్రభావం మూలముగా వారిలో వచ్చిన మార్పు ఏ విధముగా ఉండెననగా, **" యబీతూన లి రబ్బిహిం సుజ్జదం వఖియామా''** (అల్ ఫుర్ఖాన్: 65) అనగా వారు తమ సంరక్షకుణి ఆస్థానంలో రేయింభవళ్ళు మోకరిల్లుచూ గడిపేవారు. అరబ్ ప్రాంతపు పాశవిక మానవులలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చిన మార్పును, అతి నీచమైన అధమ స్థాయి నుండి అత్యున్నత శిఖర స్థాయికి వారిని చేర్చిన విధానమును క్షుణ్ణముగా పరిశీలించినచో వారు (స) ఎంతటి వైభవోపేతమైన విప్లవాన్ని సృష్టించారని మానవుడు తనకు తెలియకుండానే రోదించడం ప్రారంభించును. ప్రపంచ చరిత్రలోని ఏ జాతిలో కూడ ఇందుకు ఉదాహరణ మనకు కనిపించదు."

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 144-145, ప్రచురణ 1985)

ఇది కేవలం కథ కాదు. ఈ సత్యాన్ని ప్రపంచము తప్పకుండా స్వీకరించవలసి యుండును. నేటి కాలంలో కూడ అలాంటి పరివర్తమును కల్గించుటకు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింప జేసెను. కావున మనము మన ఆరాధనల ప్రామాణికమును వృద్ధి చేసుకొనుచూ, ప్రళయ కాలం వరకు స్థిరముగా ఉండే ఆ ఆదర్శమును అనుసరించడం మన కర్తవ్యం.

నేను నవాఫిల్ సల్పు విషయంను గూర్చి కొన్ని ఉల్లేఖనములను ప్రస్తావించాను. నవాఫిల్‌కే ఇంత ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉన్నచో ఫరజ్ నమాజ్‌లకు ఇంకెంత ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉందునో, ఎంత క్రమ బద్ధముగా సల్పవలెనో గ్రహించాలి. కావున మనలో ప్రతి ఒక్కరు తమ బలహీనతలను గుర్తించి, వాటిని దూరం చేసుకొనుటకు ప్రయత్నించాలి.

ప్రపంచములో సత్యాన్ని వ్యాపింపజేయుటకు, తమను విశ్వసించు వారిని సత్యంపై నడిపించుటకు, దైవ స్థానంలో వారిని మోకరిల్లింప జేయుటకు ప్రవక్తలు అవతరించెదరు. ఈ విషయములో కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి ఒక ప్రత్యేకమైన ఘనత గలదు. బాల్యం నుండే వారిలో సత్యమును పలుకే సుగుణం గలదు, ఈ విషయమును వారి (స) శత్రువులు కూడ అంగీకరించెదరు. ఒక సారి మక్కా నాయకులందరు ఏకమైనారు, వారిలో వారి(స)కి అత్యంత బద్ధ శత్రువులైన అబూజహల్ మరియు నజర్ బిన్ హారిస్‌లు కూడ ఉండిరి. ఎప్పుడైతే మక్కా వాసులు వారిని గూర్చి మాంత్రికుడిగా, అసత్య వంతుడిగా ప్రచారం చేయవలెనని పన్నాగం పన్నగా, వారిలో ఉన్న నజీర్ బిన్ హారిస్ నిలబడి ఓ ఖురైష్ ప్రజలారా! మీ ముందు ఎలాంటి సమస్య ఉన్నదనగా మీరు ఆ సమస్యకు ఏ విధముగా పరిష్కారమును చూపలేకపోవుచున్నారు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మీ మధ్యలోనే యవ్వనంలోకి అడుగుపెట్టెను. అందరి కన్న ఎక్కువ ప్రియముగా ఉండేవారు. మరియు అందరి కన్న సత్యవంతుడు, న్యాసవంతుడు. అలాంటిది నేడు వారు (స)

| | |
|---|---|
| హజ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |

**దుఆ ఆశించువారు: దర్గా ,**

**జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**



వృధాప్యంలోకి అడుగు పెట్టుచున్న వేళ ఒక సందేశమును తీసుకరాగా, మీరు అతనిని అసత్యుడుని, మోసగాడని, మాంత్రికుడని ప్రచారం చేయాలను కుంటున్నారు. మేము కూడ ఎందరో అసత్యవంతులను, మోసగాళ్ళను, మాంత్రికులను చూసాము. మీరతనిని కవి అని, పిచ్చివాడని (నవూజ్ బిల్లాహ్) ప్రచారం చేయాలను కుంటున్నారు, మేము కూడ ఎంతో మంది కవులను, పిచ్చివారిని చూసాము. కాని వాస్తవానికి అతడు అసత్యుడు కాదు, మోసగాడు కాదు, మాంత్రికుడు కాదు, పిచ్చివాడు కాదు, కవి అంత కన్న కాదు. మీరు చెప్పిన ఏ లక్షణం కూడ వారిలో కనిపించడం లేదు. కావున మీరు ఈ విషయంలో ఆచి, తూచి ముందడుగు వేయుము" అని వారిని హెచ్చరించెను. (సీరత్ ఇబ్నే హిషాము, పుట 224, ప్రచురణ 2001)

ఇవి శత్రువుల అభిప్రాయములు.

మరొక సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశించుతూ అబూజహల్ ఇట్లనెను: నేను నిన్ను అసత్యవంతుడవని అనడం లేదు., కాని నీవు తీసుక వచ్చిన బోధనలు అసత్యవంతమైనవి. అందుకు హుజూర్ (స) ఇట్లు సమాధానం నిచ్చిరి: నేను ఇంతకాలం మీ మధ్యలో ఉన్నాను, కాని మీరు ఎన్నడు నన్ను అసత్యవంతుడని అనలేదు, నా అసత్యమును నిరూపించలేదు. అలా జీవితాంతం నేను సత్యమునే పలికినప్పుడు బోధనల విషయంలో నేను ఎందుకు అసత్యము చెప్పెదను?.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరల ఇట్లు తెల్పిరి: " ప్రవక్తలు తమ పావన ప్రథమైన శక్తి సామార్థ్యమును ప్రయోగించుతూ తమ శత్రువులను కూడ నిరాధారం చేస్తూ తమను స్వీకరింప జేసుకొంటారు. ఈ నిరాధార అస్త్రమును హజ్రత్ ఖాతముల్ అన్బియా వైపు నుండి శత్రువులపై సందిస్తూ పవిత్ర ఖుర్ఆన్ **ఫకద్ లభిస్తుం ఫీకుం ఉమరన్ మిన్ కబ్లిహి అఫలా తాఖిలూన్** ( యూనుస్ :17) సాక్ష్యముగా నిలిచెను. అనగా నేను అసత్యము పలుకడం లేదు, మోసం చేయడం లేదు. నేను 40 సంవత్సరముల వరకు మీ మధ్యలోనే జీవితంను గడిపాను. ఈ కాలంలో మీరు ఎప్పుడైనా నేను అబద్దము పలికినట్లు, మోసం చేసినట్లు చూసారా?. అలాంటప్పుడు మీకు ఇంత కూడ వివేకం లేదా?. అనగా ఒక వ్యక్తి ఇంతకాలం తన అవసరానికి కూడ అసత్యము పలకనప్పుడు దేవుని విషయంలో నేడు ఎందుకు అసత్యము పలుకును అని ఒక్కసారి కూడ ఆలోచించలేరా?. మొత్తానికి మిగితా విషయాలన్నింటిని విడిచి పెట్టి కేవలం ప్రవక్తల జీవితం, నడవడికను తీసుకున్నచో వాటి ద్వారనే వారి సత్యము బహిర్గతము అవుతుంది. ఉదా॥ ఒక ధర్మ సమ్మతం గల వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి హక్కులో బహిర్గతమైన ఆధారాలన్నింటిని, సాక్ష్యాలను తిలకించినచో ...... వారి పరిస్థితులను ఆధ్యాయనం చేసినచో ఎలాంటి సంకోచం లేకుండా వారు ఈ ప్రవక్త గారి సత్యమును స్వీకరించెదరు. ఎందుకు అంగీకరించరు. వారి జీవన ఘట్టాలే ఎంతో తేట తెల్లగా, పావనమైనవిగా, సంపూర్ణముగా ఉన్నాయి. సత్య ప్రియుల హృదయాలు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వారివైపు ఆకర్షింప బడుతాయి." (బరాహీనే అహ్మదియ్యా, రూహానీ ఖజాయిన్ సంపుటి 1, పుట 107-108)

వారి సత్యమును గూర్చి వారి బాల్యం కూడ సాక్ష్యమిచ్చును. వారి యవ్వనం కూడ సాక్ష్యమిచ్చును. ప్రవక్తుత్వం వరించిన తరువాత ఆ సత్యగుణ స్థాయి ఉన్నత శిఖరాని చేరుకుంది. కావున అట్టి ప్రవక్తను విశ్వసించువారు వారి విశ్వాస ప్రామాణికము ఏ స్థాయిలో ఉన్నదో ఒక్కసారి పరిశీలించుకోవాలి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక విశిష్టత వినయ, విధేయతల యొక్క ఉన్నత ప్రామాణికములను గూర్చి తెల్పుచూ ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " చూడండి, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి విజయాలు వారి కన్న పూర్వం గతించిన ప్రవక్తల విజయాల కన్న ఎన్నో రెట్లు అధికమైనప్పటికి వారి(స) కి అల్లాహ్ తాలా క్రమ క్రమముగా విజయాలు చేకూర్చినప్పుడు వారి (స) లో ఉదాసీనత కూడ చాలా విశృతస్థాయికి చేరుకుంది. ఒక సందర్భములో ఒక వ్యక్తి భయంతో వణుకుచూ వారి (స) ముందు నిలబడినప్పుడు వారు (స) ఎంతో సున్నితముగా నీవు ఎందుకు భయము నొందుచున్నావు? చివరికి నేను కూడ మీ వలే ఒక మానవుడినే, మరియు ఒక వృద్ధురాలి కుమారుడిని మాత్రమే అని అతనికి ధైర్యము నిచ్చెను. (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 258, ప్రచురణ 1985)

మరొక హదీస్ ద్వారా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వినయ, విధేయతల ఉన్నత స్థాయిని గూర్చి మనకు స్పష్టముగా తెలుస్తుంది. వారిని విశ్వసించి వారిని అనుసరించే వారికి ఏ విధముగా జీవితం గడపవలెనో అందులో తప్పకుండా ఒక మార్గదర్శనము గలదు.

హజ్రత్ అబూహురైరా (ర) ఇలా ఉల్లేఖించిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి: " మీలో ఏ ఒక్కరు కూడ తన కర్మల వలన మోక్షము పొందలేరు. అనుచర వర్గం ఇలా విన్నవించుకొనిరి. ఓ ప్రవక్త! మీరు కూడా?.అందుకు ప్రవక్త గారు ఈ విధముగా సెలువిచ్చిరి. నేను కూడ నా కర్మల వలన మోక్షం పొందలేను. కాని అల్లాహ్ తాలా నన్ను తన కరుణా కవచంలోకి తీసుకొనును. మరల ఇట్లు సెలవిచ్చిరి: అందుకే మీరు చక్కగా ఉండుము. ధర్మ శాస్త్రమునకు అనుగుణముగా యుండుము. ఉదయం, సాయంత్రం, రాత్రి వేళలో క్రమ బద్ధముగా నమాజ్‌లు సల్పుమును. మధ్య మార్గమును అనుసరించుము. ఫలితముగా నీవు సఫలీకృతుడవు కాగలవు. (సహీ బుఖారి, 6463)

కావున గుర్తుంచుకోవలసిన దేమనగా, ఏ ప్రవక్తను గూర్చి అల్లాహ్ తాలా ప్రవక్తతో చేయు బైఅత్ తన బైఅత్‌గా, ప్రవక్త హస్తమును తన హస్తముగా పేర్కొనెనో ఆ ప్రవక్త యొక్క దైవభీతి, విధేయత స్థాయి ఈ విధముగా ఉన్నచో అనగా నేను కూడ అతని కరుణా, కటాక్షాలతోనే మోక్షంను పొందెదను. సాధారణ ప్రజల కర్మల స్థాయి ఏ విధముగా యుండునో చూసుకోవాలి. తమ ఆరాధనల పట్ల శ్రద్ధను కల్గియుండాలి. తమ దైవం పట్ల ఏనాడు అవిధేయతను ప్రదర్శించ కూడదు. ఏనాడు నమాజ్‌లలో


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD**

**Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

అలసత్వం చూపరాదు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు విజయము వరించిన తరువాత, అధికారము లభించిన తరువాత కూడ ఎంతగా ఉదాసీనతను చూపిరో ఒక్క సారి చూడండి.ప్రపంచ నాయకులకు ఆధికారము లభించగానే వారు ఫిరౌన్‌గా మారుతుంటారు, సాధారణ ప్రజానికానికి కూడ ఏ విషయములోనైన అనుకున్నది సాధించినచో వారు మెడలను ఏగరవేయుదురు. గర్వముతో, పొగరుతో ప్రవర్తించెదరు. కాని పరిపూర్ణ మానవుని ఉ దాసీనతను చూడుము. ఏ పట్టణ ప్రజలు వారిపై, వారి అనుచరులపై దౌర్జన్యము చేస్తూ వారిని అక్కడి నుండి వెళ్ళునట్లు చేసి, ఆ తరువాత సద్దుమణిగి ఉండకా, ఇస్లాంను నామ రూపాలు లేకుండా చేయుటకు ప్రయత్నించిరి, కాని అల్లాహ్ కోరునదే జరుగును. అల్లాహ్ తాలా తీర్మాణమే అమలులోకి వచ్చును. అల్లాహ్ తాలా విధి వలన మక్కా పట్టణమును జయించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పట్టణములో విజేయుడిగా ప్రవేశించెను. కాని ఏ విధముగా?. వారి ప్రవేశాన్ని గూర్చి చరిత్ర ఈ విధముగా తెల్పుచున్నది: వారు (స) ఆ పట్టణములోకి పదివేల మంది దైవ సైన్యంతో ప్రవేశించినప్పుడు ఆ రోజు వారికి ఎంతో సంతోషకరమైన, ఆనందమయమైన రోజు, తన కీర్తి ప్రతిష్టలను కొనియాడింప జేసుకొనే రోజు. కాని వారు (స) దైవానుగ్రహములను బహిర్గము చేయుటలో కూడ అత్యున్నతమైన వినయమును ప్రదర్శించు స్థాయికి చేరుకున్న వారు. అల్లాహ్ తాలా వారిని ఎంత ఎత్తుకు చేర్చినచో, వారు (స) అంతే అధిక వినయమును ప్రదర్శించేవారు. వారు (స) విజేయుడిగా మక్కాలో ప్రవేశించుచున్న సమయంలో వారు (స) చూపిన విధేయత వలన వారి తలను ఎంతగా వంచి నారనగా, చివరికి వారు కూర్చున్న ఒంటే మెడపై భాగమును తగులుచుండెను.

(సీరత్ ఇబ్నే హిష్షామ్, పుట 740, ప్రచురణ 2001)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ వాక్యను ఈ విధముగా తెల్పిరి: "దేవుని ప్రత్యేక దాసులకు లభించే విజయము అది విధేయత రూపంలో యుండును. షైతాన్ అనుచరులకు లభించే విజయములో గర్వం, పొగరు ఉండును. వారు గర్వమును ప్రదర్శిస్తారు. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూడండి. ఏ విధముగానైతే కష్టాలలో, బాధలలో ఉన్నప్పుడు, మరియు మక్కా పట్టణములో వివిధ రకాలుగా వారిని బాధించి, పీడించి నప్పుడు శిరస్సు వంచి మోకరి ల్లించెదమో, అదే విధముగా ఆరోజు హుజూర్ (స) శిరస్సు వంచిరి. "

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 65, ప్రచురణ 1985)

సయద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వినయ, విధేయతలను గూర్చి తెల్పుచూ ఈ విధముగా ఉపదేశించిరి: " అనవసరమైన గొప్పలు చెప్పుకోవడం. గర్వము, పొగరు వంటి వాటిని నుండి దూరముండవలెను. నమ్రతను విధేయతను అలవర్చుకోవాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాస్తవానికి అందరి కన్న గొప్పవారు, పూజ్యనీయతకు అర్హులు, అయినా కూడా వారి వినమ్రత, విధేయతను గూర్చిన ఉదాహారణ పవిత్ర ఖుర్‌ఆన్‌లో పొందుపర్చబడినది. మరల ఇలా పొందుపర్చబడినది. ఒక గ్రుడ్డి వాడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఖుర్‌ఆన్ పఠణము నేర్చుకోన సాగెను. ఒక రోజు వారి (స) వద్ద మక్కా పట్టణానికి చెందిన కొందరు ప్రముఖులు, అధికారులు సమావేశమైరి. వారితో హుజూర్ (స) సంభాషించుచుండిరి. సంభాషణలో నిమగ్నం కావడం వలన కొంత సమయం వేచి చూసిన ఆ గ్రుడ్డి వ్యక్తి అక్కడి నుండి లేచి పోయెను. వాస్తవానికి ఇదొక సాధారణ విషయం. కాని అల్లాహ్ తాలా ఈ విషయమును ప్రస్తావించుతూ ఒక ఆధ్యాయమునే అవతరింప జేసెను. ఫలితముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ గ్రుడ్డి వాని ఇంటికి వెళ్ళి, అతనిని తన వెంట తీసుక వచ్చి తన శుభప్రధమైన దుప్పటిలో కూర్చొబెట్టుకొని (పఠనము చేయించి) రి. " మరల ఇట్లు తెల్పిరి: " వాస్తవమేమనగా, ఎవరి హృదయాలలో దేవుని ఘనత స్థిరపడునో వారు తప్పకుండా వినమ్రులుగా, సమాంతరులుగా మారవలసి యుండును. ఎందుకనగా వారు దేవుని అనుగ్రహముల విషయంలో ఆశావాదులై, కంపితులై యుంటారు. " మరల వారు ఒక ఫారిసి పంక్తి వినిపించిరి: " బ్రహ్మ జ్ఞానం గలవారు, దైవ సందర్భకులు అధికముగా భయ కంపితులవుతారు. ఎందుకనగా ఏ విధముగానైతే అల్లాహ్ తాలా అతి సూక్ష్మ విషయాల జ్ఞానం గలవాడో, అదే విధముగా అతి సూక్ష్మ కర్మల ద్వారా శిక్షించును. ఒకవేళ ఏదేని కారణం వలన అతడు ఉక్రోషం చెందినచో క్షణంలోనే వ్యవహారములన్నియు అంతమగును." వారు (అ) మరల ఇట్లు తెల్పిరి: " కావున ఈ సూక్ష్మాంశాలపై దృష్టిని కేంద్రికరించుము. వీటిని గుర్తు పెట్టుకొనుము. వీటికి అనుగుణముగా నడుచుకొనుము. " ( మల్ఫూజాత్ 10, పుట 343-344, ప్రచురణ 1985)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు వాటి పరిపూర్ణ స్థాయిలో పొందు పర్చుకున్నవి. అట్టి విశిష్టతలను గూర్చి ఒక్క సమావేశంలోనే కాదు ఎన్ని సమావేశాలలో వివరించిన కూడ వారి విశిష్టతలు పూర్తి కాలేవు. వారి ఉత్తమమైన విశిష్టతలలో ఒక విశిష్టతయయైనా వారి మార్గ దర్శనం, వారి ధాన గుణంను గూర్చి నేను సంక్షిప్తముగా మీకు తెలుపుచున్నాను.

హజ్రత్ ఇబ్నే ఉమర్ (ర) ఇలా ఉల్లేఖించిరి, నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్న అధిక ధైర్యశాలిని, గౌరవనీయుడిని, దానుడిని, తేజస్సు కల్గిన స్వభావ వంతుడిని చూడలేదు.

(సునన్ అద్దారామి, బాబ్ ఫి హుస్న్ అన్నబి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 60, ప్రచురణ బేరూత్, 2000).

బహుశా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్టతలను కొనియాడుటకు అనుచర వర్గీయులకు స్థోమత లేకుండెను. ఒక విశిష్టతను వర్ణించడం ప్రారంభించగా వారి మరో నాలుగు విశిష్టతలు తెర ముందుకు వచ్చును.

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా కలదు:

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కొందరు అన్సారులు కొంత ధర్మము చేయమని అడిగిరి. అందుకు హుజూర్ (స) వారికి కొంత మేరకు ఇచ్చి పంపిరి. వారు మరల ప్రశ్నించగా, హుజూర్ (స) మరి కొంత మేరకు ఇచ్చి పంపిరి. ఇలా ప్రశ్నించిన వారందరికి ఇచ్చి పంపసాగిరి, ఇలా వారి వద్ద ఉన్నదంతయు ఇచ్చివేసిరి. చివరికి ఏమి మిగల లేదు. ఆ తరువాత హుజూర్ (స) నా వద్ద ఉన్నదంతయు మీకు పంచిపెట్టినాను. దేనిని కూడ మీకు ఇవ్వకుండా నేను దాచి పెట్టుకోలేను అని సమాధానం ఇచ్చిరి. (సహీ బుఖారి, కితబు జ్జకాత్, హదీస్ 1469)

ఒకసారి హుజూర్ (స) వద్దకు 90 వేల దిరహంలను రాగా, వవారు ఆ ధనమును అక్కడిక్కడే పంచిపెట్టిరి.

(అయినుల్ అసర్ సంపుటి 2, పుట 398, ప్రచురణ 1993)

మరొక సందర్భములో ఒక వ్యక్తికి ఎంత పెద్ద గొర్రెల మందను పంచి పెట్టినారనగా, ఆ గొర్రల మందతో అక్కడున్న ఒక కనుమ నిండిపోయినది.

(సహీ ముస్లిం కితాబు ఫజాయిల్ హదీస్ 2312)

మరొక సందర్భములో హుజూర్ (స) వద్దకు బెహరీన్ నుండి చాలా సంపధ వచ్చెను. వచ్చిన సంపదను హుజూర్ (స) మస్జిద్ వద్ద రాసులుగా పోయించి నమాజ్ తరువాత అందరికి పంచిపెట్టిరి.

( సహీ బుఖారి, కితాబు స్వలాత్, హదీస్ 421)

హుజూర్ (స) లో గల మృదు స్వభావం, ధర్మ గుణం వలన కొన్ని సందర్భములలో అడవి మనుషులు కూడ చాలా కఠినముగా, మూర్ఖముగా అడుక్కునే వారు, హుజూర్ (స)కు శక్తి ఉన్నా కూడ, అధికారము ఉన్నా కూడ వారిని క్షమించి వారికి తగినంత ఇచ్చి పంపేవారు.

(సహీ బుఖారి, కితాబ్ అల్ లిబాస్ హదీస్ 5809)